సాధన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 334 పేజీలు: 12 వెల: 6.50

మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
భారత్‌పై సైబర్ నేరగాళ్ల పంజా
9లో





## పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యం

పల్నాడు జిల్లా ఎల్లమంద గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన సిఎం చంద్రబాబు

64లక్షల మందికి పెన్షన్లు ఏపిలోనే ఇస్తున్నాం..

ప్రజలకు మాత్రమే జవాబుదారీని: సిఎం


మంగళవారం ఎల్లమందలో జరిగిన సభలో లబ్దిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు

**నరసరావుపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే నిజమైన సంక్షేమం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం నరసరావుపేట మండలంలోని ఎల్లమంద గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఆయన పింఛన్లు అందించారు. అనంతరం గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. తనకు హైమాండ్ ప్రజలనేని తెలిపారు. వారికి మాత్రమే జవాబుదారిగా ఉంటానని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా నిలిచిన్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వు లేదన్నారు. గత ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని విమర్శించారు. తాను మాత్రం సాదా సీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే బాధ్యతగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపి అన్నారు. ప్రతి నెల రూ.4వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం స్థాపించాలని కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాం అన్నారు. గాడి తప్పిన పాలనను తిరిగి గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు చెత్తపై పన్ను ఎత్తి వేసామన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217జివో రద్దు చేసామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ >>2



## 2025లో మనమే 'గ్లోబల్ లీడర్'

కొత్త సంవత్సరంలో 'వికసిత్ భారత్' సాకారం

గతేడాది ఎన్ని విజయాలు సాధించినా మరింత ఉత్సాహంతో ముందుకు.. : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** సమిష్టిగా కృషిచేసి ఈ ఏడాదిలో అనేక విజయాలు అందుకున్నామని, 2025లో మరింత కష్టపడి వికసిత్‌భారత్ కలలను సాకారంచేసుకుందామని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. ప్రగతి, ఐక్యత, వికసిత్‌భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుందన్నారు. దేశం ఈ ఏడాదికాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక వీడియో షేర్‌చేసారు. దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుదీకరణ ఆర్థిక చేకూర్పు, డిజిటల్ కనెక్టివిటీ, లింగ సమానత్వం వంటి అంశాల్లో ఈఏడాది అసాధారణ ప్రగతిని సాధించామని అన్నారు. దేశ విధానాలు కార్యక్రమాలతో దేశంలో నిలకడగా మార్పులువచ్చాయని ముఖ్యంగా గ్రామీణ పట్టణ అసమతుల్యత తొలగిపోయిందన్నారు. గ్రామీణ భారత్‌లోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంపై ఈ ఏడాది ఎక్కువ ఫోకస్ పెట్టామన్నారు. పిఎం జన్‌ధన్ యోజనతో సహా అనేక పథకాలు మంచి ఫలితాలిచ్చాయని, 54 కోట్ల మందికి మొట్టమొదటిసారి బ్యాంక్ ఖాతాదారులయ్యారని పిఎం ఆవాస్‌యోజనతో గ్రామీణ హౌసింగ్ ముఖచిత్రమే మారిపోయిందని, 3.2 కోట్లకుపైగా గృహాలు మంజూరుచేయగా 2.7 కోట్ల గృహాలు పూర్తయ్యాయని వివరించారు. లబ్దిదారుల్లో 74శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. గ్రామీణ విద్యుదీకరణతో గ్రామాల్లో పదేపదే పవర్‌కట్స్‌కు తెరపడిందన్నారు. దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేవిధంగా నిరంతర కృషిచేసామన్నారు. ఆరులక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ వచ్చిందన్నారు. ఇండియా గ్రోత్‌స్టోరీలో గ్రామీణభారతం ఇపుడు కీలక భాగస్వామ్యంతో ఉందన్నారు. పాలనలో మహిళల భాగస్వామ్యం పెరిగిందని, శాసనసభలు పంచాయితీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, ఓటింగ్‌లో పాల్గొంటున్న మహిళల శాతం కూడా పెరిగిందన్నారు. యుపిఐ ఈ ఏడాది మరింతగాపెరిగిందని, 2017లో 400 మిలియన్ లావాదేవీలు జరగ్గా 2024లో 170 బిలియన్‌ల లావాదేవీలు జరిగాయన్నారు. ఈ ఏడాది ఒక్క అక్టోబరు మాసంలోనే రికార్డు స్థాయిలో 500 మిలియన్ లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. పారిశుధ్యం, ప్రజారోగ్యం పరంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి సాధించామని, 2021లో ఒకేరోజు 25 మిలియన్ కొవిడ్ వ్యాక్సిన్లువ ఏసామన్నారు. వ్యాక్సిన్ పంపిణీలోకూడా గ్లోబల్ లీడర్‌గా భారత్‌నిలిచిందనిమోడీ అన్నారు. ఆపన్న దేశాలకు 300 మిలియన్ డోసుల >>2

## జీవవైవిధ్య నగరం - అమరావతి

డ్రోన్లద్వారా పచ్చదనం.. పరిరక్షణ

సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట చెట్లపై సూక్ష్మ పోషకాల పిచికారీ

పర్యావరణ, బయోడైవర్సిటీ నిపుణుల సహకారంతో వివిధ కార్యక్రమాలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని జీవ వైవిధ్య నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎక్స్‌వేదికలో సిఎం చంద్రబాబు, సిఎంవో తెలిపిన సమాచారాన్ని అనుసరించి డ్రోన్ల ద్వారా పచ్చదనం పరిరక్షణ ప్రయోగం ఫలితాన్ని ఇచ్చింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న చెట్లపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేశారు. దీంతో ఇకపై ఇదే విధంగా డ్రోన్ల సాయంతో సమర్థంగా పర్యవేక్షించాలని ఎడిసి (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీటి పర్యవేక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న బఫర్ జోన్‌లో గతంలో టిడిపి ప్రభుత్వం 10 కి.మీ మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీ సర్కారు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చెట్లు ఎండిపోయాయి.

అమరావతి పునర్నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించింది.? వివిధ రకాల మొక్కలు, పక్షులు, జీవ జాతులతో ఆకర్షణీయంగా మార్చేందుకు, ఉష్ణోగ్రతలు పెరగకుండా చూసేందుకు ప్రముఖ పర్యావరణశాస్త్ర ప్రొఫెసర్, బయోడైవర్సిటీ నిపుణులు, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ సిఆర్ బాబు సూచనలు తీసుకుంటోంది. ఇప్పటికే ఆయన మిషన్ క్లీన్ గంగా ప్రాజెక్టుకు పని చేస్తున్నారు.

వివిధ రాష్ట్రాలకు పర్యావరణ సలహాదారుడిగా కూడా ఉన్నారు. సిఆర్ బాబు అమరావతిలో పర్యటించి సీడ్ యాక్సెస్ రహదారి, శాఖమూరు పార్కు, నీరుకొండ రిజర్వాయర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వాటి వివరాలు నమోదు చేసుకున్నారు. మల్కాపురంలో ఉన్న రుద్రమదేవి కొలను, పక్కనే ఉన్న శివాలయం, ఏకశిలా శాసనాలను పరిశీలించారు. కొలను చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించడంతో పాటు వివిధ రకాల పూల మొక్కలు నాటాలని సిఆర్‌డిఎ ఆలోచన చేస్తోంది. రాజధానిలో డ్రోన్లతో పచ్చదనం, పరిరక్షణ పెంచే ప్రక్రియను సీఆర్‌డీఏ అధికారులు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.

గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం వీటిని సంరక్షించే చర్యలు చేపట్టకపోవడంతో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీనిని గమనించిన అధికారులు డ్రోన్ల ద్వారా రక్షణ చర్యలను ఉద్యాన విభాగం చేపట్టింది. దాదాపు 10 కిలోమీటర్ల మేర చెట్లపై డ్రోన్ సహాయంతో పోషకాలను పిచికారి చేయించారు. రాజధానిలో అందమైన పూల మొక్కలు, చెట్లపై సూక్ష్మ పోషకాలతో పిచికారి చేసి వాటిని సంరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో >>2

## రూ. 1016 కోట్లతో అమరావతిలో మౌలిక సదుపాయాలు

**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 1206.79కోట్ల వ్యయంతో సిఆర్‌డిఎ మంగళవారం టెండర్లు పిలిచింది. ప్రపంచ బ్యాంక్ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అమరావతి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన విశయం తెలిసిందే. ఆనిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎపి సిఆర్‌డిఎ టెండర్ నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజి, నీటిసరఫరా, మురికి కాలువలు, విద్యుత్, వాటర్ లైన్, మొక్కల పెంపకం, ఇతర అభివృద్ధి పనులు చేపడతారు. లేఅవుట్ల అభివృద్ధి పథకాలనుకూడ చేపడతారు. భూ సమీకరణ పథకాలను చేపడతారు. జోన్-5బీలో ఈపనులను చేపడతారు. భూ సమీకరణ జరిగిన అబ్బరాజుపాళెం, గొర్రుపాళెం, దొండపాడు, రాయపూడి పంచాయతీల్లో అభివృద్ధి పనులను చేపడతారు. రెండేళ్లలోగా ఈ పనులను పూర్తిచేయాలని ఏపీ సీఆర్‌డీఏ టెండర్ ఉత్తర్వులో పేర్కొంది. అలాగే జోన్ 5-డీ ఏరియాలో కూడ పైన పేర్కొన్న విధంగానే మౌళిక సదుపాయాలను తుళ్లూరు, రాయపూడి, అబ్బరాజుపాళెం పంచాయతీల పరిధిలో మరికొన్ని పనులు చేపడతారు. ఈనెల 21వ తేది టెండర్లు దాఖలు చేసేందుకు చివరి గడువుగా ఎపి సిఆర్‌డిఎ టెండర్ ఉత్తర్వులో పేర్కొంది.

## పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట

సోమవారం దాకా చర్యలు వద్దని పోలీసులకు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్నినానికి ఎపి హైకోర్టులోస్వల్ప ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. సోమవారం (జనవరి6) వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాఫీ కేసులో పేర్నినానిని పోలీసులు 6వ నిందితుడిగా చేర్చారు. మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో పేర్నినానిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పేర్నినానిని ఏ 6గాచేర్చుతూ కృష్ణాజిల్లా బందరుతాలుక పోలీస్ స్టేషన్‌లో కేసు ఫైల్ అయ్యింది. >>2

## కొత్త సిఎస్ విజయానంద్ బాధ్యతల స్వీకరణ


మంగళవారం కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయానంద్

**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకూ సిఎస్‌గా పని చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సిఎస్‌గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను ఎపి నూతన సిఎస్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ జిఒఆర్టి సంఖ్య 2209 ద్వారా డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన సిఎస్‌గా బాధ్యతలు చేపట్టారు.1992 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి ఎపిలో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు.ఆతర్వాత 1996 వరకు రంప చోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి,శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు. 2007 నుండి 2008 వరకు ప్రణాళిక మరియు కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2008 నుండి 2009 ఎపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఎపి జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా,ఎపి ట్రాన్స్‌కో సిఎండిగా ద్వంద్వ పాత్రలను నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు. 2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పనిచేస్తున్నారు. అంతేగాక ఇదేసమయంలో ఎపిపిసిసి, ఎపిఎస్పిసిఎల్, ఎన్ఆర్ >>2

## కొడాలి నాని అనుచరుడు అసోంలో అరెస్టు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు,మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుల అరెస్టుల పర్వం కొనసాగుతుంది. ఇప్పటికే అరెస్టయిన 13 మంది నిందితులు నెల్లూరు జైలులో ఉంటున్నారు. ఇప్పుడు అసోంలో మరో నిందితుడిని అరెస్ట్ చేశారు గుడివాడపోలీసులు. ఇంతకీ ఏకేసులో అన్న డీటేల్స్‌లోకి ఒక్కసారి వెళ్దాం. రెండేళ్ల కిందట గుడివాడలో 2022 డిసెంబరు 25న టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బట్టల షాపుపై పెట్రోల్ దాడి చేశారు. మాజీ మంత్రి కొడాలినాని అనుచరులు దాడిచేసారని అభియోగం. అప్పట్లో పోలీసులు ఈ కేసుపై స్పందించలేదనే అభియోగాలున్నాయి. ప్రభుత్వం మారగానే ఆధారాలతో పోలీసులకు టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో 9మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, పెదపారుపూడి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## కొత్త ఆలోచనలతో నవ్యాంధ్ర ముందుకు..

పేదరికంలేని సమాజం కోసమే స్వర్ణాంధ్ర విజన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో నవ్యాలోచనా విధానాలతో ఎపిని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తా మని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047ను రూపొందించామని పునర్ఘాటించారు.ఈ డాక్యుమెంటులో పొందు పరిచిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ మేరకు సిఎంఒ ఓ సమాచార పత్రికను విడుదల చేసింది.అరమరావతి, పోలవరం అంటే షార్ట్ కట్‌లో ఎపిగా వివరించారు. వీటి నిర్మాణపనుల్లో నూతన సంవత్సరంలో మరింత వేగం పెరుగుతుందన్నారు.

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్నిరంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర >>2





సోమవారం ఎల్లమందలో పింఛన్‌దారుల కుటుంబానికి స్వయంగా కాఫీపెట్టి అందిస్తున్న సిఎం చంద్రబాబు





ఆస్ట్రేలియాలో, న్యూజిలాండ్‌లో నూతన సంవత్సర సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# దేశంలో ధనిక సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రిగా నిలిచారు. ఆయన కుటుంబం ఆస్తులు రూ.931 కోట్లు ఉన్నాయి. అప్పు రూ.10 కోట్లు ఉంది. రూ.15 లక్షల ఆస్తి ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ జాబితాలో అట్టడుగున నిలిచారు. ముఖ్యమంత్రుల ఆస్తుల వివరాలను సోమవారం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం ఆయన పేరిట రూ.36 కోట్ల ఆస్తులు ఉండగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి పేరిట రూ.895 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇందులో 'హెరిటేజ్ ఫుడ్స్'లో ఉన్న షేర్లనూ కలిపి లెక్కించారు. సంపన్న సిఎంలలో రెండో స్థానంలో ఉన్న అరుణాచల్ సిఎం పెమా ఖండూ ఆస్తి రూ.332 కోట్లు, ఆయనకు అత్యధికంగా రూ.180 కోట్ల అప్పు ఉంది. మూడో స్థానంలో ఉన్న కర్నాటక సిఎం సిద్దరామయ్య ఆస్తి రూ.51 కోట్లు. ఆయనకు రూ.23 కోట్ల అప్పు ఉంది. రూ.55 లక్షల ఆస్తులతో జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉన్నారు. రూ.1.18 కోట్ల ఆస్తులతో కేరళ సిఎం పినరయి విజయన్ అట్టడుగు నుంచి మూడో స్థానంలో నిలిచారు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక ఏం చెప్పిందంటే.. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సిఎంల సగటు ఆస్తి రూ.52.59 కోట్లుగా ఉంది. సిఎంల సగటు ఆదాయం ఏడాదికి రూ.13,64,310గా ఉంది. 31 మంది సిఎం మొత్తం ఆస్తి రూ.1,630 కోట్లుగా ఉంది.

# విజయానంద్ బాధ్యతల స్వీకరణ

>> ఇడిక్యాప్, ఎపిఎస్ఇసిఎల్ చైర్మన్ గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు.అంతేగాక 202324 సంవత్సరానికి నదరన్ రీజనల్ పవర్ కమిటీ చైర్పర్సన్‌గా కూడా విజయానంద్ పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వం లో విజయానంద్ ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ2024ను రూపొందించి నోటిఫై చేయడంలో విజయానంద్ కీలకపాత్ర పోషించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రాన్ని 160 గిగా వాట్లకు పైగా ఔత్సాహిక స్వచ్ఛ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుత్పాదక శక్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రతిష్టాత్మక విధానం సుమారుగా రూ. 10,00,000 కోట్లు పెట్టుబడులను రాబట్టడం తోపాటు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా దాదాపు 750,000 ఉద్యోగాలను సృష్టిస్తుంది.సౌర, పవన, హైబ్రిడ్ వనరులు మరియు గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టి సారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వీయఆర్థిక స్వావలంబన సాధించడానికి మరియు భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను గణనీయంగా దోహదపడుతుంది.విద్యుత్ రంగంలో విజయానంద్ యొక్క నైపుణ్యం దాదాపు 14 సంవత్సరాలుగా విస్తరించి ఉంది.ఇది వినూత్న నాయకత్వం మరియు వ్యూహాత్మక ప్రణాళికతో ఉంటుంది.ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ యొక్క ఇంధన మౌలిక సదుపాయాలు మరియు సామర్థ్యాలను గణనీయంగా పెంచారు. అంతకు ముందు సిఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.విజయానంద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా నూతన సిఎస్ విజయానంద్ సిఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్,యం.టి.కృష్ణబాబు, టిటిడి ఇఒ శ్యామల రావు,జిఎడి కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే,జయలక్ష్మి,కుమార్ విశ్వజిత్,పలువురు కార్యదర్శులు, పలువురు శాఖాధిపతులు,సచివాలయ అధికారులు,ఉద్యోగులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వెలుగులే లక్ష్యం

>> ఏర్పాటు చేసామన్నారు. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10శాతం వాటి కల్పించటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను గుంతలు లేని విధంగా మరమ్మత్తులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకున్నానని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

**పల్నాడు జిల్లా పై ముఖ్యమంత్రి వరాల జల్లు :**

పల్నాడు జిల్లాపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారు. సభలో ఎంపి కృష్ణదేవరాయలు పలు అంశాలను జిల్లాకు సంబంధించి సియం దృష్టికి తీసుకు వెళ్లారు. వినతులపై స్పందించిన సిఎం చంద్రబాబు తన ప్రసంగంలో ప్రత్యేకంగా ఆయా అంశాలను ప్రస్తావించి వాటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పెన్నా, కృష్ణ, గోదవరి నదుల అనుసంధానం చేసి సాగర్ కుడికాల్వకు తరలించే పథకం ప్రారంభిస్తామని తెలిపారు. పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లెదర్ పార్కును నిర్మించటం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించిన ట్రాక్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు సబ్సిడీపై అందిస్తామన్నారు. ఎల్లమంద గ్రామంలో తనను కలిసిన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం చూస్తుందన్నారు. నిర్మాణంలో ఆగిన కళ్యాణ మండపం పూర్తి చేసేందుకు నిధులు ఇస్తామని సియం చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. సియం చంద్రబాబు వెంట రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర చీఫ్‌విప్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు డా.చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డి , జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కె శ్రీనివాసరావు, ఐజి త్రిపాఠి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'గ్లోబల్ లీడర్'

>>వ్యాక్సిన్ల ఎగుమ[illegible]న్నారు. మౌలిక వసతుల కల్పన ఊపందుకుందని 66 ఏళ్లలో 91 వేల కిలోమీటర్లమేర హైవేలు నిర్మిస్తే తమ ప్రభుత్వం గత పదేళ్లలో మరో 54 వేల కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించిందని మోదీ తెలిపారు. ఆర్థికవృద్ధి, కనెక్టివిటీ, వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు దేశవ్యాప్తంగాపెరగడానికి ఈచర్యలు దోహదపడ్డాయని చెప్పారు. గత దశాబ్దకాలంలో 1.5 లక్షలకుపైగా స్టార్టప్‌లు రిజిస్టర్ అయ్యాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలతో మార్కెట్‌నుంచి సానుకూల స్పందన రావడంతోపాటు రిటైల్ ఇన్వెస్టర్ల బేస్ పెరిగిందన్నారు. మూచువల్‌ఫండ్స్‌తో ఆర్థిక మార్కెట్‌లోప్రజల భాగస్వామ్యం పెరిగిందన్నారు. వికసిత్‌భారత్ దిశగా 2025లోనూ మరింత ముందుకు అడుగులు వేయడం ద్వారా 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశం కలలను సాకారంచేద్దామని ప్రధాని అభిలషించారు.

# తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని చెప్పారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేశామని అన్నారు. పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికామని అన్నారు. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు.

# కేరళ నర్స్ నిమిష ప్రియకు యెమెన్‌లో మరణశిక్ష!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** యెమెన్‌లో ఓ హత్యానేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ నర్స్ నిమిష ప్రియాకు ఆ దేశాధ్యక్షుడు రషీద్ అల్ అలిమి మరణశిక్ష ఖరారు చేశారు. కేరళకు చెందిన ఈ నర్సును విడిపించేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ వెల్లడించింది. ఓ హత్యా నేరంపై దాదాపు 2017 నుంచి ఆమె యెమెన్ జైల్లో మగ్గుతోంది. కొన్ని నెలల్లోనే ఆమెకు శిక్ష అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈఅంశంపై విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందించారు. ప్రియను కాపాడేందుకు ఆ కుటుంబం అన్ని అవకాశాలను అన్వేషించడాన్ని అర్థం చేసుకోగలం. ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది అని పేర్కొన్నారు. నిమిష ప్రియ నర్స్ కోర్టు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరింది. 2011లో కేరళకు వచ్చి థామస్ అనే వ్యక్తిని వివాహం చేసుకొంది. ఆ తర్వాత ఆమె యెమెన్‌లో ఓ క్లినిక్ తెరవాలనుకుంది. కానీ ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి వ్యాపార భాగస్వామ్యమంతోనే అది సాధ్యమవుతుంది. దీంతో అక్కడి తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్‌జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకుని అల్అమల్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత తమ కుమార్తెకు సంప్రదాయ వేడుక కోసం భారత్ వచ్చిన ప్రియా అది ముగియగానే తిరిగి యెమన్ వెళ్లిపోయింది. ఆమెభర్త, కుమార్తెమాత్రం కేరళలో ఉండిపోయారు. మెహది దీనిని అదునుగా భావించి ఆమె నుంచి డబ్బు లాక్కోవడంతోపాటు వేధించినట్లు ప్రియా కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెను తన భార్యగా మెహది చెప్పుకోవడం మొదలుపెట్టి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ ఆడోస్ ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లోపారేసింది. అక్కడినుంచి సాదీకి వెళ్లిపోతుండగా సరిహద్దుల్లో అరెస్టు చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 654034
2nd Prize Rs.7000/- 91009
3rd Prize Rs.3500/-
00470 21342 23795 23811 42509
57550 69939 71748 76565 92773
4th Prize Rs.200/-
0287 0418 1971 2676 3188
4229 4815 5602 6986 9121
5th Prize Rs.100/-
0546 0814 1297 1667 4099
5575 5813 5885 6400 6541
6th Prize Rs.50/-
0366 2723 4040 5343 7235 8871
0723 2749 4286 5357 7290 8905
0779 2892 4314 5379 7357 9195
0916 2959 4390 5552 7379 9334
1097 3229 4419 5747 7401 9360
1181 3290 4420 5771 7411 9429
1285 3313 4425 5807 7485 9456
1494 3503 4520 6052 7497 9464
1718 3510 4719 6243 7498 9474
1909 3518 4772 6296 7595 9500
2055 3598 4804 6439 7829 9511
2110 3641 4955 6661 7990 9530
2165 3677 5030 6748 8028 9547
2359 3700 5066 6760 8166 9578
2478 3755 5126 6851 8289 9937
2635 3840 5214 6990 8509
2700 3958 5273 7058 8857

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 072119
2nd Prize Rs.7000/- 67903
3rd Prize Rs.3500/-
03170 04018 08221 11425 24924
25565 59908 81554 86625 97425
4th Prize Rs.200/-
1762 3629 4064 4935 4988
6406 6627 8077 8507 9663
5th Prize Rs.100/-
2118 2836 2964 3151 3566
4421 5026 5946 6035 9336
6th Prize Rs.50/-
0099 1617 2975 4586 6376 8831
0182 1669 3112 4594 6519 8986
0226 1714 3128 4657 6590 9130
0291 1758 3303 4792 6747 9187
0303 1911 3392 4825 7114 9216
0408 1922 3881 5126 7728 9247
0577 2083 3894 5408 7769 9302
0619 2159 3905 5489 7866 9343
0705 2201 3948 5820 8097 9481
0708 2245 4035 5911 8391 9548
0791 2387 4045 6118 8407 9658
0828 2443 4163 6133 8446 9733
0922 2533 4191 6173 8474 9735
1056 2637 4281 6181 8622 9782
1359 2658 4298 6182 8681 9943
1451 2662 4338 6223 8752
1457 2690 4430 6279 8809

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 231675
2nd Prize Rs.7000/- 61527
3rd Prize Rs.3500/-
22146 25896 31469 42341 55793
56120 58670 79287 80906 99972
4th Prize Rs.200/-
0089 0134 1363 1839 3057
5716 6866 6889 7201 8141
5th Prize Rs.100/-
0433 0974 2564 3737 4223
4770 7881 8210 8621 8849
6th Prize Rs.50/-
0187 1922 3172 4790 6240 7897
0273 1933 3177 4813 6290 8144
0424 1944 3194 4855 6298 8582
0428 1994 3202 4989 6383 8829
0483 2137 3362 4997 6403 8912
0494 2277 3379 5075 6767 8941
0636 2293 3630 5086 6770 8968
0931 2494 3782 5163 7092 9005
1082 2550 3802 5287 7136 9281
1303 2551 3880 5304 7250 9349
1344 2676 4001 5462 7256 9445
1440 2705 4191 5577 7338 9546
1722 2767 4420 5682 7372 9633
1766 2770 4424 5920 7511 9746
1802 2789 4470 6123 7678 9921
1803 2848 4499 6157 7696
1874 2870 4781 6236 7809

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 369389
2nd Prize Rs.7000/- 29703
3rd Prize Rs.3500/-
07374 10569 14621 19236 19716
27296 71810 76764 76967 92178
4th Prize Rs.200/-
0848 3435 4294 4849 7819
7924 8493 9160 9405 9495
5th Prize Rs.100/-
1213 1468 3449 3461 3572
7590 8653 8949 9280 9717
6th Prize Rs.50/-
0069 2044 3503 4916 6957 8188
0112 2315 3512 4937 7086 8366
0222 2425 3546 4988 7116 8415
0272 2438 3595 5007 7143 8472
0359 2494 3768 5213 7223 8956
0412 2509 3832 5225 7251 9018
0451 2580 3870 5506 7276 9041
0500 2605 4058 5590 7349 9061
0585 2608 4243 5801 7383 9216
0626 2661 4419 5840 7431 9536
0627 2688 4608 5967 7434 9592
0697 3024 4702 5973 7641 9677
0921 3090 4747 6157 7698 9724
0931 3181 4756 6293 7804 9795
1367 3408 4761 6484 7897 9919
1518 3421 4783 6692 8038
1667 3458 4899 6927 8106

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 914376
2nd Prize Rs.7000/- 20830
3rd Prize Rs.3500/-
00552 02525 08114 25213 33890
55739 59245 71386 73009 80307
4th Prize Rs.200/-
0240 1251 3488 3863 4608
4811 4995 6481 6768 7243
5th Prize Rs.100/-
0532 1319 5410 5980 6901
7404 7523 8091 8174 8972
6th Prize Rs.50/-
0035 1836 3557 5758 6947 8851
0052 1891 3597 5796 7116 8868
0110 1892 3609 5896 7146 9145
0223 2095 3642 5928 7159 9150
0271 2236 3725 6024 7290 9171
0278 2390 4102 6176 7556 9258
0320 2487 4323 6186 7633 9507
0417 2687 4375 6286 7657 9580
0873 2756 4455 6409 7934 9649
1041 3119 4580 6438 8151 9670
1189 3176 4660 6445 8182 9728
1435 3327 4690 6459 8215 9895
1468 3330 4968 6625 8284 9941
1505 3394 5170 6668 8512 9965
1579 3409 5330 6697 8525 9972
1614 3434 5653 6712 8573
1749 3478 5672 6942 8581

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 234765
2nd Prize Rs.7000/- 65209
3rd Prize Rs.3500/-
02377 12384 16314 17400 25977
30409 44871 61872 67181 93771
4th Prize Rs.200/-
0646 1946 5012 5234 5350
6864 7144 7606 7996 8060
5th Prize Rs.100/-
1880 1916 2309 3411 4581
5088 5543 7279 8803 9845
6th Prize Rs.50/-
0028 1635 2926 4443 6270 8186
0100 1786 2941 4616 6357 8204
0238 1822 3179 4675 6383 8406
0296 1867 3331 4984 6453 8434
0388 2031 3440 5020 6583 8526
0463 2052 3619 5319 6764 8678
0505 2054 3677 5578 6861 8681
0520 2067 3745 5591 6899 8884
0812 2089 3866 5658 6954 9004
0959 2125 3874 5662 7034 9439
0979 2426 3939 5710 7394 9567
1060 2464 4054 5805 7418 9838
1218 2602 4133 5970 7562 9858
1232 2735 4195 5989 7646 9864
1397 2805 4310 6070 7820 9928
1514 2836 4338 6074 7983
1569 2873 4383 6079 7984

THE GOVERNMENT OF BODOLAND
Results of 31/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 842358
2nd Prize Rs.7000/- 41214
3rd Prize Rs.3500/-
01740 06468 18363 42171 46112
74218 80757 92917 94723 96877
4th Prize Rs.200/-
0061 0731 0845 4402 4760
4899 5379 5683 6524 8174
5th Prize Rs.100/-
0548 0823 4534 5547 6612
6844 8653 8658 8963 9586
6th Prize Rs.50/-
0075 1723 3635 5109 6518 8956
0119 1866 3785 5200 6702 9008
0139 2015 3812 5335 6853 9097
0162 2076 3902 5653 7242 9155
0228 2169 3906 5664 7556 9211
0245 2392 3925 5665 7608 9227
0264 2506 3958 5672 7684 9422
0328 2524 3960 5680 7721 9429
0440 2525 3990 5698 7923 9453
0560 2610 4161 5741 8165 9618
0629 2687 4271 5848 8207 9803
0668 2823 4366 5906 8277 9805
0762 2825 4481 5908 8468 9862
1176 2983 4549 6184 8573 9937
1185 3148 4591 6214 8638 9946
1192 3293 4766 6301 8920
1245 3383 5102 6502 8943

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 192584
2nd Prize Rs.7000/- 42074
3rd Prize Rs.3500/-
09023 09048 10680 19085 63653
64834 78838 78844 79120 82789
4th Prize Rs.200/-
0124 0530 0777 1559 2697
4263 6844 7943 8474 9650
5th Prize Rs.100/-
1571 2801 3643 3729 4426
4775 6040 6985 9119 9987
6th Prize Rs.50/-
0081 2097 3838 5266 7211 8840
0378 2165 4058 5337 7225 8895
0455 2219 4073 5656 7245 8945
0497 2248 4085 5689 7808 9140
0537 2306 4110 5691 7904 9284
0545 2617 4224 5723 8121 9317
0573 2825 4261 5769 8166 9570
0770 2842 4431 5890 8193 9586
0883 2845 4705 5949 8232 9593
0961 2968 4727 6015 8246 9659
1104 3167 4736 6111 8261 9707
1257 3276 4779 6121 8312 9735
1428 3326 4995 6587 8362 9799
1448 3351 5053 6660 8412 9988
1479 3444 5149 6784 8517 9998
1736 3573 5186 7063 8656
1923 3576 5193 7072 8670

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 833801
2nd Prize Rs.7000/- 32338
3rd Prize Rs.3500/-
06413 14110 29508 51259 74311
74803 75526 75719 83367 94994
4th Prize Rs.200/-
0756 1078 1937 2371 5037
5502 5912 7126 7417 9157
5th Prize Rs.100/-
0316 0524 1378 2904 3735
4757 6515 7979 9056 9967
6th Prize Rs.50/-
0000 1914 3313 4840 5861 7996
0054 2000 3329 4875 5879 8111
0109 2319 3342 5044 5973 8294
0254 2324 3355 5144 6037 8431
0335 2415 3539 5163 6072 8519
0357 2470 3582 5227 6104 8769
0535 2501 3686 5289 6132 8947
0864 2563 3693 5299 6176 9089
0937 2610 3776 5376 6178 9111
1029 2816 4015 5424 6521 9140
1117 2819 4016 5577 6822 9172
1297 2841 4107 5600 6929 9452
1377 2879 4117 5675 7294 9530
1416 2991 4305 5677 7383 9825
1547 3127 4642 5694 7438 9904
1558 3137 4699 5774 7538
1581 3141 4747 5803 7954

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 362336
2nd Prize Rs.7000/- 46458
3rd Prize Rs.3500/-
03650 11403 15470 21165 49986
72279 72466 81195 83360 84317
4th Prize Rs.200/-
1257 1331 2409 3224 3658
7224 8054 8901 9114 9794
5th Prize Rs.100/-
2777 2948 3504 3970 4133
4865 6291 6566 8203 9434
6th Prize Rs.50/-
0012 1850 2711 4628 6343 8423
0059 1941 2914 4661 6483 8578
0070 2017 2951 4862 6485 8733
0190 2047 2997 5049 6521 8852
0419 2107 3027 5197 6914 8922
0518 2125 3344 5268 6953 9010
0551 2140 3366 5278 7050 9014
0767 2240 3387 5297 7092 9160
0768 2339 3532 5327 7297 9279
0859 2370 3604 5535 7326 9333
0891 2383 3617 5786 7718 9464
1069 2410 3647 5886 8138 9687
1084 2490 3659 5980 8140 9823
1120 2518 3854 5997 8154 9869
1371 2632 3990 6176 8167 9974
1688 2687 4372 6181 8241
1760 2697 4573 6225 8289

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 893821
2nd Prize Rs.7000/- 93120
3rd Prize Rs.3500/-
14549 25322 36152 47130 58152
58853 69822 71373 71828 82871
4th Prize Rs.200/-
0052 1568 1753 2289 2555
5335 8084 8677 9189 9341
5th Prize Rs.100/-
0310 0339 1611 2833 3179
3602 5422 6371 6947 9990
6th Prize Rs.50/-
0037 1535 3396 4731 5939 7674
0079 1587 3403 4748 5979 7718
0252 1741 3575 4916 6010 8565
0259 1891 3656 4975 6105 8570
0390 1922 3702 4976 6135 8595
0436 2075 3751 5096 6214 8803
0878 2297 3774 5116 6512 8988
0972 2343 3920 5173 6732 9354
1011 2456 4148 5315 6768 9381
1095 2629 4205 5334 6806 9473
1158 2823 4211 5366 6844 9552
1185 2917 4243 5390 6854 9559
1243 2946 4383 5580 7016 9569
1298 2993 4444 5640 7047 9615
1471 3097 4458 5676 7287 9660
1476 3171 4633 5809 7366
1534 3215 4710 5814 7426

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 513912
2nd Prize Rs.7000/- 57340
3rd Prize Rs.3500/-
13372 24420 24876 35782 46632
57769 68603 79574 81476 92335
4th Prize Rs.200/-
0070 1420 2100 3644 4482
4945 8803 9313 9581 9840
5th Prize Rs.100/-
0119 2451 2507 3194 3646
4815 5207 5619 6740 8577
6th Prize Rs.50/-
0012 1997 3693 5692 7227 9072
0067 2104 3764 5765 7310 9135
0113 2161 3783 5794 7487 9149
0156 2232 3800 5855 7560 9153
0268 2333 4078 6091 7584 9202
0346 2341 4235 6093 7862 9320
0405 2348 4370 6420 8152 9409
0547 2736 4378 6507 8175 9422
0856 2739 4479 6565 8332 9492
0913 2864 4494 6667 8342 9756
1291 2867 4621 6689 8381 9858
1708 2934 4685 6711 8504 9871
1750 2997 4939 6817 8716 9948
1774 3196 5265 6842 8832 9957
1862 3334 5286 6999 8902 9993
1863 3373 5476 7181 8978
1911 3423 5572 7194 9036

# నవ్యాంధ్ర ముందుకు..

>> సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు.ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్‌లో చేర్చామని చంద్రబాబు వివరించారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని అన్నారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్, ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు, దగ్గర్లోనే ప్రైమరీ హెల్త్ సెంటర్స్, టెలిమెడిసిన్ సౌకర్యాలు, అత్యవసర వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. బ్యాంకింగ్ సేవలు, రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థానిక సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తారు. ఆర్థిక కార్యకలాపాలు చేపడతారు. విజన్ 2047లో భాగంగా మహిళలకు అధిక అవకాశాలు కల్పిస్తారు. ఇంటి నుంచే పనిచేసుకుని ఆదాయం పొందే విధానం అందుబాటులోకి తెస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక మద్దతివ్వనున్నారు. మహిళా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. సీనియర్ సిటిజన్స్‌కు పొదుపు సంఘాలు ఏర్పాటు చేస్తారు. పర్యాటక ఆదాయాన్ని 4 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని లక్ష్యయంగా నిర్ణయించుకున్నారు. ఉపాధి, ఉద్యోగాలకు పారిశ్రామిక పార్కులు, టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయనున్నారు.

గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కులు, అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయ ఖర్చుల తగ్గింపు, భూమి సారం పెంపు, పంటల మార్పిడి, అధిక విలువ కలిగిన పంటల సాగు, ఆక్వా క్లస్టర్ల ఏర్పాటు, వ్యవసాయంలో సౌర విద్యుత్ వినియోగం, ఈట్రాక్టర్ల వాడకం, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, ఐఓటీ, డ్రోన్లు, రోబోటిక్స్, చీడపీడల గుర్తింపు, నియంత్రణకు ఉపగ్రహ సాంకేతికతకు ప్రాధాన్యమిస్తారు. ఆక్వాతో పాటు మామిడి, అరటి, మిరప, కాఫీ, పామోలిన్, సుగంధ ద్రవ్యాల పంటలకు స్పెషల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఈ సభలో ప్రసంగిస్తూ పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో ఆయన మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టాలి పోటీ పడుతూ పనిచేయాలి అప్పుడే పెట్టుబడులు పెరుగుతాయి..పెట్టుబడులు ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో మనం ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుండాలి. పెద్ద పెద్ద పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటాం.కానీ జిల్లాల్లో ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్న వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు.20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. సీఎం చంద్రబాబు ముందు చూపుతో రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్ రాష్ట్రాన్ని శక్తివంతం చేస్తోంది.పార్టీ సిద్ధాంతాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని, పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పింఛన్లు ఒకరోజు ముందే 31వ తేదీనే ఇస్తున్నామని, ప్రజలు అనుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని పేర్కొన్నారు. తెలుగువారంతా చేసుకునే పండుగ సంక్రాంతి అని, మళ్లీ మీ అందరి జీవితాల్లో శుభం జరగాలని ఆశించారు.

# పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట

>> దీంతో ఏక్షణమైనా మాజీ మంత్రి అరెస్ట్ ఖాయం అనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. దీంతో పేర్నినాని పరారీలో ఉన్నట్లు తెలిసింది. అయితే అనూహ్యంగా పేర్నినాని హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం హైకోర్టులో పేర్నినాని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పేర్ని నాని తరపున న్యాయవాదలు ఈ పిటిషన్‌ను మూవ్ చేశారు. లంచ్ మోషన్ పిటిషన్‌ను అనుమంతించిన హైకోర్టు.. మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణకు అంగీకరించింది. కాసేపటి క్రితమే పేర్నినాని పిటిషన్‌పై న్యాయస్థానంలో విచారణకు రాగా.. సోమవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# అమరావతి

>> సీడ్ యాక్సెస్ రహదారి విభాగం పై ఉన్న మొక్కల సంరక్షణకు సైతం డ్రోన్లు వినియోగిస్తామని ఏడీసీ ఉద్యాన విభాగ అధికారి ధర్మజా తెలిపారు. డ్రోన్‌ల వినియోగం వల్ల సమయం ఆదాతో పాటు వృథాను అరికట్టవచ్చన్నారు. ఒక్కో డ్రోన్ 25 నిమిషాలు నిర్విరామంగా గాలిలో ఎగురుతూ చెట్లకు పోషకాలు అందిస్తోంది. గంటకు సుమారు 36 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి చెట్లపై పిచికారీ చేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 01-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
విదియ రా.2.24
ఉత్తరాషాఢ రా.11.45
వర్జ్యం తె.3.39-5.13
దు.ఉ.11.56-12.40
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ప్రయాణాలు.

**వృషభం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మిథునం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సోదరుల కలయిక.

**సింహం:** పిల్లల విద్యావిషయంలో ఒక స్థిరమైన నిర్ణయం తీసుకుంటారు. వస్తులాభాలు.

**కన్య :** మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డుల రావచ్చు. వాహన సౌఖ్యం.

**తుల :** మీరు ఆశించిన ఉత్తరాల జవాబులు ఫలితాలు ఈ రోజు మీకు అందక పోవచ్చు.

**వృశ్చికం:** పుణ్యక్షేత్రాలకు, తీర్థయాత్రలకు దైవదర్శనానికి మీరు వేసుకున్న కొన్ని ప్రణాళికలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం చేతికందలేదని విచారించకండి. ఈ రోజు మంచి ఫలితాలు చవి చూస్తారు.

**మకరం:** చిన్ననాటి స్నేహితునితో కలిసి పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు.

**కుంభం:** మానసిక వత్తిడి నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు.

**మీనం :** ఆహార ఆరోగ్య సూత్రాలను పాటిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త సంవత్సరంలో నవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్‌రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనేనవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సరానికి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన ఎజెండాలుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

# తిరుమలలో విస్తృత ఏర్పాట్లు!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దేవుని ఆలయంతోబాటు పరిసరాల్లోనూ, తిరుమలకొండంతా విద్యుద్దీ పాలతో ముస్తాబుచేసే పనులు మొదలయ్యాయి. జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు వైకుంఠంద్వారం తెరచిఉంచి భక్తులకు మోక్ష మార్గం ప్రవేశం కల్పించేలా ఇప్పటికే ఆన్‌లైన్‌లో 19,500 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెటు (మహాలఘు దర్శనమే), 1.40లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు(రూ.300) విడుదల చేయడం, భక్తులు పొందారు. ఇక ఆఫ్‌లైన్‌లో సామాన్యభక్తులకు వీలుగా తిరుపతిలోని 9చోట్ల ఏకంగా 10,11,12తేదీలకు మూడురోజులకు 1.20లక్షలు టోకెన్లు జనవరి 9వతేదీనే జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలో, తిరుమలలో టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో వేచివుండే భక్తులకోసం గ్యాలరీలను, జర్మన్ షెడ్లను పూర్తిస్థాయిలో సిద్ధంచేస్తున్నారు. జనవరి 10వ తేదీ శుక్రవారం అర్ధరాత్రి 1గంట దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరవనున్నారు. అనంతరం వైకుంఠద్వారాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలుతో, పుష్పాలంకరణలు చేసి స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. ఆ తరువాత

### సామాన్యభక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

### ఆ రోజుల్లో తిరుపతిలోనూ భక్తులు గదులు పొందాలి

ఆగమోక్తంగా విశేష ఆభరణాల అలంకృతుడ్ని చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం 10వతేదీ ఉదయం 5గంటలలోపే ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం కల్పిస్తారు. తదనంతరం టిక్కెట్, టోకెన్ కలిగిన సామాన్యభక్తులను ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనం మొదలవుతుంది. పురాణాల ప్రకారం వైకుంఠద్వార దర్శనం విశిష్టత కలిగింది. వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒకరోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని ,అలాగే అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణంగా,రాత్రి 12గంటలు ఇక్కడ 6నెలలు దక్షిణాయణంగా పరిగణిస్తారు. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తారు. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజూ జరిగే ప్రక్రియ. భూలోకం కాల మానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియ. ఈ 40నిమిషాలు భూలోకంలో 10రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే మహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుందనే పురాణాల కథనం. కాగా జనవరి 10వతేదీ నుండి19వతేదీ వరకు తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులు పొంది వసతి సౌకర్యం కల్పించుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరిమితంగా మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది.ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయ విజయుల వరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

## రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు పదోన్నతులు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపీఎస్ అధికారులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరం తీపి కబురు చెప్పింది.వారికి సీనియార్టీని అనుసరించి పదోన్నతులు కల్పిచింది. ఐదుగురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు కల్పించింది. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ సీఎస్‌గా సురేష్ కుమార్‌ను నియమించింది. ప్రస్తుతం కేంద్రంలో సాల్మన్ ఆరోక్య రాజ్ డిప్యుటేషన్‌పై ఉన్నారు. కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, దిటీ శ్రీధర్‌కు.. కార్యదర్శి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంఓలో సహాయ కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా ఉన్నారు. కొత్తగా అక్కడే సీఎం కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాకు పదోన్నతి కల్పించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్‌ను నియమించింది. కడప జిల్లా కలెక్టర్‌గా బీ శ్రీధర్ కొనసాగనున్నారు. ఇద్దరు ఐపీఎస్‌లు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌కు ఏపీ ప్రభుత్వం పదోన్నతులు కల్పిచింది.

## అనుబంధ ఆలయాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల శోభ

### విస్తృతంగా పర్యటించి, పరిశీలించిన ఇఒ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చుట్టు పక్కల గ్రామాల్లోని ఆలయాల్లో రాబోవు మహాశివరాత్రిన ఘనంగా నిర్వహించుటకు శోభాయమానంగా తీర్చి దిద్దాలని ఆదేశించినట్లు ఇఓ టి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలోనూ,పరిసరాల్లో ఆలయాలను పరిశీలించామన్నారు.తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, ఊరందూరు గ్రామంలోని ఆలయాలను పరిశీలించారు.అలాగే నిర్మాణంలో ఉన్న పనులను కూడా పరిశీలించినట్లు తెలిపారు.పెద్ద కన్నలి గ్రామంలోని ఆగస్తీశ్వరాలయాన్ని పరిశీలించామన్నారు. ఇక్కడ చిన్న వర్షానికే లీకేజ్ ఉందని పరిశీలించామన్నారు.ఇక్కడ ప్రజలు నిరుపేదల కోసం కళ్యాణ మండపాన్ని కోరాం న్నారు. మహాశివరాత్రికి ప్రధాన ఆలయంతో పాటు సేవలు అందించుటకు చర్యలు తీసుకోనున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు.అనుబంధ ఆలయాలకు సంబంధించి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పలు సూచనలు చేసారని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాగా పట్టణంలోని కుమారస్వామి



ఆలయాలను పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

తిప్ప కింద నిర్మించిన మండపాన్ని పరి శీలించామని దీనిని జనవరి 20 నప్రారంభించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఓ వివరించారు. అనుబంధ ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాగా సుమారు రూ.7కోట్లతో చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించామన్నారు. పనుల్లో వేగం పెంచుటకు కాంట్రాక్టర్లకు ఆదేశించినట్లు ఇఓ వివరించారు.కాగా ఏడుగంగమ్మల అలయం వద్ద ఇంకా ఏవైనా సదుపాయాలు కావాలేమో? పరిశీలించ ామన్నారు. ఇప్పటికే దుర్గమ్మ కొండపై సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను పరిశీలించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ంరెండు కొత్త రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా సన్నిధివీధిలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు స్వర్ణముఖి కరకట్ట మీదుగా టూరిస్టు బస్టాండు వరకు ప్రత్యేమ్నాయ రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు. కాగా పట్టణంలోని బిక్షాల గాలి గోపురం నుంచి శ్రీరామమందిరం వరకు ప్రత్యేకంగా 60అడుగుల రోడ్డును నిర్మిస్తున్నట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు.

## రైల్వేలో 2025లో సెలవులు..

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 31,ప్రభాత వార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2025సంవత్సరానికి గాను సాధారణ,ఐచ్ఛిక సెలవులను సంబంధిత ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాదిలో మొత్తం 20సాధారణ,మరో 27ఐచ్ఛిక సెలవులు కలిపి మొత్తం 47సెలవులు ఉన్నాయి. రైల్వేలో సాధారణ,ఐచ్ఛిక(ఆర్‌హెచ్) సెలవులు : జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం (ఆర్‌హెచ్), 13న భోగి, 14న సంక్రాంతి/ పొంగల్, 15న కనుమ, 26న గణతంత్ర దినోత్సవం, 28న షబ్-ఎ-మెహరాజ్(ఆర్‌హెచ్), ఫిబ్రవరి 3న శ్రీ పంచమి (ఆర్‌హెచ్),14న షబ్-ఎ-బరాత్(ఆర్ హె చ్), 26న మహా శివ రాత్రి, మార్చి 14న హోలీ,21న షహాదత్ హజ్రత్ అలీ(ఆర్‌హెచ్), 28న జమాతుల్ వద/షబ్-ఎ- ఖాదం (ఆర్‌హెచ్),30న ఉగాది /తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం,31న రంజాన్(ఈద్- ఉల్-ఫితర్),ఏప్రిల్ 6న శ్రీరామ నవమి, 10న మహావీర్ జయంతి (ఆర్‌హెచ్),14న అంబేద్కర్ జయంతి, 18న గుడ్‌ఫ్రైడే,మే బుద్ధ పూర్ణిమ (ఆర్‌హెచ్),జూన్ 7న బక్రీద్ (ఈద్-ఉల్-అద్హా),15న ఈద్-ఎ-ఘదీర్(ఆర్‌హెచ్),27న రాథ యాత్ర(ఆర్‌హెచ్),జూలై 5న మొహర్రం తొమ్మి దవ రోజు(ఆర్ హెచ్), 6న మొహర్రం,21న బోనాలు ప్రారంభం, ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం,9న శ్రావణ పూర్ణిమ/రాఖీ పూర్ణిమ (ఆర్‌హెచ్), 15న స్వాతంత్ర్య దినోత్స వం, 16న కృష్ణాష్టమి,27న వినా యక చవితి, సెప్టెంబరు 5న మిలాద్- ఉన్- నబీ,21న బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం,30న దుర్గా ష్టమి, అక్టోబర్ 1న మహార్ నవమి, 2న గాంధీ జయంతి, విజయ దశమి, 4న యజ్‌ధౌమ్ షరీఫ్(ఆర్ హెచ్),10న కార్వా ఛౌత్(ఆర్‌హెచ్), 19న నరక చతుర్థి(ఆర్‌హెచ్),20న దీపావళి, 23న భాయిదూజ్ (ఆర్ హెచ్),28న ఛాట్‌పూజా (ఆర్ హెచ్), నవంబర్ 5న కార్తీక పౌర్ణమి(ఆర్ హెచ్),16న హజ్రత్ సయ్యద్ మొహమ్మద్ జావన్ పూరి మహ్దీమౌద్ జయంతి (ఆర్‌హెచ్), డిసెంబరు 24న క్రిస్మస్ ఈవ్(ఆర్ హెచ్),25న క్రిస్మస్,26న బాక్సింగ్ డే(ఆర్‌హెచ్).

## రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, స్మగ్లింగ్‌పై ఏర్పాటైన సిట్‌లో మార్పులు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా,స్మగ్లింగ్‌పై సమగ్ర విచారణ కోసం ఏర్పాటైన బృందంలో మార్పులు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్(పదవి విరమణ చేయకముందు) ఉత్తర్వులు జారీ చేసారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసుల దర్యాప్తు,విచారణ కోసం గతంలో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. బృందంలో కొందరు సభ్యుల నియామకంపై వచ్చిన అభ్యంతరాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది.సీట్‌లో మార్పులు చేసింది. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది.సీఐడీ ఎస్పీ బి ఉమామహేశ్వరరావు,బీసీ సంక్షేమ శాఖ కాకినాడ ఈడీ ఎ.శ్రీనివాసరావు.మహిళా శిశు సంక్షేమ శాఖ కర్నూలు ఆర్జెడీ పి,రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల అధికారి కె.మధు సూదన్ రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాలసరస్వతి సిట్ సభ్యులుగా ఉన్నారు.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేరి చేసారు.గతంలో సిట్‌లో నలుగురు డీఎస్పీలను నియమించారు.ఈ నేపథ్యంలో వివిధ శాఖలకు చెందిన అధికారులను సిట్‌లో నియ మిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సిట్‌లో ఇద్దరు ఐపిఎస్ డిప్యూటీ కలెక్టర్ పౌర సరఫరాల శాఖకు చెందిన ఉన్నధికారులను ప్రభుత్వం నియమించింది.

## సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సమర్పించడానికి ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త** న్యాయవాదులు తాము న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నట్లుగా సమర్పించాల్సిన సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్యుమెంట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు సమర్పించేందుకు గాను గడువును డిసెంబరు 31,2024 నుండి 2005 ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. న్యాయవాదులు తాము ప్రాక్టీసు చేస్తున్నట్లుగా వకాలత్‌లు,మెమో ఆఫ్ అపీరియన్స్ తదితరాలను రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు పంపాలని బార్ కౌన్సిల్ గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. సర్టిఫికెట్,ప్లేస్ ఆఫ్ ప్రాక్టీస్(వెరిఫికేషన్) రూల్స్ 2015 ప్రకారం బార్ కౌన్సిల్‌కు 5 సంవత్సరాల నుండి ప్రాక్టీసులో ఉన్నట్లుగా డిసెంబరు 31 లోపు డాక్యుమెంట్లను దాఖలు చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే న్యాయవాదులు,పలు బార్ అసోసియేషన్‌లు సదరు వకాలత్ తదితరాలను కాపీ డిపార్ట్‌మెంటు నుండి,న్యాయస్థానాల నుండి తీసుకోవడానికి కాలాతీతమవుతున్న దృష్ట్యా సదరు కాలాన్ని పొడిగించమని కోరాయి. దాంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ 2024 డిసెంబరు 29న సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో 2025 ఫిబ్రవరి 15 వరకు సదరు డాక్యుమెంట్లను బార్ కౌన్సిల్‌కు సమ ర్పించ డానికి కాలాన్ని పొడిగిస్తూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## 2025లో దేశవ్యాప్తంగా వంద పైగా వందేభారత్ రైళ్లు

### మరో రెండు అమృత్‌భారత్‌లు కూడా..

### నేటి నుంచి రైల్వే కొత్త టైంటేబుల్

### భారీగా మార్పులు, చేర్పులు



**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నేటి నుంచి ఆరంభం కానున్న 2025 యేడాదిలో దేశ వ్యాప్తంగా మరో వందకుపైగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరో రెండు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు పట్టాలు ఎక్కనున్నాయి. భారతీయ రైల్వేలో తిరిగే రైళ్ల రాకపోకల వివరాలతో, తాజా సమాచారంతో కూడిన రైల్వే కొత్త టైంటేబుల్ జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు రైల్వేబోర్డు అభిజ్ఞవర్గాలు తెలిపాయి. రానున్న కొత్త సంవత్సరంలో దేశవ్యాప్తంగా తిరిగే రైళ్ల రాకపోకలు, ప్రయాణికులకు, వినియోగదారులకు ఉపయోగపడే ముఖ్య సమాచారం, వివరాలు గల ట్రైన్స్ ఎట్ గ్లాన్స్ నెంబర్ 45కాగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన దక్షిణమధ్య రైల్వే జోన్‌కు సంబంధించిన రైల్వే టైంటేబుల్ నెంబర్ 79కూడా నేటి నుంచి అమలులోకి రానుంది.

### రైల్వే కొత్త టైంటేబుల్‌లోని ప్రధానాంశాలు

ఈ యేడాదిలో దేశ వ్యాప్తంగా రైల్వేశాఖ మొత్తం 136 వందేభారత్ ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైలు సర్వీసులతోపాటు మరో రెండు అమృత్ భారత్, ఒక నమో భారత్, ర్యా పిడ్ రైలు (వందే మెట్రో) లను అందు బాటులో తీసుకురానుంది. దక్షిణ మధ్య రైల్వేలో కొత్తగా ఆరు ఎక్స్‌ప్రెస్ మరో ఆరు ప్యాసింజర్, రెండు సబర్బన్ రైలు సర్వీసులతోపాటు తెలుగు రాష్ట్రాల మీదుగా ఇతర రైల్వేజోన్‌లకు చెందిన పది రైలు సర్వీ సులను అందుబాటులోకి తెచ్చింది. అలాగే 28 ఎక్స్‌ప్రెస్, మరో ఆరు రైలు సర్వీసులను గమ్యస్థానాలకు పొడిగించింది. ప్రయాణికుల సౌకర్యార్థం 66 రైల్వేస్టేషన్లలో హాల్టింగ్‌లను ప్రయోగాత్మకంగా కల్పిం చింది. 88 ఎంఎంటిఎస్ రైలుసర్వీసుల వేళలను సవరించడంతోపాటు 16 జతల రైలు సర్వీసులకు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞా నంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలను నడుపనుంది. రెండు ఎక్స్ ప్రెస్ మరో 199 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసుల నెంబర్లను మార్చారు. దక్షిణమధ్య రైల్వే జోన్‌లో 8, ఇతర రైలే జోన్‌లకు చెందిన మరో 10 ప్రత్యేక రైలు సర్వీసుల వేళలను టైంటేబుల్‌లో పొందుపరిచారు. 148 రైలు సర్వీసులకు మేజర్ రైల్వేస్టేషన్లలో వేళలను సవరించారు. అలాగే 70 రైలు సర్వీసుల వేగాన్ని సైతం నేటి నుంచి పెంచారు.

### విద్యుత్‌చార్జీల ప్రతిపాదనలపై జనవరి7నుండి ప్రజాభిప్రాయసేకరణ

**తిరుపతి,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్‌పిడిసిఎల్)2025-26 ఆర్థిక సంవత్సరానికి సమర్పించిన విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై జనవరి 7నుండి 10వరకు నాలుగు రోజులు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి)బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనవరి 7,8,,10తేదీల్లో పలుచోట్ల నిర్వహి స్తుందన్నారు. జనవరి 7,8తేదీల్లో రెండు రోజులు విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో, 10వతేదీ కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఈ మూడురోజుల్లో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నేరుగా, మధ్యాహ్నం సాయంత్రం వరకు వీడియో కాన్ఫ రెన్స్‌ద్వారా వినియోగదారులు, అభ్యంతర దారులు తమ సూచనలు, అభ్యంతరాలను వెల్లడించవచ్చని తెలిపారు. ఏపిఇఆర్‌సి చైర్మన్ ఇన్‌ఛార్జి ఠాకూర్ రామ్‌సింగ్ ఆద్వర్యంలో జరిగే అభ్యంతర దారులు తమకు సమీపంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయాల నుండిగానీ, డివిజనల్ కార్యాలయాల నుండి టారిఫ్ ప్రతిపాదనలపై అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు.

# తిరుమల సమాచారం

## పాలకమండలి నిర్ణయమే ఫైనల్ !

### - మంచి అంశాలు చర్చించి అమలు చేయండి

### - టిటిడి చైర్మన్‌తో సిఎం చంద్రబాబు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల ఆలయం ప్రాశస్త్యం, శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచానికి మరింత ఇనుమడింపజేసేలా పాలకమండలిలో తీసుకునే ఏ మంచి నిర్ణయానికి తనపూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసానిచ్చారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తి చేయడానికి, భక్తులకు సౌకర్యాలు కల్పన, మరింత త్వరగా సంతృప్తికరంగా ఏడుకొండలస్వామి దర్శనం చేయించడంలో ఆధునిక సాంకేతిక వ్యవస్థ అమలుకు మీరు తీసుకున్న మంచి ఆలోచనలను అమలుచేయాలని సూచించారు. అమరావతిలో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. తిరుమలలో భక్తులు గంటలతరబడి వేచివుండకుండా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్(ఏఐ)అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చైర్మన్ వివరించారు. ఇందుకు మంచి అనుభవం ఉన్న నిపుణులు ముగ్గురిని ఎంపికచేసి తగిన నిర్ణయం తీసుకోవాలని సిఎంకు విన్నవించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంకేతిక నిపుణులతో పరిజ్ఞానం కలిగిన సంస్థలతో సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు. తిరుమల ఆలయంలో భక్తుల తోపులాట, సిబ్బంది దురుసుప్రవర్తనపై ఫిర్యాదులు రావడంతో టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి నేమ్‌బ్యాడ్జ్ పెట్టాలని పాలకమండలి నిర్ణయాన్ని టిటిడి అధికారులు తిరస్కరించారని ఈ సందర్భంగా చైర్మన్ నాయుడు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మంచి నిర్ణయం అయినా పాలకమండలిలో నిర్ణయం తీసుకుని ఆదేశించాలని, అమలుచేయాలని స్పష్టం చేశారు. అంతేగాక తిరుపతిలో దేవుని డబ్బులతో స్విమ్స్ ఆస్పత్రిలో భవనాలు నిర్మాణం, చిన్నపిల్లల ఆస్పత్రి భవనాల నిర్మాణాలపై సిఎంకు వివరించారు. భవనాల నిర్మాణాలను ఆపేయడంపై పాలకమండలిలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

స్విమ్స్‌కు రావలసిన 80కోట్లు రూపాయలు ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలని సిఎంను కోరారు. సానుకూలంగా స్పందించారని తెలిపారు. టిటిడిలో పాలకమండలి తీసుకునే నిర్ణయాలు అమలుచేసే దిశగా చూడాలని చైర్మన్ బిఆర్ నాయుడుకు సిఎం చంద్రబాబు అనుమతి నివ్వడంతో టిటిడి అధికారుల తీరు ఏ పాటిదో చూడాల్సిందే. ఎస్వీబిసిలో జరిగిన పలు అంశాలపై చర్చించి ప్రక్షాళన చేయాలని ఆదేశించారు.

## ఏడుకొండలస్వామికి దివ్యప్రబంధ అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు రెండవరోజు మంగళవారం రాత్రి వేదోక్తంగా పారాయణం చేశారు. జనవరి 23వతేదీ వరకు అధ్యయనోత్సవాలు తిరుమలేశుని ఆలయంలో కొనసాగుతాయి. 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు.తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు,

23వరోజు రామానుజ నూత్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, ఆలయ పేష్కార్ రామకృష్ణ అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో నాగుపాము భయం



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై తరచూ నాగుపాములు,ఇతరత్రా విషసర్పాలు ప్రత్యక్షమవ్వడం జరుగుతోంది. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని ఎంబిసి ప్రాంతంలో జలప్రసాదిని వద్ద నాగుపాము పడగవిప్పడంతో అక్కడ భక్తులు భయంతో పరుగులుతీశారు. సమాచారం అందుకున్న స్నేక్‌కేచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని చాకచక్యంగా పామును పట్టుకుని సమీపంలోని అటవీప్రాంతంలో వదలిపెట్టాడు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి

### - సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బెనర్జీ



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ తెలిపారు. మంగళవారం ఉదయం ఆమె తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బంగారు భక్తుడు! 5 కిలోల ఆభరణాలు ధరించి తిరుమలకు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన బంగారుదేవుడుగా ఖ్యాతిచెందిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి భక్తుడు దర్శనం చేసుకున్నాడు. తెలంగాణకు చెందిన హోప్ ఫౌండేషన్ అధ్యక్షుడు ,తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి కొండ విజయకుమార్ తిరుమలకు విచ్చేశారు. ఆయన ఒంటిపై 5కిలోల బంగారు ఆభరణాలను ధరించి బంగారుదేవుడిని దర్శనం చేసుకోవడం ప్రత్యేకత. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికే సమయంలో అంత బంగారు ధరించి వచ్చిన భక్తుడిని తిరుమలలో ఇతర భక్తులు ఆశ్చర్యంగా తిలకించారు. వామ్మో....అంటూ నివ్వెరపోయారు.

## రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల గడువు రెండు నెలలు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, ఐఎఎస్, గారు మంగళవారం నాడు ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో సంచాలకులు తెలియజేశారు.

వార్త

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

న-లియో టాల్‌స్టాయ్

# దేవుళ్లకే 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాదికోట్లరూపాయల ఆస్తిపాస్తులు ఉన్నా నిత్యం పూజలకు కూడా నోచుకోలేక కనీసం దీపం దిక్కులేక కళావిహీనంగా ఎన్నో ఆలయాలు జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ అటు దేవుళ్లకు ఇటు భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. దేవాలయాలపై వచ్చే ఆదాయం, దైవ ప్రచారానికి ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని కొందరు పీఠాధిపతులు ఏనాటి నుంచో విజ్ఞప్తులు చేస్తున్నారు. దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందనికూడా పెద్దలు ప్రకటించారు. కానీ ఎవరు ఎంత అరచి గీపెట్టినా ఎన్ని హెచ్చరికలు చేసినా, దేవుళ్ల ఆస్తుల ఆక్రమణను నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండుకతిని మనం పోతాం అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీ నుండి బయటపడలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పై ఆరువేలకు పైగా దేవాలయాలు ఉంటే అందులో నాలుగోవంతు దేవుళ్లు నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడమే కాదు, వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల నుంచి విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం నిరాటంకంగా తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పట్టుబడుతున్నా నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నారే తప్ప పునరావృతంకాకుండా కట్టుదిట్టం చేయలేకపోవడం దురదృష్టకరం. రెవెన్యూశాఖలో చట్టాలు, సవరణలు, మార్పులు జరిగే కొద్దీ దేవుళ్ల ఆస్తులు తరిగిపోతున్నాయనే ఆరోపణలు తోసిపుచ్చలేం. ఇప్పటికీ దేవాలయ భూములెన్ని? భవనాలు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు. కొన్ని తెలిసినా రకరకాల కారణాలతో నోరువిప్పరు. గతంలో ఈ భూములకు ఎంతో పకడ్బందీగా రికార్డులు నిర్వహించేవారు. ఖర్చులు ఇతర వివరాలన్నీ నమోదు చేయడమేకాక జమాబంధి రూపంలో తనిఖీలు కూడా నిర్వహించేవారు.

దేవాలయాల భూములకు సంబంధించి నిజాం కాలంలో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో పర్యవేక్షణ, పరిశీలన ఉండేది. దేవుని సొమ్మును ఏమాత్రం భోంచేసినట్లురుజువైతే శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పటివరకు అమలులో ఉన్నమద్రాసు యాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం కూడా కొనసాగించారు. 1966లో 17/66 చట్టంద్వారాతెలంగాణ, ఆంధ్ర శాఖలను కలిపివేశారు. అప్పటివరకు అంతోఇంతో రికార్డులు ఉండేవి. రానురాను భూములు అన్యాక్రాంతం కావడం పెరిగిపోవడం దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టాను సారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపు తప్పింది. హైదరాబాద్ నడిబొడ్డులో అత్యంత విలువైన దాదాపు 540 ఎకరాలకుపైగా భూమిని తొంభైతొమ్మిది సంవత్సరాలకు నామమాత్రపులీజుతో ఒక కంపెనీకిఅప్పగించారు. అయితే ఆ లీజు ఒప్పందాలను ఉల్లంఘిస్తూ ఆ కంపెనీ ఏకంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించడంతో స్థానిక ప్రజలు ఎండోమెంట్‌శాఖదృష్టికి తీసుకురావడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుప్రీం కోర్టు వరకు నడిచిన ఈ కేసులో చివరకు ఆభూమి దేవాదాయ శాఖ పరమైంది. ఇప్పుడు ఆ భూమిపై కొందరు పెద్దలు కన్ను వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడా అక్కడా అని కాదు తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయకు చెందిన వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమైనట్లు చెప్తున్నారు. ఇక భక్తులు సమర్పించే నగదు, కానుకలు కొన్నిచోట్లపక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశాలు కూడా ఇచ్చింది. మొన్నమళ్లీ టిటిడి పాలకమండలి సభ్యుడు కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు చేస్తూ లిఖిత పూర్వకంగా ఏకంగా పోలీసుల ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశాడు. పాలకమండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయినప్పటి నుండి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసే పెద్దలు ఎందరోఉన్నారు. మరికొందరు తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు ఈపదవులను ఉపయోగించుకున్నారనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు శ్రద్ధ తీసుకొని దేవాలయ ఆస్తులను కాపాడే విషయంలోమాటల్లో కాకుండా చేతల్లో చూపితే దేవుళ్లకు ఎంతో సేవ చేసినవారవుతారు. ఇందులో నిర్లక్ష్యంచేసి ఇదే పరిస్థితి కొన సాగేందుకు అవకాశం ఇస్తే తాముభక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితిఎటువైపుదారి తీస్తుందో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

బుద్ధిహీనులూ, మృతులూ మాత్రమే తమ అభిప్రాయాలను మార్చుకోకుండా ఉంటారు.



లోవెల్

# ప్రజావాక్కు



### ప్రచార ఆర్భాటాలు తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్దపెద్దనగరాల్లో, జన సమూహాలు ఉన్న కూడలిల వద్ద సోషల్ మీడియాలో చెడును ప్రచారం చేయవద్దు అంటూ మహాత్మా గాంధీ మనకు ఇచ్చిన చూడకు, చెడు మాట్లాడకు, చెడు వినకు కాన్సెప్ట్ సోషల్ మీడియాకు కనెక్ట్ చేస్తూ అడ్వర్టైజ్మెంట్‌గా హోర్డింగులు పెట్టడంచాలా సంతోషదాయకం. అదే స్ఫూర్తితో సినిమా మాటల రచయితలు, పాటల రచయితలు సమాజానికి హితంకలిగించే వ్రాతలు వ్రాయాలని వాటిని సినిమాలుగా నిర్మించాలని కోరుకుంటున్నాము. పుష్ప వన్ గురించే అప్పట్లో పద్మశ్రీ గరికపాటి నరసింహారావు గారు తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు సమాజంపై అది ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందో చెప్పారు. అతి ప్రచార ఆర్భాటాలు తగ్గించాలని, వాటిపై చర్యలు తీసుకోవాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### తెలుగు భాషకు తగ్గుతున్న ఆదరణ

తెలుగురాష్ట్రాలలో తెలుగు భాషకు ఆదరణ కరువౌతోందన్న పలు అధ్యయనాలు భాషాభిమానులకు తీవ్రమైన మనోవేదన మిగులుస్తున్నాయి. ఆంగ్లమాధ్యమంలో విద్యా బోధనచేయడం, ఇంటర్మీడియట్ నుండిఎక్కువ మార్కుల కోసంజర్మనీ, ఫ్రెంచ్, సంస్కృతంవంటి సబ్జెక్టులను ఎంచుకోవడం వలన విద్యాసంస్థల్లో సైతం తెలుగు అనాదరణకు గురవుతోంది. పిల్లల మనోవికాసానికి తోడ్పడేలా కనీసం ప్రాథమికవిద్యవరకు తెలుగులోనే బోధన ఉండాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ప్రోత్సాహకంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో 5రిజర్వేషన్ కల్పించాలని ఎన్నేళ్లగానో తెలుగు భాషాభిమానులు చేస్తున్న డిమాండ్లు ఇప్పటికీ నెరవేరకపోవడం నిజంగా బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### కాలం అనుకూలం

కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అలా చేసుకున్న వారికే అది అనుకూలిస్తుంది. కాలాన్ని వృధా చేస్తే చివరికి వ్యధ మిగులుతుంది. కాలంవిలువైనది నిత్య నూతనమైనది. కాలంతోపాటు మనమూ మన జీవన విధానం మారాలి. మార్పు దిశగా అడుగులు వేయాలి. కలిసిరాని కాలాన్ని కనబడని తలరాతను తలకుని కాలం వృధా చేయకుండా. కృషితోకష్టంతో కాలాన్నిశాసించేస్థాయికి ఎదగాలి.

- శ్రేష్ఠ శేషగిరి, సికింద్రాబాద్

### మారుతున్న తీరుతెన్నులు

ఈ మధ్యకాలంలో వివాహాల తీరుతెన్నులు మరీవింతగా మారుతున్నాయి. తల్లితండ్రులు కూడా కనీస అవగాహన లేకుండా అబ్బాయిల ప్రవర్తన గురించి ప్రస్తావనే లేకుండా సాలరీ మీదే పూర్తి దృష్టిపెడుతూ, వివాహానంతరం భయంకరమైన సంఘటనలు ఎదుర్కొంటున్నారు. అదే పరిస్థితి అబ్బాయిల్లో కూడా ఉంది. ప్రేమపేరుతో ముందుచూపు లేక ఇరువర్గాలు అన్యోన్య దాంపత్యానికి దూరమై న్యాయస్థానాలను ఆశ్రయించి ధనం వృథాగా వెచ్చిస్తున్నారు. ఆస్తి కన్న వ్యక్తిత్వం, బాధ్యత, అందం కన్న అవగాహన, హోదా కన్నమానవత్వం, బతుకును ఓర్పుతో నడపగలవని తెలిసినా, ఎదుటివారిని అనుకరిస్తున్నారు.

-బొల్లోజు మేఘానాథమ్, విశాఖపట్నం

### కేసుల పురోగతి ఎక్కడ?

రాష్ట్రంలో 2021లో తిరుపతి పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో భారీ అవకతవకలు చోటు చేసుకోవడం, ఆపై ఫిర్యాదులు రావడంతో ఎన్నికల సంఘం వారు విచారణ జరిపించి బాధ్యులపై కేసులు నమోదు చేయించారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నా ఆ కేసులు విచారణకు నోచుకోవడం లేదు. అలాగే గత మేనెలలో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా జరిగిన అక్రమాలు, అరాచకాలపై ఎన్నికల సంఘం వారు కేసులు నమోదు చేశారు. అవి కూడా నెలలు గడుస్తున్నా విచారణకు నోచుకోవడం లేదు. ఇక కేసులు నమోదు చేయటం వలన ఒరిగిందేమిటి? ఈ జాప్యానికి బాధ్యులెవరు? ఇలా ప్రతి ఒక్కరూ బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తుంటే మన ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### అప్రమత్తంగా ఉండాలి

యువత డిసెంబర్ 31రాత్రి సంబరాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2024లో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2025 నూతన సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగు పెట్టాలని యువత ఆశిస్తూ నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటారు. సంబరాల సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి. అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడే అవకాశాలు ఉంటాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని యువత బాధ్యతగా శాంతియుతంగా సంబరాలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకునేలా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

# యువ నాయకత్వం దారెటు?

**పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందేటట్లు చూడాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేదరికం, నిరుద్యోగంపై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడవలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాద అంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమోతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వతమైన ప్రజాఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వతమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలు చేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది.**

కైలసాని శివప్రసాద్

దేశానికి యువతే వెన్నుముక. దేశ దశ దిశ నిర్దేశించేది యువతే అనడంలో ఎటువంటి సందేహం లేదు.

అంతటి శక్తివంతమైన యువనాయకత్వం దేశానికైనా, ఏ రాష్ట్రానికైనా లభిస్తే ఆ దేశం లేదా రాష్ట్రం అన్నిరంగాలలో ముందుకు దూసుకెళ్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలో బలీయమైన యువ నాయ కత్వం ఉంది. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బిజెపి తెలంగాణా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష రావు, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్స్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిళలు ఉభయ రాష్ట్రాల దశ దిశ నిర్దేశించే యువ నాయకులలోముఖ్యులు. వయస్సు రీత్యా యాభైకి అటు, ఇటు ఉన్నా వీరంతా రాజకీయాలలో యువకులే అనడంలో ఎటువంటి మీమాంసలేదు. వీరందరూ ఏ మార్గాలలో రాజకీయాలలోకి ప్రవేశించినా వారంతా ప్రతిభావంతులే అని ఇప్పటికే రుజువు చేసుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచి తమ రాష్ట్రాల ప్రాభవాన్ని దేశానికి, ప్రపంచానికిచాటి చెప్పే శక్తి, బాధ్యత వీరికి ఉంది. కానీ కొందరు నాయకులు తమ బాధ్యతలు విస్మరించి అటు వైపు అడుగులు వేయడం లేదు అనే చెప్పాలి. మలినమైన రాజకీయాలలో వీరుకూడా కూరుకుపోయి కేవలం రాజకీయ ఎత్తుగడలకు, రాజకీయ విమర్శలకు, రాజకీయ ఎదుగుదలకు తమ జీవితాలను అంకితం చేసుకుంటూ తమకు దక్కిన బృహత్తర అవకాశాన్ని దుర్వినియోగ పరచుకుంటూ ఉన్నట్లు పలు సందర్భాలు రుజువు చేస్తున్నాయి. రాజకీయాలలోకి ప్రవేశించి అనేక మంది దశాబ్దాల తరబడి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తూ ఉంటారు. వారిలో అధిక భాగం విలువైన సమయాన్ని కోల్పోయి ఆర్థికంగా బలహీనులైపోతుంటారు. కానీ ప్రజలకు, ప్రభుత్వాలకు నాయకత్వం వహించే సదావకాశం అందరికీ లభించదు. కొందరికే లభిస్తుంది. ఆ అవకాశం ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ఈ యువ నాయకులకు లభించింది. విలువలు లేని రాజకీయాలు చేస్తూ స్వీయ ప్రయోజనాలకు పాటుపడుతూ అందరి రాజకీయ నాయకుల మాదిరి మిగిలిపోతారా? లేక వాస్తవాలుగ్రహించి దీర్ఘకాలిక, శాశ్వత ప్రజాప్రయోజనమైన పనులు చేస్తూ చరిత్రలో నిలిచిపోతారా? అనేది కచ్చితంగా వీరిచేతిలోనే

అధికారం అనేది ఎవ్వరికీ శాశ్వతంకాదు. ఈరోజు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలోకి రావచ్చు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నవారు రేపు అధికారంలోకి రావచ్చు. అదేవిధంగా గెలుపు, ఓటములు కూడా రాజకీయాలలో సర్వసాధారణమైన విషయం. ఇటువంటి విషయాలను గ్రహించి అధికారంలో ఉన్నవారు ప్రతి పక్షంలో ఉన్నవారు తాము వేసే ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే వేయాలి. కానీ గత కొద్దికాలంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అటువంటి పరిస్థితే కానరావడం లేదు. అధికారంలో ఉన్న పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు, ప్రజలలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు



ప్రతిపక్ష పార్టీలు అనేక వక్రమార్గాలు అనుసరిస్తూ సత్య దూరమైన ఆరోపణలు చేస్తున్నాయి. ఈ పద్ధతి ఏమాత్రం ప్రజామోదం కాదు. ప్రభుత్వాలు చేసే తప్పులను ఎత్తి చూపే బాధ్యత కచ్చితంగా ప్రతిపక్ష పార్టీలపై ఉంది. కానీ రాష్ట్ర, ప్రజా అభివృద్ధి పనులను అడ్డుకునే చర్యలకు పాల్పడడం మాత్రం దుర్మార్గం. అధికారం అనుభవిస్తున్న వారు కూడా ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కేందుకు అధికారం ఉపయోగించి వ్యవస్థల ద్వారా ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే వార్తలు ఉభయ రాష్ట్రాలలోని ప్రజలలో బలంగా వ్యాపించి ఉన్నాయి. ఇందులో ఏపార్టీకి మినహాయింపు లేదని కూడా ప్రజలు అనుకుంటూ ఉండడం గమనార్హం. ఈ విధంగా కలుషితమైన రాజకీయాలను ప్రక్షాళన చేస్తారనే ఉద్దేశ్యంతోనే రాజకీయాలలోకి రమ్మని అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్యవాదులు యువతను కోరుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో కుల, ధన, దౌర్జన్యాల ప్రభావం అధికమైపోయింది. అదేవిధంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, నైతిక విలువలు, ప్రజాస్వామ్య విలువలు కాలరాస్తూ అన్నిపార్టీలు ప్రస్తుతం రాజకీయాలు చేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకున్న కుల, ధన, దౌర్జన్యాల ప్రభావాన్ని శాశ్వతంగా రూపుమాపి అప్రజాస్వామిక పద్ధతులకు చరమగీతం పాడించే శక్తి ఉభయ రాష్ట్రాలలోని ఈ యువ నాయకత్వానికి ఉందనేది నిర్వివాద అంశం. దశాబ్దాలుగా పేదరికం, నిరుద్యోగ సమస్యలు ఉభయరాష్ట్రాలను ఎక్కువగా పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు. అవే పేదరికం, నిరుద్యోగం ఉభయ రాష్ట్రాలతోపాటూ యావత్తు దేశంలో గణాంకాల పరంగా మాత్రం గణనీయంగా తగ్గడం ఆశ్చర్యకరం. కానీ క్షేత్ర స్థాయిలోమాత్రం పేదరికం, నిరుద్యోగం ప్రభుత్వాల గణాంకాలకు భిన్నంగా, అత్యధికంగా ఉండడం గమనార్హం. ఉభయ రాష్ట్రాలలో ఉన్న కుటుంబాల సంఖ్య, రేషన్‌కార్డుల సంఖ్యే పేదరికం అత్యధికంగా ఉందనేదానికి ఉదాహరణ. అదే విధంగా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల కొరకు ప్రజలు ఎదురుచూడడాన్ని కూడా పేదరికం ఎక్కువగా ఉందనడానికి మరొక ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రభుత్వ సంస్థలలోనైనా, ప్రైవేటు సంస్థలలోనైనా ఖాళీగా ఉన్న ఒకొక్క ఉద్యోగానికి వేలాదిగా నిరుద్యోగుల నుండి దరఖాస్తులు వస్తున్నాయి. అటెండర్, పోస్టుమెన్ లాంటి చిన్న స్థాయి ఉద్యోగాలకు కూడా పోస్టుగ్రాడ్యుయేషన్, బి.టెక్‌లాంటి ఉన్నత విద్యాభ్యాసం చేసినవారు వేలాదిగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇటువంటి పరిణామాలు నిరుద్యోగం అధికంగా ఉందనే దానికి ఉదాహరణలు కాదా? నిరుద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదు. ప్రజలను, నిరుద్యోగులను మభ్యపెట్టకుండా వాస్తవాలువెల్లడించి వారిని చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వ పెద్దలదే. అదేసమయంలో ప్రభుత్వ సంస్థలలో ఉన్న ఖాళీలను నిర్ణీత సమయంలో భర్తీచేయడంతో పాటూ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందేటట్లు చూడాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేదరికం, నిరుద్యోగం పై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడవలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాద అంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమోతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వతమైన ప్రజాఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వతమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలు చేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది. ●

# విశ్వశాంతి వృక్షం నీడన మానవాళి సేదతీరాలి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుధైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి ప్రపంచమే ఒక కుటుంబం వలె పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వశాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు. ఈ విషయాలను గుర్తించిన ఐరాస 1994 ఏడాదిని అంతర్జాత కుటుంబాల సంవత్సరం"గా ప్రకటించింది. దీనితో పాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూచించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు, విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుండి ప్రతి యేటా జనవరి 1 రోజును ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డే"గా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం, శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగు





తుంది. 15 మే రోజున అంతర్జాతీయ కుటుంబాల దినం" కూడా పాటించడం జరుగుతున్నది. భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున ప్రపంచ కుటుంబ దినం వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతి యుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. కుటుంబం మన రక్తం కన్న మిన్న అంటూ నినదించాలి. కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు" అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుధైక కుటుంబ భావనలకు కట్టుబడి ఉంటుంది. ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు అని నమ్మాలి. శాంతి, ఐక్యతే మానవాళి నిత్య మంత్రం కావాలి. ●

# భవిష్యత్తు సంప్రదాయేతర శక్తిదే!

డి జె మోహన రావు

మనం నివసించే ఈ నేల మీద శక్తిని కేవలం రెండే రెండు మార్గాల ద్వారా పొందగలం. అందులో ఒకటి పరిమితంగా లభించి వాడిన కొద్దీ తరిగేపోయే శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలు లాంటి సంప్రదాయ ఇంధన వనరులు. రెండోది అపరిమితంగా ప్రకృతిలో ఎల్లప్పుడూ లభించే జల శక్తి, ఉష్ణ శక్తి, పవన శక్తి, సముద్రపు అలల నుండి పొందే శక్తిలాంటి సంప్రదాయేతర ఇంధన వనరులు. ఇంధన వినియోగం పెరుగుతున్న కొద్దీ, జనాభా రోజురోజుకూ బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. గ్యాస్, చమురు ధరలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నందున భవిష్యత్తు కోసం ఇంధన సరఫరాను సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉంది. కాబట్టి మనం సంప్రదాయేతర ఇంధన వనరులను మరింత ఎక్కువగా ఉపయోగించాలి. ప్రస్తుత పరిస్థితులలో ఇలాంటి మార్గాల వైపు మరలడమే మన ముందున్న ఏకైక మార్గం. ఇవి కాలుష్య రహితమైనవి. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారని స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2024 నివేదిక తెలియజేసింది. దీనికి కారణం పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, రవాణా అవనాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరుగుతున్న ఆదాయంతో మెరుగైన జీవన ప్రమాణాలు మొదలైనవి. ఆధునిక శక్తికి పెరిగిన ప్రాప్యతతో పాటు ప్రైవేట్ వినియోగం పెరగడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా దేశ ఇంధన వినియోగం నిరంతరం పెరుగుతోంది. 2024లో మొత్తం 120 దేశాలలో మనదేశం 63వ స్థానంలో ఉంది. గత ఏడాది 67వ స్థానంలో ఉండేది. ఇది మునుపటి స్థానం నుండి మెరుగుదలను సూచిస్తుంది. దేశంలో మొత్తం స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంలో పునరుత్పాదక వాటా 43.12 గా ఉంది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం మన దేశంలో మొత్తం పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే 24.2 గిగావాట్లు (13.5 ) పెరిగింది. ఇది 2023 అక్టోబర్లో 178.98 గిగావాట్ల నుండి 2024 అక్టోబర్లో203.18 గిగావాట్లకు చేరుకుంది. అదనంగా అణుశక్తిని కలుపుకుంటే మొత్తం శిలాజేతర ఇంధన సామర్థం 2023 లో 186.46 గిగావాట్ల నుండి 2024 లో 211.36 గిగావాట్లకు పెరిగింది. ఇది దేశంమొత్తం స్థాపిత సామర్థ్యంలో 46.3 శాతానికి పైగా ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులలో 92.12 గిగావాట్ల సామర్థ్యంతో సౌరశక్తి అగ్రగామిగా ఉంది. 47.72 గిగావాట్ల సామర్థ్యంతో పవనశక్తి మరొక ప్రధాన సహకారి. జలవిద్యుత్ కూడా కీలకమైన మూలం. పెద్ద హైడ్రో ప్రాజెక్టులు 46.93 గిగావాట్లు, చిన్న జలవిద్యుత్ 5.07 గిగావాట్లని ఉత్పత్తి చేశాయి. బయోమాస్, బయోగ్యాస్ ఎనర్జీతో సహా బయోపవర్ పునరుత్పాదక ఇంధన మిశ్రమానికి మరో 11.32 గిగావాట్లను జోడిస్తుంది. ఈ ఏడాది నవంబర్ 13వ తేదీ నాటికి 29.98 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన



సామర్థ్యంతో రాజస్థాన్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో 29.52 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గుజరాత్ సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. తమిళనాడు 23.70 గిగావాట్లతో మూడవ స్థానంలోఉంది. 22.37 గిగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ మిశ్రమ సహకారంతో కర్ణాటక నాలుగో స్థానంలో నిలిచింది. భారతదేశపు అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ భడ్లా సోలార్ పార్క్ జోధ్‌పూర్ (రాజస్థాన్)లో 56.6 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. వ్యవసాయ వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాల నుండి విద్యుదుత్పత్తి చేయడానికి ఈ బయోఎనర్జీ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. ఈ పునరుత్పాదక వనరులు సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దేశానికి సహాయ పడుతున్నాయి. ఈ అద్భుతమైన వృద్ధి 2030 నాటికి శిలాజేతర వనరుల నుండి 500 గిగావాట్ సాధించాలనే దేశం ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక ఇంధన లక్ష్యానికి అనుగుణంగా ఉంది. తెలంగాణలో 100 మెగావాట్ల సామర్థ్యంతో 500 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, స్థూల పరిశ్రమలు, వ్యవసాయ నివాస భూముల కోసం సోలార్‌ను కూడా ప్రారంభిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ఉత్పత్తికి 3 గిగావాట్ క్లీన్ ఎనర్జీని జోడించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ క్రమంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా మారుతోంది. వచ్చే ఐదేళ్లలో కనీసం 5000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణపరంగా స్థిరమైనపద్ధతిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి యుటిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సోలార్ పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం యోచిస్తోంది. గ్లాస్గోలో జరిగిన కాప్ 26 సదస్సులో పేర్కొన్న ఐదు అంశాలను చేర్చి పారిస్ ఒప్పందం కింద దాని మెరుగైన జాతీయంగా నిర్ణయించిన విరాళాలు (ఎన్డిసి)లో వాతావరణ మార్పులను పరిష్కరించడంలో భారతదేశం యొక్క నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ఆగస్టు 2022 లో యుఎన్‌ఎఫ్సిసిసి (యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్)కు సమర్పించిన నవీకరించబడిన ఎన్డిసిలో భాగంగా భారతదేశం తన ఉద్గారాల తీవ్రతను 2030 నాటికి (2005 స్థాయిలతో పోలిస్తే) 45 తగ్గించడానికి, 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుండి సంచిత విద్యుత్ శక్తి సామర్థ్యాన్ని 50 సాధించడానికి లైఫ్ (పర్యావరణం కోసం జీవనశైలి) ద్వారా స్థిరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. 2022 నవంబరులో యుఎన్ఎఫ్సిసికి సమర్పించిన దీర్ఘకాలిక తక్కువ కార్బన్ డెవలప్మెంట్ స్ట్రాటజీ మద్దతుతో 2070 నాటికి నికరసున్నా ఉద్గారాలను చేరుకోవాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యానికి కూడా ఈ లక్ష్యాలు దోహదం చేస్తాయి. విద్యుత్ వాడకాన్ని తగ్గించుకుంటే మనం పొదుపు చేసినట్లే. దీనికి గాను గృహాలలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలి. ఎల్ఇడి బల్బులను వాడాలి. ఫ్యాన్లను అవసరం లేనప్పుడు ఆపివేయాలి. ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించాలి. వేడి నీరు కోసం సోలార్ హీటర్లను అమర్చుకోవాలి. ఇండ్లు, ఆఫీసులలో ఆధునిక వైరింగ్ చేయించుకోవాలి. వ్యవసాయంలో సోలార్ పంపులను వినియోగించాలి. సమర్థవంతమైన ఇంధన వినియోగం, శక్తి వృథాను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను అవలంబించే ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కలిగించాలి. ప్రతీ ఒక్కరూ విద్యుచ్ఛక్తిని ఆదా చేసినప్పుడు మాత్రమే భవిష్యత్ తరానికి వెలుగునిచ్చే వారవుతాం. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**







రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీమంత్రి శిద్దా రాఘవరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 నూతన సంవత్సరం మీ అందరికి శుభం జరగాలని, మీరు మీ కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, రాబోయే నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు.

## క్విస్ ఫార్మసీ అధ్యాపకు బృందం పరిశోధనకు పేటెంట్

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



క్విస్ కాలేజి ఆఫ్ ఫార్మసీ అధ్యాపక బృందం చేసిన ఒక పరిశోధనకు పేటెంట్ జారీ అయ్యింది. కెమిస్ట్రీ విభాగంలో ఫార్మసీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, డాక్టర్ స్వాతి, ఆర్ వి. ఎస్. మోనిక చేసిన ఎఫెక్టివ్ సింథసిస్ అండ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏజెంట్స్ ఆఫ్ పైరెజోలైల్ ఇండోలిన్ 3 ఒన్స్ డెరివేటివ్స్ కి పేటెంట్ జారీ అయ్యింది. నొప్పి, వాపు, జ్వరం తగ్గించేందుకు ఈ కొత్త ఆవిష్కరణ ఉపయోగపడుతుందని అధ్యాపక బృందం చెప్పింది. రానున్న రోజుల్లో ఇలాంటి ఆవిష్కరణలు మరిన్ని చేస్తామని అధ్యాపక బృందం తెలియజేసింది. పరిశోధనలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్న కాలేజి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయం ఒంగోలు నందు ఒంగోలు పట్టణ శాఖ టేబుల్ క్యాలెండర్ ను ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్ కోశాధికారి భాను. సహాధ్యక్షులు మసూద్ అలీ, పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి మోటా శ్రీను, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు రామ్మోనరావు, గోపికృష్ణ, శ్రీదేవి, యేసు రత్నం, చెంచారావ్ శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విభాగం, ఒంగోలులోని లక్ష్మీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కాలేజిలోని ఆర్యభట్ట సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి. హనుమంతరావు ప్రారంభించారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పరీక్షలు చేయించుకున్నారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ అనుశ్రీ రిపోర్టులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ హెడ్ నవనీతకృష్ణన్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పర్యవేక్షించారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎంపి మాగుంట

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం ఉదయం తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి దర్శించుకున్నారు.

## ఉపాధ్యాయులు చెంచయ్య, చిన్నాదేవిలకు ఘన సత్కారం

**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



సంతనూతలపాడు హైస్కూల్లో మంగళవారం జరిగిన పదవీ విరమణ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.చెంచయ్య, ఎన్.చిన్నాదేవిలను ఒంగోలు డిప్యూటీ డీఈఓ ఏ.చంద్రమౌలేశ్వర్,సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి, హైస్కూల్ హెచ్ఎం ఎం.ప్రమోద, పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా సత్కరించారు. విద్యారంగ అభ్యున్నతకు పదవి విరమణ అవుతున్న ఉపాధ్యాయులు చెంచయ్య, చిన్నాదేవిలు చేసిన కృషిని ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌలేశ్వర్, ఎంఈఓ వెంకారెడ్డి, హెచ్ఎం ప్రమోద తదితరులు తమ ప్రసంగాల్లో అభినందించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ అవుతున్న ఉపాధ్యాయ దంపతులను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ చంద్రశేఖర్, రిటైర్డ్ హెచ్ఎంలు రామారావు, బాలాజీ, ఆలూరు హైస్కూల్ హెచ్ఎం కేసీహెచ్వీ సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ల చెరువు ధనలక్ష్మి, విద్యాకమిటీ మెంబర్ పావులూరి నారాయణస్వామి చౌదరి, హెచ్ఎం రామాంజనేయులు, ఒంగోలు వీఎన్జీ పాఠశాల కరస్పాండెంట్ కే.మాధవరావు, పీడీలు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికారాణి, స్టాఫ్ సెక్రటరీ వి.మాధవిలత, మండల టీఎన్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, ఎన్.ఝాన్సీ, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పదవీ విరమణ అవుతున్న చెంచయ్య, చిన్నాదేవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జిల్లా, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ 2025 నూతన కొత్త సంవత్సరంలో పాడి పంటలతో వ్యాపారాభివృద్ధిలో ప్రజలందరూ సుఖసంతోషాలతో దేవుని ఆశీస్సులతో జీవించాలని ఆకాంక్షించారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్ గఫార్

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రజల నుండి ప్రేమాభిమానాలు, మన్ననలు పొందాలని అందులకు దేవుడు వారికి అన్ని విధాల అవకాశాలు కల్పించేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ రెహమాన్, మాజీ కౌన్సిలర్ బుల్లా బాలబాబు ఉన్నారు.

# పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

*- పింఛన్ల పంపిణీ సభలో మంత్రి స్వామి*

**పొన్నలూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**




పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మాత్యులు శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు మండలంలోని సుంకిరెడ్డిపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా రూ.4వేలు రూపాయలకు వృద్ధాప్య పింఛన్ పెంచడం జరిగిందని అన్నారు. వలస కూలీల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని మూడు నెలలకు ఒకసారి అయినా పింఛన్ తీసుకునే ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి స్వామి తెలిపారు. వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయిన వెంటనే అదే నెలలో భార్యకు పింఛన్ అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పరిశీలకులు అడకా స్వాములు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, కొండపి నియోజకవర్గం జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, పొన్నలూరు మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, చెరుకూరు, పొన్నలూరు నీటి సంఘం అధ్యక్షులు నల్లూరి తిరుపతినాయుడు, మండవ ప్రసాద్, తెలుగుదేశం సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, తెలుగు యువత నాయకులు అనుములు సుధాకర్, పల్లపోతు రమేష్, మండవ మురళి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త వేడుక... సంబరాల వేదిక






**ఒంగోలు, ప్రభాతవార్త**

2024కు వీడ్కోలు పలికి 2025కి స్వాగతం పలికేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు సన్నద్ధమవుతున్నారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి వినూత్నంగా నిర్వహించుకునే ఏర్పాట్లు చేశారు. 2024కు వీడ్కోలు పలికి 2025కి స్వాగతం పలికేందుకు జిల్లా ప్రజలు ఉరూతలూగుతున్నారు. అర్ధరాత్రి నుంచే ఆర్భాటాలు, హంగులు, విసెష్‌లు చెప్పుకోవడం చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు, అపార్టుమెంట్ వాసులు, కాలనీ వాసులు, రాజకీయ వాసులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బేకరి నిర్వాహకులు మిఠాయి, రకరకాల కేక్‌లు సిద్ధం చేశారు. అన్ని ప్రధాన కూడలిలో కేక్‌ల విక్రయానికి ప్రత్యేకమైన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి అమ్ముతున్నారు. వినియోగదారులను ఆకర్షించేందుకు రాయితీలు, కానుకలు ఇస్తున్నారు. హోటళ్లు, లాడ్జీల్లో మందుబాబులు విందులు చేసుకునేందుకు నిన్నటి నుంచే ఏర్పాటు చేసుకుని మంగళవారం అర్ధరాత్రి వరకు విందులు చేసుకున్నారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి వేళ ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో నృత్యం, సంగీత విభావరితో కూడిన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు ప్రభుత్వ శాఖల అనుమతులు పొంది అన్ని ఏర్పాట్లు చేసుకుని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి టిక్కెట్‌లు, పాస్‌లు విక్రయిస్తున్నారు. కొత్తకొత్త అపార్టుమెంట్‌లు కట్టే వాళ్లు ఈవెంట్ కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు. వారికి టిక్కెట్లు, పాస్‌లు విక్రయించారు. ఆహారం, ఇతర శీతలపానియాలు, కేక్‌లు అన్నింటికి కలిపి ఒక టిక్కెట్ ధర రూ.500లనుంచి రూ.1500ల వరకు నిర్ణయించారు. పోలీసు అధికారులు మాత్రం అర్ధరాత్రి 1గంటల వరకే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి కొందరు తెల్లవారుజాము దాక ఫ్రోగ్రామ్‌లు చేశారు. మంగళవారం అర్ధరాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. మద్యం తాగి వీరంగం సృష్టించడం, బైక్ సైలెన్సర్లు తీసి తీవ్ర శబ్దాలు చేయడం, షికార్లు కొట్టడం అత్యూత్సాహం ప్రదర్శించడం వంటివి ఏటా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీఎస్పీలు తమతమ సబ్ డివిజన్ పరిధిలో హెచ్చరికలు జారీ చేశారు. మద్యం తాగి పట్టుబడితే రూ.10వేలు జరిమాన, ఆరు నెలలు జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుందని చెప్పారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో కొంత మేరకు సైలన్సర్ల శబ్దం తగ్గుముఖం పట్టింది. అతి వేగంతో నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలిగించిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం కలిగించేలా చేస్తే ఊరుకోమని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి:మంత్రి గొట్టిపాటి

**బల్లికురవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని ప్రజలంతా ఆనందంగా సుఖసంతోషాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేసించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనే నవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్దే ప్రధాన ఎజెండాలుగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. 2025 నూతన సంవత్సరం వేడుకలు ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

## ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలుటౌన్,ప్రభాతవార్త**



ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 5వ డివిజన్ గోపాల్ నగర్ నందు పర్యటించిన జనార్ధన్ స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మీడియాతో మాట్లాడుతూ నూతన సంవత్సర కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, డివిజన్ నాయకులు, లబ్ధిదారులు పాలొన్నారు.

## 29వ డివిజన్ ఫించన్ పంపిణీలో పాల్గొన్న అధ్యక్షులు పెద్దిశెట్టి




ఒంగోలు నగరంలోని 29వ డివిజన్‌లో సచివాలయసిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు అధ్యక్షులు పెద్దిశెట్టి వరలక్ష్మి,చంద్రలు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దిశెట్టి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలల కాలంలో క్రమం తప్పకుండా పెన్షన్లను పంపిణీ చేస్తున్న మాట పైన ని బడే ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళ వల్లె చూస్తూ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారన్నారు.

## కూటమి పాలనపై రాబిన్ శర్మ షాకింగ్ రిపోర్ట్..! ప్రజలు అసంతృప్తిగా ఉన్నారా..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తి కానుంది. భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి పాలనపైన ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది. ఇదే అంశంపైన ఎన్నికల్లో టీడీపీ కోసం పని చేసిన రాబిన్ శర్మ టీం ఇప్పుడు గ్రౌండ్ రిపోర్ట్స్‌తో సిద్దమైంది. ప్రభుత్వానికి అలర్ట్స్ ఇచ్చింది. ఇదే సమయంలో ప్రభుత్వంలోనూ రాబిన్ శర్మ సేవలు వినియోగించుకోవాలని చంద్రబాబు నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలనలో కొత్త ఆలోచనలకు శ్రీకారం చుడుతున్నారు. ఇందు కోసం రాజకీయ వ్యూహకర్త రాబిన్ శర్మ టీం సేవలను కొనసాగించాలని డిసైడ్ అయ్యారు. దీని కోసం చీఫ్ మినిస్టర్ ఫెలోస్ అనే పేరుతో యువ టీంను ఏర్పాటు చేస్తున్నారు. ఈ టీం క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవడం.. లోటు పాట్ల గురించి నేరుగా ముఖ్యమంత్రికి నివేదిక ఇవ్వనుంది. కొన్ని రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు ఇప్పటికే ఇటువంటి బృందాలు కొనసాగుతున్నాయి. దీని కోసం 25 మందితో టీం ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు- పథకాల అమలు విషయంలో రాబిన్ శర్మ కూటమి ప్రభుత్వానికి సహాయకారిగా పని చేయనుంది. ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం ఎలా ఉందో ఎప్పటికప్పుడు తెలుసుకొని సూచనలు, సలహాలు ఇవ్వడానికి కొత్తగా ఒక టీం పని చేయనుంది. రాబిన్ టీంలో కీలక సభ్యుడు శంతన్ స్థానంలో నియమితుడైన అనంత్ తివారి నేతృత్వంలో ఈ కొత్త బృందం ప్రభుత్వానికి సహాయకారిగా పని చేయనుంది. దీనిని పార్టీ తరుపున ఏర్పాటు చేస్తున్నటున తెలుస్తోంది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని మంత్రులందరి వద్ద నియమించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు ఇప్పటికే పలు మార్గాల ద్వారా సమాచారం సేకరిస్తున్నారు. ప్రభుత్వంలోని మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు ఎలా పని చేస్తున్నారనేది తెలుసుకుంటున్నారు. ఇప్పుడు ఏడు నెలల పాలన దాదాపు పూర్తి కానుండటంతో ప్రజల్లో ఉన్న అభిప్రాయం తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో అనూహ్య విజయానికి సహకరించిన రాబిన్ శర్మ టీంను ఇప్పుడు తిరిగి రంగంలోకి దించారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పబ్లిక్ మూడ్ పైన ఈ టీం నివేదిక ఇచ్చిందని తెలుస్తోంది. కొన్ని అలర్ట్స్ ఇచ్చింది. దీంతో, వీరి సేవలను కొనసాగించాలని చంద్రబాబు నిర్ణయించారు.

## చలపతిరావు సేవలను కొనియాడిన ఎంపీడీఓ జనార్ధన్

**ముండ్లమూరు, ప్రభాతవార్త**



మండలంలోని వేముల గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎం.చలపతి రావు సేవలు మరువలేనివని ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ అన్నారు. ఈ సందర్భంగా మంగళశారం ఎంపీడీఓ కార్యాలయంలో చలపతిరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేస్తూ ఉద్యోగం ఒకబాధ్యతగా నెరవేరుస్తూ మంచి సేవలు అందించిన చలపతి రావుని కొనియాడారు. ఈ సందర్భంగా చలపతిరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు స్థావరంపై పోలీసులు దాడి - ఎస్సై నాగరాజు

**ముండ్లమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని సింగన్నపాలెం గ్రామంలో మంగళవారం కోడి పందాలు నిర్వహిస్తున్న శిబిరంపై ఎస్సై వై.నాగరాజు పోలీసులు సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో కోడి పందెం రాయుళ్లని ఇద్దరిని, మూడు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే అట్టివారిపై ప్రభుత్వ పరంగా కఠిన మైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణంలో వార్త పత్రికల పాత్ర ఎంతో కీలకం

### - సంతమాగులూరు తహాశీల్దార్ రవిబాబు

### - వార్త 2025 కేలండర్‌ను ఆవిష్కరించిన ప్రముఖులు



**అద్దంకి రూరల్ డిసెంబరు 31,ప్రభాతవార్త**
సమసమాజ నిర్మాణంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమైందని సంతమాగులూరు తాహాశీల్దార్ కె.రవిబాబు అన్నారు. జాతీయ తెలుగు దినపత్రిక ఖవార్తగ 2025 నూతన క్యాలెండర్‌ను మంగళవారం సంతమాగులూరు మండలంలో తహశీల్దార్ కె.రవిబాబు కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ప్రముఖులు వారివారి సంస్థల వద్ద ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా తహశీల్దార్ కె.రవిబాబు మాట్లాడుతూ పేదల పక్షాన ,సమాజ హితం కోరి సేవాదృక్పదంతో చేసేదే పాత్రికేయ వృత్తి అన్నారు. సమ సమాజ నిర్మణంలో పత్రికల,పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. మారుతున్న సమాజంలో విలువలతో కూడిన పత్రికా కదనాలు ప్రచురించి పత్రికలు ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. అందులో వార్త దినపత్రిక కథనాలు వాస్తవాలకు ప్రతి బింబంలా ఉటుంటున్నాయని పేర్కొన్నారు. తాహాశీల్దార్ కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణలో తాహాశీల్దార్ రవిబాబు, డిప్యూటీ తాహాశీల్దార్ రాఘవరావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మనబాల భారతి ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో

సంతమాగులూరు మండలం పుట్టవారిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని మన బాలభారతి ఇంగ్లీషుమీడియం హైస్కూలు అకడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు( మిన్నెకల్లు ఎస్సై) నిర్వహణ కమిటి సభ్యులు దుగ్గెంపూడి పవన్‌కుమార్ మరియు పాఠశాల బోదనా సిబ్బంది వార్త 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

### ఏల్చూరు మణి హస్పిటల్‌లో...

వార్త దినపత్రిక నూతన సంవ్సతర 2025 క్యాలెండర్‌ను ఏల్చూరు గ్రామంలోని డాక్టర్ మణి హస్పిటల్ నందు డాక్టర్ నాగమణి, దేవగిరి వెంకట పణీంద్రారెడ్డి స్థానికులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం సమాజంలో జరుగుతున్న మోసాలకు వేదికలు గా మారుతున్న తరుణంలో వాటిని అరికట్టేందుకు ప్రజలకు నయ వంచకులగురించి అవగాహన కల్పించేందుకు పత్రికలు ఎంతగానో దోహద పడుతున్నాయన్నారు. వాస్తవాలను వక్రీకరణలేకుండా , పార్టీల వివక్షతకు తావులేకుండా వార్తా కథనాలు ప్రచురించే వార్త దినపత్రిక మరింత అభివృద్ధి పదంలో పయనించాలని వారు ఆకాంక్షించారు.

### అద్దంకి తెలుగు యువత నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి రూరల్ డిసెంబరు 31 ,ప్రభాతవార్త**
అద్దంకి తెలుగు యువత నూతన సంవత్సర క్యాలేండర్‌ను మంగళవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో అద్దంకి పట్టణ తెలుగు యువత కీలక నేతలు పాల్గొన్నారు.

### తిమ్మాయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు

### స్టడీ మెటీరియల్‌ను అందిచిన బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బాఆరెడ్డి చారిటబుల్ ట్రస్ట్

### - బీవీ .కృష్ణారెడ్డికి ఘన సత్కారం



**అద్దంకి రూరల్ డిసెంబరు 31 ,ప్రభాతవార్త**
అద్దంకి మండలం తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అద్దంకి వైసీపీ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త సౌజన్యంతో మంగళవారం నాడు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు ఎంతో ఉపయుక్తమైన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చిన అద్దంకి పట్టంలోని ప్రముఖ వ్యాపార వేత్త బీవీ .కృష్ణారెడ్డిని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

### అద్దంకి నియోజకవర్గ ప్రజలకు వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అద్దంకి రూరల్ డిసెంబరు 31 ,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ ప్రజలకు వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరు సుఖ శాంతులు ఆష్ట ఆరోగ్యవంతులుగా వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

### నేడు అద్దంకిలో పానెం చిన్న హనిమిరెడ్డి


అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడిడ నూతన సంవత్సరం సందర్భంగా అద్దంకి పార్టీ కార్యాలంలో నియోజకవర్గంలోని పార్టీ క్యాదర్‌కు అందుబాటులో ఉంటారని కార్యలయం తెలిపింది. పార్టీ నియోజక వర్గ కార్యాలయంలో జరుగు నూతన సంవత్సర వేడుకల్లో నియోజకవర్గంలోని పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేవారు.

## సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేసి బీఎన్ విజయ్‌కుమార్



**మద్దిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగాఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ పెంచి పంపిణీ కాలానికి ముందే లబ్దిదారులకు అందచేస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి పెన్షన్ దారులకు రూ.4వేలను సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ అందజేశారు. దొడ్డవరప్పాడు ఎస్సీ కాలనీలోని గత 17 రోజుల క్రిందట మృతి చెందినటువంటి బిళ్లా కోటేశ్వరరావు అతని భార్య అయినటువంటి వెంకాయమ్మకు వితంతు పెన్షన్ కింద రూ.4వేలను మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో పెన్షన్ పొందాలంటే కొన్ని నెలల పాటు వాలంటీర్స్ సచివాలయాలకు తిరిగే పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అప్లై చేసినటువంటి కొన్ని రోజులకే పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి.జ్యోతి, తహాశీల్దార్ ఎం.సుజన్ కుమార్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి, ఉప సర్పంచ్ ముళ్లూరి మురళి, ప్రధానకార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పాటిబండ్ల అజయ్‌బాబు, తెలుగు యువత చుండూరి రఘురాం, క్లష్టర్ ఇన్‌ఛార్జ్ దైవబత్తిన ప్రసాదరావు, మండవ గోపిచంద్, చింతల శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు పాటిబండ్ల అంజమ్మ, పాటిబండ్ల శ్రీనివాసరావు, ముళ్ళూరి పవన్, కొత్తిమీర సువార్తమ్మ, బొమ్మల శ్రీనివాసరావు, గోరంట్ల వెంకటరావు, నూతక్కి శ్రీనివాసరావు, రాయపాటి పవన్ కుమార్, వరపల శ్రీధర్‌బాబు, బొమ్మినేని శ్రీధర్‌బాబు, చుండూరు సుధాకర్, మక్కెన పవన్ కుమార్, రెబ్బవరపు ప్రభాకర్, సుద్దపల్లి అనిల్, సుద్దపల్లి నరసింహ, ముళ్ళూరి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**మార్టూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మార్టూరు మండల విద్యాశాఖాధికారి ఎం.వస్రం నాయక్ అన్నారు. మంగళవారం కోలలపూడి హైస్కూల్ నందు రిటైర్డ్ హెడ్ మాస్టర్ స్వర్గీయ మోరపాకుల వెంకటస్వామి, రమేష్ చక్రవర్తి వర్ధంతి సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బాల కృష్ణ అధ్యక్షత వహించారు. ఒక ప్రణాళిక బద్ధంగా చదువుకొని గమ్యం చేరే వరకు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. ఈ స్టడీ మెటీరియల్ ఆధారంగా చదివి గత సంవత్సరం నూరుశాతం ఉత్తీర్ణత, ముగ్గురు ట్రిబుల్ ఐటీ సీటు సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు వారి నాన్న పేరుతో స్టడీ మెటీరియల్ అందిస్తున్న సర్పంచ్ సతీష్‌కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా 43మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, గ్రామ పెద్దలు కండిమల్ల రామకోటేశ్వరరావు, రంగబాబు, ఉపాధ్యాయులు రామకోటేశ్వరరావు, రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో కంతులు వెల్లివిరియాలని అన్నారు. ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు తాను దూరంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం రోజున ఎవరు కూడా తనను కలిసేందుకు క్యాంపు కార్యాలయానికి రావద్దని సూచించారు. చంద్రన్న పాలనలో స్వర్ణాంధ్ర ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఇక నుంచి తనను కలిసేందుకు ఎవ్వరు వచ్చినా కేక్‌లు, బొకేలు, శాలువాలు, దండలు తీసుకురావద్దన్నారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాటించాలన్నారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలు మూడు పర్యాయాలు ఎంతో ప్రేమాభిమానాలతో ప్రజా ప్రతినిధిగా నాకు అవకాశం కల్పించారన్నారు. వారి రుణం తీర్చుకునేందుకు ఐదు సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. కొత్త ఏడాదిలో ఒక ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించేలా కృషి చేస్తానన్నారు. అర్హులందరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తానని, కొత్త ఏడాదిలో కొంగొత్త ఆలోచనలతో ప్రజల జీవన ప్రమాణాలు, మెరుగైన వసతుల కల్పనకు పాటుపడతానన్నారు.

## పంట నమోదు చేయించుకుంటేనే నష్టపరిహారం

### - వ్యవసాయ శాఖాధికారి అబ్దుల్ రఫిక్



**రాచర్ల, డిసెంబర్ 31,ప్రభాతవార్త**
రైతులు తాము సాగుచేసే పంటను అధికారికంగా నమోదు చేయించుకుంటేనే పంటకు నష్టం జరిగితే పరిహారం లభిస్తుందని మండల వ్యవసాయ శాఖాధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని ఎడవల్లి, సత్యవోలు గ్రామాల్లో మంగళవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో సాగులో ఉన్న పప్పుశనగ, కంది, తదితర పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన గ్రామంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంటల సాగు మరియు సాగులో జరిగే లాభనష్ట పరిస్థితులను రైతులకు వివరించారు. ప్రస్తుతం కంది పంటకు 13.0.45 కేజీ ఒక ఎకరానికి పిచికారి చేయాలని అన్నారు. పప్పుశనగ పంటలు తేమ ఎక్కువగా ఉన్నందున పూత ఆలస్యమైందని పూత రావడానికి ప్లాను ఫిక్స్ నాలుగు లీటర్ నీటికి ఒక ఎంఎల్ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పంటల సాగులో రైతులు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా పంటలకు ఏదైనా నష్టం జరిగితే నష్టపరిహారం పొందాలంటే తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు అందించే పథకాలను కూడా అర్హతగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సబ్సిడీపై వివిధ వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం అందిస్తోందని రైతువాటా చెల్లించి అర్హతగల రైతులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు వి రమేష్, కె శివయోగానందిని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీలో పాల్గొన్న ఎంపిడిఓ శ్రీనివాసులు



**మార్కాపురం రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
మండలంలోని గజ్జలకొండ గ్రామంలో మంగళవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో మార్కాపురం మండలపరిషత్ అభివృద్ధి అధికారి భోగాని శ్రీనివాసులు పాల్గొని పింఛన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సామాజిక భద్రతా పెన్షన్ అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెలారీ పెన్షన్ మంజూరు చేయడం ద్వారా సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు, లింగమార్పిడి వ్యక్తుల సంక్షేమం, అభివృద్ధికోసం ప్రారంభించిన అద్భుత పథకం అని కొనియాడారు. ఒకటోతేదీ సెలవుదినం కావడంతో ముందురోజు పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. గజ్జలకొండ, రాయవరం గ్రామాలలో పంపిణీ సుమారు 97శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. పెన్షన్‌దారులు ఉదయాన్నే ఎంపిడిఓ స్వయంగా తలుపుతట్టి పెన్షన్ ఇవ్వటం ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ,సచివాలయం అధికారులు పాల్గొన్నారు.


## చింతకుంటలో రెవెన్యూ సదస్సు

### - ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూమి స్వాధీనం



**మార్కాపురం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**
మండలంలోని చంతకుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌లో భాగంగా మంగళవారం తహశిల్దార్ చిరంజీవి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ ప్రజలు దీర్ఘకాలీకంగా ఉన్న పలు భూ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలు దాఖలు చేసుకున్నారు. చింతకుంట గ్రామానికి చెందిన ముంగమూరి యల్లయ్య మరికొందరు చింతకుంట గ్రామంలోని సర్వే నెం 218/1లో ఉన్న మొత్తం 3ఎకరాల 15సెంట్ల భూమిని ఆర్ఎస్‌పిఆర్‌ఏ 202412311264తో ఫిరానయదు చేశారు. శ్మశాన వాటిక పోరంబోకు భూమిని రెడ్డిపోగు సుగుణమ్మ ఆక్రమించిందని ఆక్రమణలను తొలగించాలని కోరారు. ఫిర్యాదు అందిన వెంటనే మార్కాపురం తహశిల్దార్, మార్కాపురం మండల సర్వేయర్‌తోపాటు రెండు గ్రామాల సర్వేయర్లు సర్వే నెం 218/1లోని భూమిని సర్వేచేసి 3ఎకరాల 15సెంట్ల మేరకు భూమి ఉనట్లు వెల్లడించారు. స్మశాన వాటిక పోరంబోకు భూమి రెడ్డిపోగు సుగణమ్మ భర్త నాగభూషణం అక్రమంగా ఆక్రమించారు. మరియు దాని విలువ రూ.30లక్షలు ఉంటుందని తెలిపారు. వెంటనే స్మశాన వాటిక పోరంబోకు భూమి సరిహద్దులను గుర్తించి సరిహద్దుల చుట్టూ కందకం కొట్టి ప్రభుత్వానికి అనుకూలంగా స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు అది ప్రభుత్వ నియంత్రణలో ఉంది దీని ప్రకారం చింతకుంట గ్రామానికి చెందిన ముంగమూరి యల్లయ్య మరియు ఇతరులు దాఖలు చేసిన ఫిర్యాదును ప్రభుత్వానికి ప్రయోజనం చేకూర్చడానికి సానుకూలంగా పరిష్కరింపబడింది. అలాగే చింతకఉంట గ్రామానికి చెందిన మాకం అబ్రహం, ఇంతరులు ఆర్ఎస్‌పిఆర్‌ఏ 202412311900నెంబరుతో పిర్యాదు చేయగా మొత్తం 2ఎకరాల 98సెంట్లు భూమి ఉందని తెలిపారు. చింతకుంట గ్రామంలోని నెం 71చెరువు పోరంబోకును బుంగమూరి బాదరయ్య తండ్రి చిన్న చెన్నయ్య అక్రమంగా ఆక్రమించారని ఆక్రమణలను తొలగించాలని కోరారు. ఫిర్యాదు అందిన వెంటనే సర్వే నెం 71లోని భూమిని సర్వే నిర్వహించి 2ఎకరాల 98సెంట్ల భూమి చెరువులో ఉన్నట్లు వెల్లడించారు. ప్లాంటేషన్ మరియు దాని విలువ రూ.45.00లక్షలు. వెంటనే చెరువు పోరంబోకు సరిహద్దులను గుర్తించి సరిహద్దుల చుట్టూ కందకం కొట్టి ప్రభుత్వానికి అనుకూలంగా స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు అది ప్రభుత్వ నియంత్రణలో ఉంది.

## కిశోర బాలికల అభ్యున్నతకు ఐసీడీఎస్ విశిష్ట కృషి



**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టులోని సంతనూతలపాడు 1,2 సచివాలయాల పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోర వికాసం కార్యక్రమాన్ని ఎస్ఎన్‌పాడు సెక్టార్ సూపర్‌వైజర్ పి.నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మాట్లాడుతూ కిశోర బాలికల యొక్క అభ్యున్నతి కోసం ఐసీడీఎస్ ఎంతో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా 11 నుండి 18 సంవత్సరాల వయసులోని ఆడ పిల్లలు చదువుకోవడం ఒక వేళ చదువుకోలేకోతే వారికి ఆసక్తి గల వృత్తులలో నైపుణ్యం సాధించుకోవడానికి ఐసీడీఎస్ అనేక రకాల వృత్తి కోర్సులను చేతివృత్తులకు సంబంధించిన పనులను నేర్పించడం ద్వారా కిశోర బాలికల యొక్క అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఐటీసీ ప్రధమ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ వెంకటరావు మాట్లాడుతూ 11 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎవరు కూడా బడి మానేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సమాజానిదేనని పేర్కొన్నారు. అలా బడి బయట పిల్లల్ని గుర్తించి వారిని చదువులో అలాగే వారికి ఆసక్తి గల వృత్తులకు ట్రైనింగ్‌లు అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ఈ వయసులోని బాలికలను బాల కార్మికులుగా చేయకుండా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై కలదన్నారు. అనంతరం కిశోర బాలికలు, తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి సూపర్‌వైజర్ పి.నాగలక్ష్మి, ఐటీసీ ప్రధమ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్.వెంకటరావు, ఎఫ్ఎల్ఎన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎన్‌పాడు 1అండ్2 సచివాలయం పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

### వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**మద్దిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
మద్దిపాడు ఎస్సీ వసతి గృహం విద్యార్థులకు మద్దిపాడు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ మోహన్ ఆధ్వర్యంలో సోమవారం 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ వసతి గృహం విద్యార్థులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుందన్నారు. ప్రతి విద్యార్థిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, హెల్త్ అసిస్టెంట్ దరియా, సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సింగరకొండ ప్రసన్నాంజనేయ ఆలయంలో

### ప్రత్యేక్య పూజలు చేసిన గుంటూరు ఆర్డీఓ కమ్మ శ్రీనివాసరావు కుటుంబం



**అద్దంకి రూరల్ డిసెంబరు 31 ,ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అద్దంకి కి సుపరిచుతుడైన గుంటూరు రెవెన్యూడివిజనల్ అధికారి కమ్మ శ్రీనివాసరావు కుటుంభ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో అధికారులుకు ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు.

### గాయపడిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన స్పందన విద్యాసంస్థ



**రాచర్ల, డిసెంబర్ 31 ,ప్రభాతవార్త**
గతనెల 11వ తేదీ రాచర్ల బొమ్మలసత్రం వద్ద రోడ్డుప్రమాదంలో గాయపడిన స్పందన పాఠశాల విద్యార్థి యోగేంద్రకు ఆ పాఠశాల యాజమాన్యం , సిబ్బంది, విద్యార్థుల సహకారంతో రూ.61వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం విద్యార్థి తల్లిదండ్రులకు స్థానిక పాఠశాలలో అందజేశారు. పాఠశాల ఛైర్మన్ పేర్ల పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి చికిత్స పొందుతున్నాడని, ఆ విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి తాము, తమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సంయుక్తంగా కొంత సొమ్ము ప్రోగు చేసి ఆ విద్యార్థి కుటుంబానికి అందించి మానవతా దృక్పధంతో తోడ్పాటునందించాలని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పాఠాల సిబ్బంది, విద్యార్థులు తమ నిర్ణయానికి సంపూర్ణ సహకారం అందించారని ఈ సందర్భంగా వారికి పాఠశాల తరపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థి త్వరగా కోలుకోవాలని మంచి ఆరోగ్యంతో మరలా పాఠశాలలో ప్రవేశించాలని భగవంతుడు విద్యార్థికి మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థికి తాము తమ వంతు సహకారం అందిస్తామని అధైర్య పడాల్సిన పనిలేదని తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ సస్మితారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే ఏ విద్యార్థికి ఎలాంటి సమస్య ఏర్పడినా తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. తమ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల మంచి నిర్ణయం తమకెంతో ఆనందం కలిగించిందన్నారు. స్పందన పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తమకు ఆర్థిక సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందని వారందరికీ తమ కుటుంబం హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని, విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మండల ప్రజలకు, పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు

### - ఎస్సై పి.అనీల్ కుమార్



**పెద్దారవీడు, డిసెంబర్ 31 ,ప్రభాతవార్త**
మండలంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుముతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంగళవారం పెద్దారవీడు ఎస్సై పి అనీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ బాధ్యతా యుతంగా బంధుమిత్రులతో కలిసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, మండల ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎస్సై ఆకాంక్షిస్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర సంబరాల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొనుటకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో బహిరంగ ప్రదేశాలు, రోడ్డు కూడళ్ళలో గుమిగూడటం, బహిరంగంగా పార్టీలు, పెద్దపెద్ద ధ్వనులతో లౌడ్ స్పీకర్లు, డీజేలు పెట్టి ప్రజాశాంతికి, ప్రజాక్రమానికి భంగం కలిగించరాదన్నారు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు, మరియు ఇతర సున్నితమైన ప్రాంతాల్లో పెద్దపెద్ద లౌడ్ స్పీకర్లు పెట్టరాదని తెలిపారు. ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబాదలతో ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బైక్, కార్ రేసింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంబరాల పేరుతో రౌడీయిజం చేసినా, దురుసుగా ప్రవర్తించినా, బహిరంగ ప్రదేశాల్లో జన నివాస/సంచార ప్రదేశాల్లో మద్యం సేవించినా మద్యం మత్తులో డ్రైవ్ చేసినా, ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టించేఆలా వాహనాలు నడిపినా ఉపేక్షించేది లేదన్నారు. వైన్ షాపులు, బార్లు, రెసారెంట్లు, దాబాలు, మరియు ఇతర అవుట్‌లైట్లు, వ్యాపార సముదాయాలను నిర్దేశిత సమయాల్లో మూసివేయాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మరొకసారి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ఎన్‌టిర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్‌బాబు



**య ర్రగొండపాలెం,డిసెంబర్31,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం నియోజకవర్గంలో మంగళ వారం ఎన్‌టిర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరైనారు. పట్టణంలోని ఇజ్రాయల్‌పేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎరిక్షన్‌బాబు పాల్గొని పింఛన్‌పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందే కూటమి ప్రభుత్వం చంద్రబాబు గారి నాయకత్వంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌ల్లు పంపిణి చేశామని ఆయన అన్నారు.గ్రామాల్లో ఉదయం 5గంటలనుండి సచివాలయ సిబ్బంది పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.య ర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉదయం10గంటలకే 90శాతం పించన్లు పంపిణి చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యంపిడివో శ్రీనివాసరావు,తెలుగుశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకుపాలెం మాజీ సర్పంచ్ మృతి

### - నివాళులర్పించిన వైసీపీ నేతలు



**పొన్నలూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
వెంకుపాలెం మాజీ సర్పంచ్, సంగమేశ్వర దేవస్థానం కాకతీయ అన్నదానం కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, విద్యాదాత ముండ్లమూరి వెంకటేశ్వర్లు సోమవారం నాడు అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటేశ్వర్లు మృతదేహానికి మంగళవారం నాడు కొండపి నియోజనకవర్గం వైసీపీ మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మండల వైసీపీ మాజీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు కూరపాటి లక్ష్మీనారాయణరెడ్డి, కాటా మాధవరావు, మెండా శ్రీరాములు, కడియాల రమణయ్య, నల్లూరి తిరుమలరావు, మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.




### మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



**హనుమంతునిపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా కనిగిరి, మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో యుఎస్‌పీ లెవెన్ హంటర్స్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మండలంలోని ఉమ్మనపల్లి గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి కనిగిరి టీమ్, రెండో బహుమతి ఉసుళ్ళపల్లి టీమ్ దక్కించుకున్నారు. కనిగిరి ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఆదేశానుసారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.20,116లు, రెండో బహుమతి 15,116 ఆయన చేతుల మీదుగా అందజేశారు. మొదటి దాతగా ఉమ్మనపల్లి టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య, రెండో దాతగా పులేం బాలయ్యలు వ్యవహరించారు. వీరికి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులేం పాపయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,ముక్కు శ్రీనివాసరెడ్డి, సలీకినీడి రాజేష్, యలనాటి బలరాం పాల్గొన్నారు.

## కారు దగ్ధం



**జరుగుమల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**
చింతలపాలెం నుంచి టంగుటూరు వైపు జరుగుమల్లి నారు దిబ్బలు సమీపాన ఓ కారు దగ్ధమైంది. జరుగుమల్లి పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం జరుగుమల్లి మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన ఇత్తడి వెంకటరావు, టాటా ఇండిగో సీ ఎస్ ఏపీ 25 ఎల్4545 నెంబరు గల కారులో తమ బంధువులను తీసుకొని వెళ్తూ అకస్మాత్తుగా కారులో మంటలు రావడంతో అప్రమత్తమైన వాహనదారులు పక్కకు ఆపి దిగారు. సమాచారం అందుకున్న టంగుటూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కారులో నలుగురు ఉన్నట్లు ఎవరికి ఎలాంటి ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడటంతో వారి బంధువులు ఊపిరి పీల్చుకున్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీడీఓ

**బల్లికురవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



నూతన ఏడాదిలో ప్రారంభం నుండి పెన్షన్ లబ్దిదారులంతా ఆనందంతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించాలనే తలంపుతో, అమరావతి సృష్టికర్త, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆశయంలో భాగంగా 31వ తేదీన పెన్షన్‌లు పంపిణీ చేశారు. మంగళవారం వేకువజామునుండే గ్రామ సచివాలయ సిబ్బంది పెన్షన్ దారుల ముంగిట తలుపు తట్టారు. ఎంపీడీఓ కుసుమకుమారి మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కోడి కూసే వేళలో పెన్షన్ చేత పట్టుకున్న అవ్వాతాతల మోములో నూతన ఆందం వెల్లివిరిసింది. వీరి ముఖంలోని ఆనందం నూతన సంవత్సరమంతా ఇదే విధంగా కొనసాగాలని కోరుకుందాం.

## ఉపాధ్యాయులు చెంచయ్య, చిన్నాదేవిలకు ఘన సత్కారం

**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



సంతనూతలపాడు హైస్కూల్లో మంగళవారం జరిగిన పదవీ విరమణ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.చెంచయ్య, ఎన్.చిన్నాదేవిలను ఒంగోలు డిప్యూటీ డీఈఓ ఏ.చంద్రమౌలేశ్వర్, సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి, హైస్కూల్ హెచ్ఎం ఎం.ప్రమోద, పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు ఘనంగా సత్కరించారు. విద్యారంగ అభ్యున్నతకు పదవి విరమణ అవుతున్న ఉపాధ్యాయులు చెంచయ్య, చిన్నాదేవిలు చేసిన కృషిని ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌలేశ్వర్, ఎంఈఓ వెంకారెడ్డి, హెచ్ఎం ప్రమోద తదితరులు తమ ప్రసంగాల్లో అభినందించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ అవుతున్న ఉపాధ్యాయ దంపతులను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ చంద్రశేఖర్, రిటైర్డ్ హెచ్ఎంలు రామారావు, బాలాజీ, ఆలూరు హైస్కూల్ హెచ్ఎం కేసీహెచ్‌వీ సుబ్బారావు, విద్యా కమిటీ ఛైర్మన్ ఆళ్ల చెరువు ధనలక్ష్మీ, విద్యాకమిటీ మెంబర్ పావులూరి నారాయణస్వామి చౌదరి, హెచ్ఎం రామాంజనేయులు, ఒంగోలు వీఎస్జీ పాఠశాల కరస్పాండెంట్ కే.మాధవరావు, పీడీలు శ్రీనివాస్‌రెడ్డి, మల్లికారాణి, స్టాఫ్ సెక్రటరీ వి.మాధవిలత, మండల టీఎస్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, ఎన్.ఝాన్సీ, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, పదవీ విరమణ అవుతున్న చెంచయ్య, చిన్నాదేవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఘనంగా సైన్స్ ఫెయిడ్ వేడుకలు

**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



హైస్కూల్లో మంగళవారం మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ వేడుకలు ఘనంగా జరిగింది. మండలంలోని వివిధ హైస్కూల్స్ నుండి విద్యార్థి విద్యార్థినులు పాల్గొని అనేక సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి పాల్గొన్న అతిధులకు వివరించాఉ. ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చూపరులకు ఆసక్తి, సంతోషాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో సేవ సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, ఎన్నారై, జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థి పాతూరి సంపత్ హాజరై ఈ సైన్స్ ఎగ్జిబిషన్ తిలకించి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌కి కావాల్సిన ఫండింగ్, హైస్కూల్‌కు అవసరమైన, విద్యార్థులకు అవసరమైన ఏమైనా సరే నా తరుపున, సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు తరుపున ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు వైస్ ఛైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, సంతనూతలపాడు మండల ఎంఈఓ డి.వెంకారెడ్డి, ఎస్ఎస్‌కేసీఎం ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రమోద, పీడీలు మల్లికారాణి, శ్రీనివాస్‌రెడ్డి, అలాగే మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు ఈ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్‌లో విజేతలకు త్వరలో జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించనున్నారు.

# శనగ పంటలో సస్యరక్షణ చర్యలు

**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్ట-1, మంగమూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యరకమంలో ముందుగా మండల వ్యవసాయాధి కారిణి పి.పావని రైతులతో ముఖాముచ సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో సాగు చేసి ఉన్న శనగ పంటను పరిశీలించి శనగ పంటకు ఈ మధ్య కాలంలో ఎండు తెగులు తీవ్ర ఎక్కువగా ఉందని, ఎండు తెగులు రాకుండా ముందు జాగ్రత్తగా జొన్న లేదా పప్పు ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. విత్తన శుద్ధి చేసి విత్తనాలు విత్తుకోవాలన్నారు. ఎండు తెగులు ఆశించిన పొలంలో కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బనిజం 1 గ్రాము ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదల్లో పోయాలన్నారు. అదే విధంగా శనగలో శనగపచ్చ పురుగు, చీడపీడల నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. అలాగే వ్యవసాయ శాఖ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎప్పటికప్పుడు క్షేత్ర పరిశీలన చేసి పురుగులు, తెగుళ్ల ఫోటోలను సీఎల్ఎస్ అండ్ పీడీఎస్ఎస్ యాప్ నందు అప్లోడ్ చేసి పురుగు ఉదృతిని గమనించి రైతులకు క్షేత్ర స్థాయిలో సరైన నివారణ చర్యలు చేపట్టాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.వెంకటరావు, కేవీ సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జానకి, సౌజన్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన మాజీ సమన్వయకర్త మాదాసి

**కొండపి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కొండపి మండలంలోని మిట్టపాలెం గ్రామ ఉపసర్పంచ్ మందవ మాల కొండయ్య చౌదరి పినతండ్రి అయిన మందవ రమణయ్య దశదిన కర్మకు వైసిపి మాజీ కొండపి సమన్వయకర్త పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ మాదాసి అంకయ్య మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ పెద్దలను గౌరవించుకోవడం వారి వారసులుగా మన ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు మందవ సుబ్బారావు, మందవ శ్రీనివాసులు,మందవ వెంకటేశ్వర్లు, రాగళ్ల వెంకటరమణయ్య కొల్లూరి సుబ్బారావు, మద్దినే వరప్రసాద్, మాదాసి శ్రీనివాసులు, స్వర్ణ వెంకట నరసింహం, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి రైతులు పూర్తి ఆధారాలు సమర్పించాలి

### - డిప్యూటీ తహశీల్దార్ భారతిభాయ్

**రాచర్ల, డిసెంబర్ 31 ,ప్రభాతవార్త**



రైతులకు రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే వాటికి సంబంధించి పూర్తి ఆధారాలు సమర్పించి వాటిని పరిష్కరించుకోవాలని మండల డిప్యూటీ తహశీల్దార్ జి.భారతిభాయ్ అన్నారు. మండలం లోని కాలువపల్లి గ్రామంలో మంగళవారం ఆమె రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతుల నుండి దాదాపు 17 దరఖాస్తులు ఆన్‌లైన్ మరియు సర్వేకు సంబంధించి సమర్పించారని ఆమె అన్నారు. దరఖాస్తుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని పూర్తి సమాచారం లేకపోతే సమస్యలు పరిష్కరించడం ఇబ్బందికరంగా ఉంటుందని కాబట్టి రైతులు పూర్తి సమాచారంతో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు. రెవెన్యూకు సంబంధించిన విషయంలో ఆన్‌లైన్, సర్వే, తదితర సమస్యలపై దరఖాస్తులు అందాయని వాటిపై విచారణ జరిపి నిర్ణయించుకొని పరిష్కరిస్తామన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ వినోద్, వీఆర్వో డేనియల్, కార్యదర్శి అనీల్‌కుమార్, సచివాలయ సిబ్బంది,గ్రామ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు వైకాపా కార్యాలయంలో

## 500 కేజీల భారీ కేక్ కటింగ్

**మార్కాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో జనవరి ఒకటో తేదీ ఉదయం నుండి 9గంటలకు 500 కేజీల భారీ కేకును కట్ చేయనున్నట్లు ఆ పార్టీ సోషల్ మీడియా నిర్వాహకులు రఫీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన కోరారు.

## కుటుంబంతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకుందాము

### - గ్రామీణ ఎస్సై అంకమరావు

**మార్కాపురం రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**




నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకుందామని మార్కాపురం గ్రామీణ ఎస్సై అంకమరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా డిసెంబర్ 31 రాత్రి జరుపుకునే వేడుకలు 12.30గంటలలోపు ముగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడితే జరిమానాతోపాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడతాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలను వేగంగా నడపరాదని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోరాదని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి మహిళలను, యువకులను వేధించినా ఈవ్‌టీజింగ్ పాల్పడినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు, పోలీస్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మిరప, కంది, బొప్పాయి పంటలను పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

**మార్కాపురం రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని మాల్యవంతునిపాడు, కోలాభీముని పాడు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ శాఖాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతోపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి కంది,మిరప, బొప్పాయి పంటలను పరిశీలించారు. కందిలో మారుకామచ్చల పురుగును గమనించి దాని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేటన 100గ్రాములు ఒక ఎకరాకు పిచికారి చేయాలని తెలిపారు. అలాగే మిరప పైరులో కాయమచ్చ తెగులును గుర్తించి నివారణకు క్లోరోథయోనిల్ అనే మందును 250గ్రాములు పిచికారి చేయాలని తెలిపారు. అలాగే బొప్పాయి పంటను పరిశీలించి అందులో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అనంతరం మాల్యవంతునిపాడు, కోలభీమునిపాడు గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రబీ 2024-25సీజన్‌నందు సాగు చేసిన ప్రతి పంటను రైతు సేవా కేంద్రాలలోని సిబ్బందిని సంప్రదించి పంటనమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్యవంతునిపాడు, కోలాభీమునిపాడు రైతుసేఆ కేంద్రం సిబ్బంది నాగవేణి, సంధ్యా, రైతులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో గడపాలి

**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



నూతన సంవత్సరంలో గిద్దలూరు నియోజక వర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. గిద్దలూరు నియోజకవర్గంలోని అభిమాన ప్రజానీకానికి, భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశంపార్టీ, జనసేనా పార్టీ కార్యకర్తలకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపౌరుడు దేశముటపట్ల, తోటి పౌరులపట్ల దయ, కరుణ కలిగి దేశ ఆర్థిక వృద్ధిలో భాగస్వామ్యం పొందాలని కోరకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరం రోజున వృధాగా పూలు,బొకేలకు ఖర్చుచేయకుండా పేద ప్రజల సహాయార్థం ఉపయోగించాలని కోరారు.

# నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామంలో పొలం పిలుస్తోంది

**పెద్దదోర్నాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలంలోని నల్లగుంట్ల, కొర్రపోలు గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన మిరప, పొగాకు ,మిరప కళ్లాలను సందర్శించి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలైన ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం, ఈ పంట నమోదు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 2021-22, 2022-23 వ్యవసాయ శాఖ ద్వారా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్స్‌ను తనిఖీ అధికారి కే.బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు దర్శి వారు పరికరాలను, ట్రాక్టర్లను తనిఖీ చేసి రెజిస్టర్స్, వెరిఫై చేసి ఎంత మందికి ఇప్పటి వరకు అద్దెలకు ఇచ్చారు, ఎన్ని ఎకరాలు దున్నకాలు జరిగాయని లోన్ ఎన్నిక విడతలు కట్టారు, వివరాలు తెలుసుకున్నారు.

## దోర్నాల మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షునిగా పబ్బతి సుబ్బారావు

**పెద్దదోర్నాల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



స్థానిక అమ్మవారి శాలు దేవస్థానంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షుడిగా పబ్బతి సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా సంకా ప్రసన్న, సెక్రటరీగా వెచ్చ రఘు, జనరల్ సెక్రటరీగా గుంట్ల చలపతిరావు, ట్రెజరీగా పెరుమాళ్ళ రామారావును ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజర్ సెక్రటరీ ముష్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# రాళ్లపల్లిలో ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్

- మొదట బహుమతి శ్యామల కాశిరెడ్డి రూ.20116
- రెండో బహుమతి రూ.15,116 పువ్వంపు ఆనోక్
- మూడో బహుమతిని నియోజకవర్గ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి రూ.10,116

**వెలిగొండ్ల , డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని రాళ్లపల్లిలో ఈనెల 22నుండి ఆర్‌పీఎల్‌టీ 10 లాడ్జి ఆధ్వర్యంలో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్లో వెలిగండ్ల మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య పర్యవేక్షణలో టోర్నమెంట్ చివరి ఓజు అయిన మంగళవారం ముగిసింది. ఈ క్రమంలో మొదటి బహుమతి శ్యామల కాశిరెడ్డి రూ.20,116లో రెండో బహుమతి రూ.15,116, పువ్వంపు ఆనోక్, మూడో బహుమతి రూ.10,116లు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి బహుకరించారు. ఈ క్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, మాజీ సర్పంచ్ తగరం రాజా రత్నం, ఇంకా పలువురు పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి మండల ప్రజలకు యువతకు చైతన్యాన్ని నింపి ఆటల వల్ల యువతలో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభ కనపరిచిన బాలుర పాఠశాల విద్యార్థి

**మార్కాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ప్రతిభ అన్వేషణ పరీక్ష కౌశల్ 2024లో మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభను కనపరిచి అభినందనలు అందుకున్నారు. 8వ తరగతి చదువుతున్న భాను సాకేత్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభను పరచియంతో అభినందన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాలచంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులను విజయం సాధించేలా తీర్చిదిద్దాలని అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అన్నారు. విద్యార్థి సాకేత్ రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధించడం ద్వారా పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకువచ్చారని అభినందించారు. గైడ్ టీచర్ వేణుగోపాల్ కృషి అభినందనీయమని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఉన్నత సంకల్పంతో పాటు అలుపెరగని కృషి కఠోర శ్రమ ఉండాలన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి భాను సాకేత్ నెల 29, 30వ తేదీల్లో విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లేనింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో రాష్ట్రస్తాయిలో 26 జిల్లాల నుండి ఎంపిక కావడం హర్షనీయమని అన్నారు. కౌశల్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ శాస్త్రి విజయవాడ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు కౌశల్ రాష్ట్ర అధ్యక్షులు విష్ణు కుమార్‌ల చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకోవడం విశేషం, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, శ్యాం సుధాకర్, ఆంజనేయులు, ఎస్.భాస్కర్‌రెడ్డి, గాలయ్య, నయిముల్లా వీరారెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస వేడుకలు

**సంతనూతలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం నాడు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శిఘాకొల్లి వెంకట సుబ్బారావు, విజయలక్ష్మీ, ఏ.ధనశేఖర్, పుష్పావతిదంపతులు ప్రత్యేకపూజలలో కూర్చున్నారు. డిసెంబర్ 16వ తేదీన ఈ ధనుర్మాస వేడుకలు ప్రారంభం కాగా జనవరి 15వ తేదీ ఈ వేడుకలు ముగియనున్నాయి.ఆలయ అర్చకులు పి.అజయ్‌బాబు ఆధ్వర్యంలో ప్రతి రోజు శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జనవరి 1నూతన సంవత్సర వేడుకలు, 7వ తేదీన దీపోత్సవం, 10వ తేదీన ముక్కోటిని పురష్కరించుకుని స్వామివారి ద్వార దర్శనం, గ్రామోత్సవం,11న గంగాల ఉత్సవం, 15వ తేదీన ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. అనంతరం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి

**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 31 ,ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు గిద్దలూరు వైఎస్సార్సీపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన ఏడాదిలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో కొత్త ఆశలు,కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్తసంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు.

## పూలదండలు, బొకేలు, శాలువాలు తీసుకురావొద్దు

### - ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, డిసెంబర్ 31 ,ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తనను కలిసేందుకు వచ్చేవారు బొకేలు, గజమాలలు, దుశ్శాలువాలు తీసుకురావొద్దని ఆయన తెలిపారు. వాటికి పెట్టే ఖర్చుతో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్ళు, ఎరైజర్లు, జామెంట్రీ బాక్సులతో తనకు శుభాకాంక్షలు తెలపాలని ఆయన కోరారు.

## పిడతల ప్రవీణ్ కుమార్ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

**గిద్దలూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని కృష్ణా సినిమా థియేటర్ వెనుక సొసైటీ కాలనీలోని తమ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు జరుగుతాయని వైఎస్సార్సీపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1వ తేదీ బుధవారం 9గంటల నుండి ఈ వేడుకలు జరుగుతాయని ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి కూడా పాల్గొంటారని పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి అభిమానులు, ప్రజలందరూ తన నివాసంలో కలుసుకోవచ్చని పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కళకళలాడుతున్న దుకాణాలు

**కురిచేడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



2024 సంవత్సరం పూర్తయి 2025 నూతన సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కురిచేడు వీధులు, దుకాణాలు మంగళవారం నాడు కళకళలాడాయి. బేకరీల వద్ద కేక్‌లు కొనడానికి కస్టమర్లు ఎగబడ్డాయి. ఇదే అదునుగా తలచిన బేకరీ యజమానులు నాణ్యత లోపించిన కేక్‌లను బారీ ఎత్తున ప్రజలకు అంటగడుతున్నారు. అలంకరణ వస్తువులు, విద్యుత్ దీపాలు తదితర దుకాణాలు సైతం కళకళలాడాయి. దుకాణాలను, ఇళ్లను రంగరంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి స్వర్ణం సిద్ధం చేసుకున్నారు.

# మర్లపాలెంలో రెవెన్యూ సదస్సు

**కురిచేడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మండలంలోని దేకనకొండ పంచాయతీ పరిధిలో గల మర్లపాలెంలో మంగళవారం నాడు కురిచేడు తహశీల్దార్ రజనికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో గల మ్యుటేషన్, ఆన్‌లైన్ తదితర రెవెన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. పలువురు రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో రెవెన్యూ అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, వీఆర్వోలు, గ్రామస్థాయి నాయకులు, మాజీ ఎంపీటీసీ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిరపలో నల్ల తామర పురుగులు నివారణ

**దొనకొండ, డిసెంబర్ 31,ప్రభాతవార్త**



మిరప పంటలో నల్ల తామర పురుగులను గమనించడమైనదని మండల వ్యవసాయ అధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలియజేశారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చందవరం ,పోలేపల్లి గ్రామాల్లో రైతులతో కలిసి మిర్చి,వరి పొలాలను సందర్శించారు. మిర్చి పంటలో నల్ల తామర పురుగులను రైతులకు చూపించారు. ఇవి పూలలో ఉంటూ రసం పీల్చడం వల్ల పూలు రాలిపోతాయని పూల నుండి ఎటువంటి కాయలు ఏర్పడవని రైతులకి తెలియజేశారు. వీటి నివారణకు ముందుగా గట్ల మీద ఉన్న కలుపును తీసివేయాలని అలాగే నత్రజని ఎరువుని మోతాదుకి మించి వాడరాదని ఎకరాకు నీలం రంగు జిగురు అట్టలను 30 నుండి 40 పెట్టుకోవాలన్నారు. తొలి దశలో 5 శాతం వేప గింజల కషాయాన్ని లేదా వేపనూనె 10000 పిపిఎం 1 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి చల్లాలన్నారు. పురుగు ఉదృతిని బట్టి స్పైనోసాడ్ 0.25 మి.లీ లేదా సైయాంట్రా నిలపిరోల్ 1.2 ఎం ఎల్ లేక స్పైనటోరాం 1 మి.లీ ని లీటర్ నీటికి కలిపి వారంలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. దేశిరెడ్డిపల్లి గ్రామంలో సాగు చేసిన నూతన వంగడం బిపిటి 2782 పొలాన్ని సందర్శించారు. రైతు తెగులు దోమ తక్కువగా వచ్చిందని తెలిపారు. 10 సెంట్లలో నాటిన ఈ రకం 4 బస్తాల దిగుబడి రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రబీ సీజన్‌లో మొక్కజొన్న,జొన్న మినుములు,వరి సాగు చేసిన రైతులు పంట భీమా ప్రీమియం చెల్లించాలని కోరారు. రెండు గ్రామాల రైతులు,రైతు సేవా కేంద్రాల సిబ్బంది సురేంద్ర ,ఆంజనేయులు పాల్గొన్నారు.

## దొనకొండ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - దర్శి నియోజకవర్గ టీడీపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి

**దొనకొండ ,డిసెంబర్ 31,ప్రభాతవార్త**




దొనకొండమండల ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు దర్శి నియోజక వర్గ టీడీపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి 2025 నూతన ఏడాదిలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో కొత్త ఆశలు,కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్తసంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు.

# కొత్త ఏడాదిలో సకల శుభాలు కలగాలి

**సీఎస్‌పురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**







2025 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి సకల శుభాకాలు కలగాలని సీఎస్‌పురం మండల జడ్పీటీసీ మేకల శ్రీనివాస యాదవ్, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## దర్శి అభివృద్ధి బాధ్యత నాది ముఖ్యమంత్రి బాబు
## దర్శి ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ విన్నపాలకు సానుకూలత

**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



దర్శి అభివృద్ధికి సహకరించాలని పలు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలోని యలమంద గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని దర్శి ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దర్శి నియోజకవర్గ సమస్యలపై ఆయన విన్నవించారు. మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం లేకుండా దొనకొండ- దర్శి మధ్య రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా దర్శి పట్టణంలో అన్నా క్యాంటీన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గ్రామాల రోడ్ల అభివృద్ధికి పంచాయతీ రాజ్ నిధులను మంజూరు చేయాలని ఆమె కోరారు. అదే విధంగా దొనకొండ పారిశ్రామిక అభివృద్ధి, దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, దర్శి పట్టణ అభివృద్ధి ప్రణాళికలు శాశ్వత తాగునీరు, సాగునీరు అందించే విధంగా దర్శి ప్రాంత ప్రజల నీటి అవసరాలు తీర్చాలని కోరారు. తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి వినతిపత్రాన్ని అందజేశారు. మనం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు ఏడు నెలల కాలంలో దర్శి నియోజకవర్గంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ముఖ్యమంత్రికి డాక్టర్ లక్ష్మీ వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి దర్శి అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



దర్శిలోని ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో దర్శి మండల విద్యా శాఖాధికారి బి.రమాదేవి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫెడరేషన్ తరుపున ఉపాధ్యాయులకు, సమాజానికు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్‌రెడ్డి, దర్శి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగస్వామి, కోటేశ్వరరావు, బసవయ్య, రాఘవరావు, వేణు, వేమా రమణయ్య, ఎంవీ నరసింహం, టీవీ నారాయణ, లోకిరెడ్డి వెంకటేశ్వర్లు, వి.చక్రధారి, వేరువ శ్రీను, సాంబయ్య, ఐవీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పుస్తకాలు పంపిణీ కార్యక్రమం

**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



దర్శి మండలం చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు టీడీపీ నాయకులు వేదే రెడ్డి హరిబాబు నాదెండ్ల సురేష్‌లు మంగళవారం ప్యాడ్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం గురించి మండలంలోని కొందరు నాయకులు వారు చేస్తున్న పనిని అభినందించారు.

## నూతన సంవత్సర ఆనందాన్ని ఒక రోజు ముందుగా
## అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు :గొట్టిపాటి లక్ష్మీ

**ముండ్లమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని పేదలకు అందజేశారు. వారితో పాటు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను తదితర నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో భాగంగా నూతన సంవత్సరం ఒక రోజు ముందుగా ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలని సంకల్పంతో మనం ఈ రోజు ఇంటిలోనే పింఛన్లు పంచు తుంటే వారిలో కనిపిస్తున్న ఆనందం మన ప్రభుత్వానికి ఆశీర్వాదం ఉందన్నారు. కూటమి ప్రభు త్వం ఏర్పడ్డ ఏడు నెలల కాలంలో క్రమ తప్పకుండా పెన్షన్లను పంపిణీ చేస్తున్న మాట పైన నిల బడే ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ల వల్లె చూస్తూ సంక్షోభం నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. అనంతరం పసుపుగల్లులో తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అడ్వాన్స్ నూతన సంవ త్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



దర్శి టౌన్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, వైస్ చైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, సంగా తిరుపతిరావు, కనకం సైదారావు, మారెళ్ళ వెంకటేశ్వర్లు, పారాగాలయ్య, పుల్లలచెరువు చిన్న, మేడిశెట్టి నాగమణి, పసుపులేటి దత్తాత్రేయ, నీలిశెట్టి నారాయణ, బాల శ్రీను, శ్రీనివాసరెడ్డి, కోటయ్య, తలారి శ్రీనాథ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ నియోజకవర్గ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో కాంతులు వెల్లివిరియాలని అన్నారు. చంద్రన్న పాలనలో స్వర్ణాంధ్ర ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## కొత్తపేట జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్‌ఫెయిర్

**వేటపాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



వేటపాలెం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కొత్తపేటలో ఎంఈఓ జేవీ సుబ్బయ్య, కొత్తపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుమ్మా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేటపాలెం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని 8 హైస్కూల్లు టీచర్ విభాగంలోనూ, గ్రూపు విభాగంలోనూ, వ్యక్తిగత విభాగంలోనూ మొత్తం 37 ప్రదర్శనలతో పోటీ పడటం జరిగింది. ఈ పోటీలో పందిళ్లపల్లి హైస్కూల్ అన్ని విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. టీచర్ విభాగంలో పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన బత్తుల నీలిమ ప్రథమ స్థానం పొందగా, గ్రూపు విభాగంలో ఏడో తరగతికి చెందిన భరత్ బాలాజీ, జాన్ వెస్లీ, అభిరామ్, శ్రీరామ్ ప్రథమ స్థానం పొందారు. విద్యార్థి వ్యక్తిగత విభాగంలో ఏడో తరగతికి చెందిన పృదివి షణ్ముఖేశ్వర్ ప్రథమ స్థానం పొందారు. న్యాయ నిర్ణేతలుగా పందిళ్లపల్లి హైస్కూల్‌కు చెందిన బాలాజీ టీచర్ సీహెచ్ భవాని, కొత్తపేట హైస్కూల్‌కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కోటేశ్వరి వ్యవహారించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు తరువాత జనవరి 2వ తేదీ బాపట్లలో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పందిళ్లపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయం ఒంగోలు నందు ఒంగోలు పట్టణ శాఖ టేబుల్ క్యాలెండర్‌ను ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, కోశాధికారి భాను, సహాధ్యక్షులు మసూద్ అలీ, పట్టణ అధ్యక్షులు రంగారెడ్డి, కార్యదర్శి మోటా శ్రీను, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా నాయకులు రామ్‌మోహన్‌రావు, గోపికృష్ణ, శ్రీదేవి, యేసురత్నం, చెంచారావ్, శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కనిగిరిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు .. మర్రిపూడి మండలం గార్లపేట గ్రామానికి చెందిన గుడిపాటి రామిరెడ్డి(35) కనిగిరి నుండి గార్లపేటకు తన మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తూ గార్లపేట గ్రామం ఎదురుగా మెగా బేస్ క్యాంపు వద్దకు చేరుకున్నాడు. నామ్ ఏపీ 40సీఎఫ్ బేరింగ్ ఉన్న టిప్పర్ ముందు ఉన్న దాన్ని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా మోటారు సైకిలిస్టును ఢీకొట్టాడు. మృతుడి తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలియజేశారు.

## అధైర్యపడవద్దు.. అండగా ఉంటా

**- సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో దద్దాల**

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కనిగిరి స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యులతో ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయంలో సోషల్ మీడియా పాత్ర చాలా ముఖ్యమైందని కావున మీరందరూ ఎప్పటికప్పుడు మనం చేసే పార్టీ కార్యక్రమాలు, జగనన్న పిలుపునిచ్చే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వాటిని సోషల్ మీడియా మాధ్యమంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పటికి అప్పుడు సరైన పద్ధతిలో ప్రశ్నించాలన్నారు. ఎవరు కూడా తప్పుడు ప్రచారం కాని లేదా ప్రజా ప్రతినిధులను, మహిళను కించపరిచే విధంగా అసభ్యకరమైన పదజాలం వాడరాదని, మార్ఫింగ్ ఫొటోలు, అప్లోడ్ చేయవద్దని పిలుపునిచ్చారు. అనంతరం సోషల్ మీడియా సభ్యుల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకుని మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నూతన సంవత్సరం కానుకగా ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ సోషల్ మీడియా టీం సభ్యులకు స్వీట్ బాక్స్‌తో పాటు బట్టలు పంపిణీ చేశారు. సోషల్ మీడియా సభ్యులు దద్దాల నారాయణయాదవ్ యాదవ్‌కు పూలబొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీను, టౌన్, 6 మండలాల సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నట్లు నియోజకవర్గ కన్వీనర్ మర్రిరాజు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చింతలచెరువు

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వైసీపీ నాయకులు కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 కొత్త సంవత్సరం కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.

## సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని 20వ వార్డు దంతులమ్మ మఠం వద్ద మంగళవారం అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత సామాజిక పింఛన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం హర్షించే విషయం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మూడు నెలలకు పింఛను తీసుకునే సౌకర్యం లేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చిన తరువాత ఇప్పుడు ఆ పింఛన్లను తీసుకునే సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నాల్గో వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మస్తాన్‌బాబు, షేక్ రహమాన్, శ్రీ వాసవి వృద్ధుల ఆశ్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కొబ్బరిబోండాలు సుబ్బారావు, పునుగోడులో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి శ్రీనివాస్‌రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

## సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు

**పామూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఒక రోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంవత్సరం అంతా పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులకు రిలాక్సేషన్ కోసం విద్యార్థులను అంతర్గతంగా దాగి ఉన్న కళలను ప్రదర్శించుటకు ప్రోత్సాహంగా ఈ వేడుకలు ఉపయోగపడతాయి. ప్రిన్సిపాల్ ఎం.జయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆంగ్ల సంవత్సరం నూతన ఉత్సాహంతో ఉండాలని రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని కొత్త ప్రణాళికలతో ముందుకు నడవాలని కోరారు. నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగు రేఖలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కేక్ కట్ చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. అందరికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం కూడా పాల్గొన్నారు.

## పామూరు పంచాయతీ ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దుతాం: కార్యదర్శి

**పామూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



నూతన సంవత్సరంలో మేజర్ పంచాయతీ అయిన పామూరు ప్రత్యేక ప్రణాళికలతో సమస్యల్లేని వార్డులుగా తీర్చిదిద్ద ఆదర్శమైన పంచాయతీగా రూపుదిద్దేందుకు సర్పంచ్ అల్లూరి రాగమ్మ, ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్, పాలక వర్గ సభ్యులు, ఉద్యోగుల సహకారంతో ముందుకు వెళ్తామని కార్యదర్శి అరవిందరెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తనను కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ పామూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ పరిధిలో శానిటేషన్, వీధిలైట్లు, నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. 18వార్డులోని ప్రజలకు ఎటువంటిసమస్య వచ్చినా కార్యాలయంలో సమస్యల గురించి ప్రత్యేకంగా పుస్తకాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామస్తులు, తమ దగ్గరకు వచ్చి బిల్ కలెక్టర్లకు పూర్తిగా సహకరించి ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే రూ.2.90కోట్లు పన్నులు పేరుకుపోయాయని, పంచాయతీ అభివృద్ధికి పన్నులే ఆధారం ఆధారం అన్నారు. మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గుర్రాల రత్నకుమార్, బిల్ కలెక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పింఛన్లు పంపిణీ

**నాగులుప్పలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో పింఛన్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎల్‌డీఓ, ఎంపీడీఓ మహాలక్ష్మిలు పాల్గొని పింఛన్‌లు లబ్ధిదారులకు అందజేశారు. నూతన సంవత్సరం కావడంతో ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## 7వ తేదీ వరకు ఎస్సీ కులాల జాబితా సవరణ:సుజన్

**నాగులుప్పలపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



7వ తేదీ వరకు ఎస్సీ కులాల జాబితా సవరణ చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళవారం ఆయన ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. అన్ని గ్రామ సచివాలయాల్లో ఎస్సీ కులాల జాబితా వివరాలను పొందుపరిచారని, ఆ జాబితాలో తప్పొప్పులను సవరణ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబరు 265 ద్వారా కులాల సవరణనకు అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీఎస్ నాయకులు గద్దె త్యాగరాజు, కొలకలూరి, విజయ్ కుమార్, బాలాజీ రావు, సురేష్, తేళ్ల జయరాజ్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## కొండాయపాలెంలో పంట కోత దిగుబడి ప్రయోగం

**బల్లికురవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బల్లికురవ పంచాయతీ శివారు కొండాయపాలెం గ్రామంలో మంగళవారం వరి పంటలో పంట కోత దిగుబడి ప్రయోగం నిర్వహించారు. వ్యవసాయ అదికారి కుమారి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పంట కోత దిగుబడి ప్రయోగం గ్రామంలో ఉన్న పంట యొక్క సరాసరి దిగుబడిని అంచనా వేయడానికి వేసే ప్రయోగమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు గోరంట్ల రవీంద్రబాబు పాల్గొన్నారు.

## గరం గరంగా చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**- కమిషనర్,సిబ్బందిపై ఆగ్రహించిన కౌన్సిలర్లు...**

**- తీర్మానాలను ఆమోదించకుండా బాయ్ కాట్**

**చీమకుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**





మున్సిపల్ పాలకవర్గం ను ఏమాత్రం ఖాతరు చేయకుండా బయట వ్యక్తుల ప్రమేయంతో పరిపాలన చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందిపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మంగళవారం చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఈ కౌన్సిల్ సమావేశం జరిగింది. మున్సిపల్ పాలకవర్గ సభ్యులను ఏ మాత్రం ఖాతరు చేయటం లేదని, వారు ఉన్నారని కనీసం గుర్తించడం లేదని కౌన్సిలర్లు ఆగ్రహించారు. పరిపాలనలో ఒంటెద్దు పోకడ కొనసాగితే అధికారులే ఇబ్బంది పడతారని కౌన్సిలర్లు తప్పేట బాబురావు, భీమన వెంకట్రావు సోమా శేషాద్రి, పాటిబండ్ల గంగయ్య,మేకల సులోచన, గంగిరెడ్డి ఇందిర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము చెప్పినా వినకుండా వాటర్ ప్లాంట్ లను ఎందుకు సీజ్ చేశారని కౌన్సిలర్ భీమన వెంకట్రావు ప్రశ్నించగా.. కమిషనర్ సమాధానం ఇస్తూ కరెంట్ బిల్లు కట్టకపోవడంతో సీజ్ చేయడం జరిగింది అన్నారు. కరెంట్ బిల్ పెండింగ్ లో ఉండగా కొత్తవారికి ఎలా కేటాయించారని నిలదీశారు. కౌన్సిలర్ సోమా శేషాద్రి మాట్లాడుతూ కొంతమంది కార్మికులను తాము చెప్పినా వినకుండా పనులలోకి రానివ్వలేదని కనీసం వారికి జీతాలు కూడా కొట్టలేదని ప్రశ్నించారు. తాము పదవీకాలంలో ఉన్నంతవరకు ఏ ఒక్కరిని తొలగించకూడదని, అవసరమైతే కొత్తవారిని పెట్టుకోమని సోమ అన్నారు. చీమకుర్తి చెరువు కింద వాటర్ వద్ద ఒకరు మున్సిపల్ భూమిని ఆక్రమించుకొని వరి వేసుకున్నారని, చీమకుర్తి శివారులో జంగంగుంట భూములు ఆక్రమణకు గురవుతున్నాయని కౌన్సిలర్ తప్పిట బాబురావు మాట్లాడారు. కమిషనర్ కార్యాలయ అధికారులు ఏకపక్ష విధానాలు కారణంగానే సమస్య మొదలైందని కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ధ్వజం ఎత్తారు. చీమకుర్తి పట్టణ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు సిద్ధంగా ఉన్నారని, అధికారులు ఒత్తిడికి లోను కాకుండా ముందుకు వస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పలువురు కౌన్సిలర్లు చెప్పారు. అజెండాలో పొందుపరిచిన అంశాలను చదువుతుండగా వాటి ఆమోదానికి నిరాకరిస్తూ కౌన్సిలర్లు బయటికి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు బాపతు వెంకట్ రెడ్డి, నలమోలు మాణిక్యం, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మేనేజర్ పోతురాజు, శానిటేరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో కిశోరివికాసం శిక్షణ తరగతులు

**చీమకుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలము లోని పలు కేంద్రాలలో మద్దిపాడు సి.డి.పి.ఓ. పి.ఆర్. ఇవాంజిలిన ఆధ్వర్యంలో కిశోరివికాసం శిక్షణ తరగతులు మంగళ వారం నిర్వహించారు. 11నుండి18సం ల పిల్లలకు సూపర్వైజర్ కే.దేవసేన. ఆర్.పిచ్చమ శిక్షణ ఇచ్చారు. మండలంలోని హిమగిరి కాలనీ, బండ్లమూడి, ఆర్ ఎల్ పురం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఈ శిక్షణ నిర్వహించారు

## అధికారులు ఒంటెద్దు పోకడ మానుకోవాలి

**- విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైసీపీ కౌన్సిలర్**

**చీమకుర్తి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగులు ఏకపక్ష విధానాలతో ముందుకు సాగితే పరిపాలన అధ్వానం అవుతుందని, దానికిప్రతిఫలం అనుభవించాల్సి వస్తుందని చీమకుర్తి మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్లు హెచ్చరించారు. చీమకుర్తి మున్సిపాలిటీలోని చైర్ పర్సన్ ఛాంబర్ లో గోపురం రాజ్యలక్ష్మి అధ్యక్షతన వైసీపీ కౌన్సిలర్లు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వార్డులలో సమస్యల పరిష్కారం కోసం కలవడానికి అధికారుల వద్దకు వస్తుంటే ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్త ఇంటి ప్లాన్లు, పన్ను మార్పిడి సమయంలో అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదులు తమకు వస్తున్నాయని తెలిపారు. పట్టణం అభివృద్ధి పథంలో నడవాలంటే పాలకవర్గం, అధికార వర్గం కలిసి నడవవలసి ఉందని వారు మాట్లాడారు. ఈ సమయంలో అధికారులు ఒంటెద్దు పోకడ పోతే ప్రజలు ఇబ్బంది పడతారని, దానికి అధికారులు కూడా బాధ్యుల వుతారని అన్నారు. మున్సిపల్ సమావేశం ఉన్నప్పటికీ కొందరు సెలవు పెట్టి గైర్హాజరు కావడం సరికాదని అన్నారు. బయట వ్యక్తుల అదిరింపులు, బెదిరింపులకు ఉద్యోగులు భయపడాల్సిన పనిలేదని కలిసికట్టుగా పనిచేసే చీమకుర్తిని అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు. వైస్ చైర్మన్లు బాపతు వెంకటరెడ్డి, నల్లమోల మాణిక్యం, కౌన్సిలర్లు పత్తి కోటేశ్వరరావు,షేక్ కాజా, సోమ శేషాద్రి, భీమన వెంకట్రావు, ఆముదాలపల్లి ప్రమీల, తప్పెట బాబురావు తదితరులు

## మాదిగల అభ్యున్నతికి అడ్డుపడుతున్నా మాలసోదరులు

**టంగుటూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త**




టంగుటూరు గ్రామంలోని సచివాలయం-2 దగ్గర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బక్కా తిరుమలరావు మాదిగ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక వాదులారా, ఆగండి ఆలోచించండి గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏబీసీడీ వర్గీకరణ మీద మూడు కమీషన్లు వేశారు. కమీషన్లు నిగ్గు తేల్చడం జరిగింది. వర్గీకరణ చేయడం న్యాయమైన అంశం అని చెప్పింది, సుప్రీంకోర్టు కూడా ఇది న్యాయమైనది అని తేల్చి చెప్పింది. అయితే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సోషల్ ఆడిట్ కులగణన తప్పొప్పులని సర్వే చేసి ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దానికి అనుగుణంగా సరైన పందాలో ముందుకు పోవాలని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్నటువంటి దానిలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీం కోర్టు 7 మంది సభ్యుల కమిటీ వేసి తీర్పుని వెలువరించినప్పటికి కూడా దానిని అడ్డుకునేటువంటి సుప్రీం కోర్టు 7 మంది సభ్యుల కమిటీ వేసి తీర్పుని వెలురించినప్పటికి కూడా దానిని అడ్డుకునేటువంటి ప్రయత్నం చేస్తున్న నా మాల సోదర సోదరీమణులకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరుపున నాది ఒక విన్నపం, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరు చదువుకుని, అందరు బాగుండాలని అనుకున్నదే తప్పా, ఒకరు బాగుండాలి ఇంకొకరు ఉండకూడదు అని అనుకోలేదు. కనుక ఎస్సీలో ఉన్నటువంటి మాదిగ, మాదిగ ఉపకులాలకు జరుగుతున్నటువంటి ఎస్సీ వర్గీకరణపై, కమీషన్ జరుగుతున్న విచారణ పక్రియలో ఎలాంటి అవరోధాలు కలిగించకుండా మాకు రావాల్సిన వాట మాకు, మీకు రావాల్సిన వాట మీరు తీసుకుని సజావుగా ముందుకు సాగాలని కోరుకుంటూ రాజ్యాధికార దిశగా పయనిద్దాం అని ఆకాంక్షిస్తూ నా సోదర సోదరీమణులకు విన్నవించుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కమీషన్ పక్రియను వెంటనే పూర్తి చేసి మాదిగలకు రావాల్సిన వాటాను తేల్చి దాన్ని వెంటనే అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని అని డిమాండ్ చేస్తున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బక్కా తిరుమలరావు మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కురుగుంట్ల జాన్‌బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పారి ఆశీర్వాదం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద జయరావు, సీనియర్ నాయకులు యలమంద, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే ఉగ్ర అన్నకు**

## నూతన సంవత్సర శుభాకాంక్షలు కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి

**కనిగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఎస్ఎల్ఎన్ హ్యాపీ హోమ్స్ రియల్ ఎస్టేట్ అధినేత కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలతో పాటు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. నూతన సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలకు శుభాలు కలగాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సిరిసందపలతో సుఖంగా సంతోషంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 2025కు ప్రపంచమంతా అపూర్వ స్వాగతం



### పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవుల్లో తొలుత కొత్త సంవత్సర వేడుకలు న్యూజిలాండ్ చాతమ్ దీవుల్లో ఆనందడోలికలు

**వెల్లింగ్టన్, డిసెంబరు 31:** ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్ర. అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని కొత్త అడుగులు వేయడానికి సిద్ధమవుతున్నాం. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త యేడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే (మ.3.30గం.) నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ (మ. 3.45 గం.) 2025లోకి ప్రవేశించింది.


**కొత్త యేడాదిలోకి న్యూజిలాండ్:** న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఏయే దేశాల్లో ఎప్పుడు:** ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలయింది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెట్టింది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త యేడాదిలోకి ప్రవేశించాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్లాయి.

**ఒకేసారి 43 దేశాల్లో..**
సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తోపాటు శ్రీలంకలోనూ జనవరి 1వ స్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త యేడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ వంటి ఐరోపా దేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి.

**చివరగా అక్కడే..** భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త యేడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు.

**ఇవి ప్రత్యేకం..** రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఒకటి జనవరి 1 (గ్రెగేరియన్ క్యాలెండర్ ప్రకారం), రెండోది జనవరి 14 (పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం). ఇక నూతన సంవత్సరాన్ని జనవరి 1న జరుపుకోని దేశాల్లో చైనా, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, వియత్నాం ఉన్నాయి. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.



## ఇవే 2024 ఆఖరి సూర్యాస్తమయాలు వివిధ ప్రాంతాల్లోని అరుదైన దృశ్యాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** 2024 యేడాదికి సంబంధించి సూర్యుడు ఆఖరి అస్తమిస్తున్నాడు. న్యూజిలాండ్ సహా తూర్పు దేశాల్లో ఇప్పటికే సూర్యుడు అస్తమించగా మన దేశంలోనూ ఈశాన్య రాష్ట్రాల్లో, అసోం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో సూర్యుడు అస్తమించాడు. 'పరుగులు పెడుతది కాలమూ.. నీకోసం ఆగదు ఏ క్షణమూ' అన్నట్లుగా సెకన్లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు ఇలా కాలం కదిలిపోతూనే ఉంటుంది. సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు ఒకదాని వెంట ఒకటి నిర్విరామంగా జరుగుతూనే ఉంటాయి. మనం ఎక్కడ ఆగినా.. కాలం మాత్రం ఎవరి కోసం ఆగకుండా పరుగులు పెడుతూనే ఉంటుంది. ఓ యేడాది గడిచిపోయింది.మరో సంవత్సరం కొత్తగా వచ్చి చేరుతుంది. ఇలా ఇప్పటివరకు క్రీస్తు శకంలో 2024సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు ప్రపంచ దేశాలు 2025వ యేడాదికి ఘనంగా స్వాగతం పలుకుతున్నాయి.




## 7 నుంచి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** జనవరి 7వ తేదీ నుంచి అంతరిక్షంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు అనుసంధానం కార్యక్రమం చేపడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి జరిగిన పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందుకు సంబంధించి ఉపగ్రహాలను రాకెట్ విడిచిపెట్టిన దృశ్యాలు ఇస్రో విడుదల చేసింది. ఇప్పుడు వాటి మధ్య కొంతదూరం కనిపిస్తోంది. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసే విధంగా పరిశోధనలు ప్రారంభిస్తారు. జనవరి 7 తర్వాత ఒక్కసారి గాని మళ్లీ వాటిని విడదీసి మరికొన్నిసార్లు అనుసంధానం అయ్యేలా పరిశోధనలు చేపట్టనున్నారు. ఇదిలావుంటే జనవరిలోనే శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం చేపడతామని ఇస్రో ఛైర్మన్ స్పష్టం చేశారు. జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ షార్ చరిత్రలో 100వ రాకెట్‌గా గుర్తుండిపోనుంది.



## మన్మోహన్‌కు బంగ్లా తాత్కాలిక ప్రధాని నివాళి

**ఢాకా, డిసెంబరు 31:** భారత మాజీ ప్రధాని ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ మరణం పట్ల బంగ్లాదేశ్ తాత్కాలికప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ సంతాపం ప్రకటించారు. ఈమేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలో భారత హైకమిషన్‌ను సందర్శించినయూనస్ అక్కడ మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాసారు. మన్మోహన్‌సింగ్ ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగాయి. మన్మోహన్ పెద్దకుమార్తె ఉపీందర్‌షింగ్‌తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కూడా కుటుంబసభ్యులు యమునానదిలో కలిపారు. మజ్నుకా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్‌వద్ద సిక్కు సాంప్రదాయాలను అనుసరించి ఆయన అస్తికలు నిమజ్జనం అయ్యాయి. కాగా దేశ విదేశాల్లో కూడా మన్మోహన్ మృతికి ఆయా ప్రభుత్వాలు,అ ధినేతలు సంతాప సందేశాలు ప్రకటించారు.

## ఎన్నికల్లో ప్రజలకు మాత్రమే ప్రమేయం ఉండాలి



### సోషల్ మీడియా యాజమాన్యాలకు ఆ ఛాన్స్ ఇవ్వొద్దు : ఎలాన్ మస్క్‌కు జర్మనీ ఛాన్సలర్ కౌంటర్

**బెర్లిన్, డిసెంబరు 31:** ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో సోషల్ మీడియా అధినేతలు నిర్ణయించకుండా చూసుకోవాలని జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 23న జరిగే ఎన్నికల్లో పూర్తిగా జర్మన్ ప్రజల ప్రమేయం మాత్రమే ఉండాలని పిలుపునిచ్చారు. అతివాద పార్టీ ఆల్టర్‌నేటివ్ ఫర్ డౌచ్‌లాండ్‌కు టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని షోల్జ్ టెలివిజన్ ప్రసంగం చేశారు. జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ పార్లమెంటు విశ్వాసం కోల్పోయిన విషయం తెలిసిందే. 733 మంది సభ్యులు ఉన్న సభలో ఇటీవల ఓటింగ్ జరగ్గా.. ఆయనకు అనుకూలంగా కేవలం 207 ఓట్లే వచ్చాయి. వ్యతిరేకంగా 394 మంది ఓటేశారు. మెజారిటీకి 367ఓట్లు అవసరం. దాంతో అక్కడ ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈ పోలింగ్ జరగనుంది. ఛాన్సలర్‌గా ఒలాఫ్‌షోల్జ్ తాత్కాలిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీకి మస్క్ మద్దతు ఇవ్వడంపై ఆయన స్పందించారు. కుబేరుడి పేరు ప్రస్తావించకుండా ఎన్నికల్లో అవకత వకలను నిరోధించాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నకిలీ సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అది దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

## కన్యాకుమారిలో అద్భుత గ్లాస్ వంతెన ప్రారంభం

**పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన వంతెన**

**చెన్నై, డిసెంబరు 31:** ప్రపంచంలోనే అత్యంత అద్భుతంగా నిర్మించిన గ్లాస్ వంతెనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ప్రారంభించారు. కన్యాకుమారిలో వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువార్ విగ్రహాన్ని లింక్‌చేస్తూ నిర్మించిన ఈ గ్లాస్ వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పారదర్శకమైన గ్లాస్ ఉపరితలంతో సందర్శకులు అచ్చెరువొందేలా ఈ వంతెనను నిర్మించారు. విల్లు ఆకారంలో నిర్మించిన ఈ వంతెనను స్టాలిన్ స్వయంగా తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టు చేసారు. ప్రారంభోత్సవం చేసిన అనంతరం ముఖ్యమంత్రి స్వయంగా ఆ వంతెనపై కొంత దూరం నడిచివెళ్లారు. కన్యాకుమారిలో ఈప్రాజెక్టును 37 కోట్లతో చేపట్టారు. తిరువళ్ల వార్ విగ్రహాన్ని దివంగడత ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి ఆవిష్కరించి 25 ఏళ్ల అయిన సందర్భంగా ఈ ప్రాజెక్టు నిర్మించారు. 77 మీటర్ల పొడవు, 10మీటర్ల వెడల్పుతో వివేకానంద రాక్, 133 అడుగుల తిరువళ్లువార్ విగ్రహ ప్రాంతాన్ని కలుపుతూ ఈ వంతెన నిర్మించారు. సముద్ర తీరంలో అలలు వచ్చిపడుతున్న కొద్దీ వాటి సామర్థ్యాన్ని కూడా తట్టుకునేవిధంగా ఈ వంతెనను నిర్మించినట్లు తమిళనాడు పర్యాటక శాఖ వెల్లడించింది.



## ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మరింత ముమ్మరం

**కీవ్, డిసెంబరు 31:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ముమ్మరంచేసింది. మరికొద్ది గంటల్లోనే కొత్త సంవత్సరం వస్తుందని భావిస్తున్న తరుణంలో ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తోపాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగాచేసుకుని రాష్య భారీగా క్షిపణులు డ్రోణలను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్ట్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాసభవనాలు పాఠశాలలు వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమదేశంలోని సుమారు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు వివరించారు.పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడటంతోమంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలిక సదుపాయాలపై భారీ దాడులుచేస్తోంది. క్రిస్మస్‌రోజున కూడా ఉక్రెయిన్‌లోన ఇపలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగాచేసుకని పుతిన్‌సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు.



## దల్లేవాల్ చికిత్సకు ఇంకెన్నిరోజులు వ్యవధి కావాలి?

### పంజాబ్ ప్రభుత్వంపై మండి పడిన సుప్రీం



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** రైతుల డిమాండ్ల సాధన కోసం రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ 36 రోజులుగా నిరవధిక నిరసన కొనసాగిస్తున్న సంగతి ఎతలిసిందే. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తగిన వైద్యసాయం అందచేయాలని ఈనెల 20న సుప్రీంకోర్టు పంజాబ్‌ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. దల్లేవాల్‌కు వైద్యసాయం అందించడానపికి తమకు మరింత గడువుకావాలని ప్రభుత్వం కోరడంతో అందుకు అంగీకరించిన న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2కి వాయిదావేసింది దల్లేవాల్‌కు వైద్యసాయం అందించడానికి ప్రభుత్వానికిమరికొంత సమయం ఇచ్చింది. పంటల కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్ హరియానా సరిహద్దుల్లోని ఖనౌరీ శిబిరం వదనద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. దీంతో రోజురోజుకీ ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యసాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించేందుకు వెళితే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవి ఫ్లుయిడ్స్ అయినా ఇచ్చేందుకు వీలు కలగడంలేదని పంజాబ్‌ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తంచేసింది. బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం తప్పకపోవచ్చని వివరించింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరింది. ప్రభుత్వ వినప్పం మేరకు కోర్టు మరో మూడు రోజుల సమయం ఇచ్చిందని పంజాబ్‌ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్‌సింగ్ అన్నారు. నిరసన తెలుపుతున్న రైతులతో అధికారులు చర్చలు జరుపుతున్నారని, దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తరలించేందుకుప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. డిసెంబరు 28న జరిపిన విచారణలో దల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించనందుకు పంజాబ్ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 70 ఏళ్లకు పైబడిననేతకు వైద్యచికిత్స అందించడానికి అడ్డుపడుతున్న రైతు నేతల ఉద్దేశ్యం పైనా అనుమానాలు వ్యక్తం చేసింది. నిజంగా ఆయన క్షేమాన్ని కోరుకునే వారైతే అలా వైద్యసాయాన్ని అడ్డుకోబోరని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని సూచించింది.



## మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ప్రయాగరాజ్, డిసెంబరు 31:** కొత్తసంవత్సరంలో జనవరి 13నుంచి 45 రోజులపాటు జరిగే మహా కుంభ్‌మేళాకు ప్రయాగరాజ్ సిద్ధం అవుతోంది. భక్తుల అవసరాలు,భద్రతకోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేస్తోంది. కుంభ్‌మేళాలో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటుచేయడంకోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని ఆ రాష్ట్రమంత్రి సురేష్‌ఖన్నా తెలిపారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కుంభ్‌మేళాకు వచ్చే భక్తులకోసం అన్ని సౌకర్యాలతో ఓ తాత్కాలిక ఆసుపత్రిని ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళాకు ముందే ఈ ఆసుపత్రిలో వైద్యులు తొలిప్రసవంచేసారు.

గంగానది ఒడ్డును డేటా పట్టణంలో నివసిస్తున్న సోనమ్ అనే 20 ఏళ్ల మహిళకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులుప్రయాగరాజ్‌లోని తాత్కాలిక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఆమెకు మగబిడ్డ పుట్టాడని వైద్యులు తెలిపారు. కుంభ్‌మేళా జరిగే చోట పుట్టినందున చిన్నారికి మహాకుంభ్‌గా నామకరణంచేసారని చెప్పారు. ఇదిలా ఉంటే ఈసారి మహాకుంభ్‌మేళాకు సుమారు 40 కోటమలందికిపైగా భక్తులు, యాత్రీకులు రావచ్చని అంచనా. గతంలోజరిగిన కుంభ్‌మేళాకు 25 కోట్లమంది రాగా ఈసారి మహాకుంభ్‌కు 40 కోట్లకు తగ్గకుండా యాత్రీకులు రావచ్చని యుపి అధికారులు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది.

# గతేడాది 'షార్' రాకెట్లతో కళకళ

## 2024 సింహావలోకనం



ఫిబ్రవరి 17న ప్రయోగించిన జిఎస్ఎల్‌వి-ఎఫ్14 రాకెట్, డిసెంబర్ 5న ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్, ఆగస్ట్ 16న ప్రయోగించిన ఎస్ఎస్ఎల్‌వి-డి3, జూలై 22న ప్రయోగించిన ఎటిఎల్‌వి రాకెట్

### విభిన్న ప్రయోగాలు..

**గగన్‌యాన్‌కు మరిన్ని పరిశోధనలు**

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం 2024 మొత్తం రాకెట్ ప్రయోగాలు, పరిశోధనలు, వివిధ ప్రత్యేక కార్యక్రమాలతో కళకళలాడింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ ఏడాది తక్కువ రాకెట్లు ప్రయోగించినప్పటికీ పరిశోధనలు ఎక్కువగా చేపట్టింది. ఒక్క షార్ మాత్రమే కాకుండా బెంగళూరు, చిత్రదుర్గ, త్రివేండ్రం, మహేంద్రగిరి, విశాఖపట్నం, కులశేఖరపట్టణం తదితర ప్రాంతాల్లోను ఇస్రో కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. 2024 జనవరి 1న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్‌వి-సి58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి పంపించారు. ఫిబ్రవరి 17న ఇన్‌శాట్3డిఎస్ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్‌వి-ఎఫ్14 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించారు. ఫిబ్రవరి 21న గగన్‌యాన్‌కు సంబంధించి క్రయో ఇంజన్ పరీక్ష చేపట్టారు. ఆదిత్య-ఎల్1కు సంబంధించిన పరిశోధనలు నిర్వహించారు. ఫిబ్రవరి 27న శ్రీహరికోటలో మరిన్ని పిఎస్ఎల్‌వి రాకెట్లు తయారు చేసుకోవడానికి పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటి భవనాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో ప్రాజెక్టులపై ఎంతో శ్రద్ధ చూపి 1800 కోట్లతో మూడు నూతన ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో కీలకమైన వ్యోమగాముల ఎంపిక, వారిని లోకానికి పరిచయం చేసే కార్యక్రమం కూడా ఫిబ్రవరిలోనే జరిగింది. దీనికితోడు శ్రీహరికోటతో పాటు మరో అంతరిక్ష ప్రయోగ కేంద్రం తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణానికి శ్రీకారంచుట్టారు. అక్కడ మినీ రాకెట్ ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. ఏప్రిల్ 9న స్కైరూట్ ప్రైవేటు వారి మోటారు పరీక్ష షార్‌లో విజయవంతంగా జరిపి ప్రైవేటు సంస్థల పెట్టుబడులను ఆహ్వానించారు. ఈ క్రమంలోనే పుష్పక్ ప్రయోగాన్ని బెంగళూరు సమీపంలో ఉన్న చిత్రదుర్గలో విజయవంతంగా జరిపి రీయూజబుల్ రాకెట్ల తయారీకి మరింత మార్గం సుగమం చేశారు. మే 30న ప్రైవేటువారి తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ ద్వారా శ్రీహరికోట నుంచి అగ్నిబాణ్ ప్రయోగాన్ని ఇస్రో సహకారంతో విజయవంతం చేశారు. దేశంలోని యువతకు స్పేస్ టెక్నాలజీపై ఆసక్తి కలిగించడానికి ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో యువికా కార్యక్రమం జరిపారు. జూన్‌లో రీయూజబుల్ పరిశోధనలతో ఇస్రో హ్యాట్రిక్ సాధించింది. జూలై 22న తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగం చేసే విధానానికి ఎటిఎల్‌వి అనే చిన్న రాకెట్ల ప్రయోగం విజయవంతంగా జరిపారు. ఆగస్టు 13న శ్రీహరికోటకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చి శాస్త్రవేత్తలే అసలైన హీరోలంటూ కొనియాడారు. సాధారణంగా బెంగళూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆగస్టు 15న షార్‌లో జెండా ఎగురవేశారు.

**బుల్లి రాకెట్ ప్రయోగం సక్సెస్**

ఆగస్టు 16న ఎస్ఎస్ఎల్‌వి-డి3 పేరుతో బుల్లి రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి ఇఒఎఫ్08 ఉపగ్రహాన్ని కక్ష్యకు పంపించారు. ఇదే నెలలో జాతీయ స్పేస్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సెప్టెంబర్ 18న ఇస్రోకు మళ్లీ కొన్ని వేల కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నామని పార్లమెంటులో ప్రకటించారు. చంద్రునిపైకి వెళ్లడం కాకుండా తిరిగి వచ్చే ప్రయోగాలు చేపడతామని ప్రకటించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. అక్టోబర్‌లో నుంచి శ్రీహరికోటతో పాటు వివిధ చోట్ల అంతరిక్ష వారోత్సవాలు జరిపారు. నవంబర్ 19న భారత్ శాస్త్రవేత్తలు తయారు చేసిన 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్20 ఉపగ్రహాన్ని ఎలాన్‌మస్క్ రాకెట్ ద్వారా కక్ష్యలోకి చేర్చారు. డిసెంబర్ 5న పిఎస్ఎల్‌వి-సి59 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించి ప్రోబా3 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చారు. అదే నెల 30వ తేదీన షార్ నుంచి 99వ రాకెట్ పిఎస్ఎల్‌వి-సి60 ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలతో పాటు 24 సూక్ష్మ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. ఇక దీనిపై మరిన్ని విస్తృత పరిశోధనలు జరగాల్సి ఉంది. ఈ ఏడాది ఇస్రో టీమ్ ఎన్నో అంతర్జాతీయ అవార్డులను అందుకుంది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వరల్డ్ స్పేస్ అవార్డును తీసుకున్నారు. మొత్తంమీద విభిన్న రాకెట్ల ప్రయోగాలు, విస్తృత పరిశోధనలతో ఇస్రో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

## ప్రధాని మోడీ కుమార్తె, అల్లుడినంటూ పలువురిని మోసగించిన జంట

### అరెస్టు చేసిన ఒడిశా పోలీసులు

**భువనేశ్వర్, డిసెంబరు 31:** అడ్డదారిలో రూ.కోట్లు సంపాదించేందుకు ఓ జంట ఏకంగా ప్రధాని మోడీ కార్యదర్శి పేరునే ఉపయోగించుకుంది. ప్రధాని వ్యక్తిగత కార్యదర్శి పికె మిశ్రా కుమార్తె, అల్లుడిగా చలామణి అవుతూ పలువురిని మోసం చేసి అడ్డంగా దొరికిపోయారు. తాజాగా వారిని ఒడిశా పోలీసులు అరెస్టు చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశాలోని ప్రముఖ నేతలు, ఉన్నతాధికారులతో తమకు దగ్గరి సంబంధాలున్నాయంటూ హన్సితా అభిలిప్సా, అనిల్ మహంతి జంట పలువురు బిల్డర్లు, వ్యాపారులను మోసగించారు. భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఒక విలాసవంతమైన కార్యాలయాన్ని నిర్వహిస్తూ తమకున్న పరిచయాలతో టెండర్లు ఇప్పిస్తామంటూ మాయ మాటలు చెప్పేవారు. ప్రముఖులతో దిగినట్లుగా ఉన్న ఫొటోలను చూపించి బాధితులను నమ్మించే ప్రయత్నం చేశారు. అలా వారి నుంచి భారీ మొత్తంలో సొమ్ము గుంజేవారు. అయితే వీరి చేతిలో మోసపోయిన ఓ గనుల వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ జంట బండారం బయటపడింది. అభిలిప్సా ప్రధానంగా మైనింగ్, నిర్మాణ, ప్రముఖ సంస్థలకు చెందిన ధనవంతులను టార్గెట్ చేసేదని పోలీసులు వెల్లడించారు. సందర్భాన్ని బట్టి సంపన్నులు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల భార్యగా చలామణి అయ్యేది. తాను ప్రభుత్వం తీసుకునే కీలక నిర్ణయాలను ప్రభావితం చేయగలనని నమ్మించేది. మాకున్న విశ్వసనీయ సమాచారం మేరకు హన్సితా, అనిల్ పీకె మిశ్రా సమీప బంధువులుగా పలు వురిని బురిడీ కొట్టించారు. వారిపై డిసెంబర్ 26న కేసు నమోదైంది అని అడిషనల్ డిసిపి స్వరాజ్ వెల్లడించారు. ఈ జంట చేతిలో మోసపోయిన వారు ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.



01-01pg6exHMNWJQEP.qxd:01-01pg6exHMNWJQEP.qxd 01/01/01 10:07 AM Page 1



## కల్లుగీత కులాలకు 10 శాతం మద్యం షాపులు
### సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సిఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**340 షాపులకు**
**వారం రోజుల్లో నోటిఫికేషన్**
**ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష**

## డిఎస్సి 98 లో బిసి, ఎస్సీ అభ్యర్ధులకు న్యాయం చేయాలి

**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాత'వార్త' :** 98 డిఎస్సి నియామకాల్లో బిసి, ఎస్సీ అభ్యర్ధులకు రూల్ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయని గత వైసిపి ప్రభుత్వం బిసి,ఎస్సీ వికలాంగుల అభ్యర్ధులకు తీవ్ర అన్యాయం చేసిందని ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విమర్శించారు. వారికి కనీసం ఇప్పుడైనా న్యాయం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కోరారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం అసెంబ్లీలో 1998 డిఎస్సిలో ఇంకా 594 పోస్టులున్నాయని వెల్లడించడం హర్షణీయమని దీనిపై మంత్రి నారా లోకేష్ మానవతాదృక్పథంతో స్పందించి న్యాయం చేయాలని వినతించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు రమణ, చిన్ని కృష్ణ, రాజశేఖర్ లు ప్రసంగించారు.




మీడియాతో మాట్లాడుతున్న అంగిరేకుల వరప్రసాద్

## బార్‌లో గొడవపడ్డ ఇద్దరు తహసీల్దార్లపై వేటు

**చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఓ లేవుట్ అప్రూవల్ విషయమై చిత్తూరులోని ఓ బార్‌లో ఘర్షణ పడిన ఇద్దరు తహసిల్దార్లపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు గంగవరం తహసిల్దారు శివ, పెద్దపంజాణి తహసిల్దారు ప్రసన్నలు సోమవారం చిత్తూరులోని ఓ బార్‌లో మద్యం సేవిస్తుండగా అక్కడికి చిత్తూరుకు చెందిన గంగవరం పరిసరాల్లో రియల్ ఎస్టేట్ చేస్తున్న కృష్ణకుమార్ వచ్చాడు. ఆ బార్‌లో మద్యం సేవించిన తహసిల్దార్లు ఇద్దరు కృష్ణకుమార్ లేవుట్‌కు సంబంధించిన విషయాలు లేవనెత్తడంతో మామూళ్ళ విషయంలో ఘర్షణ పడ్డారు. అప్పటికే మద్యం మత్తులో వున్న ఇద్దరు తహసిల్దార్లు కృష్ణకుమార్‌పై విరుచుకుపడటంతో కృష్ణకుమార్ వారి నుండి తప్పించుకుని బార్ నుండి వెలుపలికి వచ్చేశాడు. కృష్ణకుమార్ బార్ నుండి వెలుపలికి వచ్చిన తహసిల్దార్లు కృష్ణకుమార్ ఫోన్‌కు ఫోన్ చేసి బార్‌కు వచ్చి వెళ్ళిపోతే ఎలా! చెప్పినట్లు విను! ముందు బార్ పైకి రా! అంటూ బూతులు మాట్లాడటం ప్రారంభించారు. తహసిల్దార్లు ఫోన్‌లో మాట్లాడిన బూతు మాటలు సైతం వైరల్ అయ్యాయి. గంగవరం, పెద్దపంజాణి మండలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తనను ఇద్దరు తహసిల్దార్లు వేధిస్తున్నారని, దేనికి పడితే దానికి డబ్బులు అడుగుతున్నారని, ఎంత ఇచ్చినా మరింత కావాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని కృష్ణకుమార్ వాపోయాడు. ఈ విషయంపై వార్తలు రావడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పందించి తహసిల్దార్లు శివ, ప్రసన్నలపై సస్పెన్షన్ వేటు వేశారు.

## నేటి నుండి వాణిజ్య పన్నుల శాఖలో బయో మెట్రిక్

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ,గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ నెట్ వర్క్(జియస్‌టియస్) సహకారంతో కొత్తగా బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక(బయోమెట్రిక్ ఫేస్ అథెంటికేషన్) సదుపాయాన్ని నేటి నుండి అమల్లోకి తీసుకొస్తున్నట్లు వాణిజ్య పన్నుల ఛీఫ్ కమీషనర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సరికొత్త బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక సదుపాయ ప్రధానోద్ధేశ్యం ధృవీకరణకు సంబంధించిన పరిశీలన ప్రక్రియను క్రమబద్దీకరించి, జీఎస్టీ రిజిస్ట్రేషన్ దశలోనే నకిలీ చెల్లింపుదారులను గుర్తించి వారిని నిరోధించడమని తెలిపారు. తద్వారా నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి)తో దుర్వినియోగాలకు పాల్పడకుండా వ్యవస్థను కాపాడటమే ఈ శాఖ లక్ష్యమని తెలిపారు. ఆధార్ వివరాలను దుర్వినియోగం చేయకుండా అలాగే నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించకుండా ఈ ఆధునీకరించిన భద్రతా వ్యవస్థ తోడ్పాటు కల్గిస్తుందని, అదే సమయంలో అమాయకులైన వ్యక్తులకు సంబంధించిన ఆధార్ వివరాలను వేరొకరు దుర్వినియోగం చేయకుండా కాపాడుతూ, చట్టబద్ధమైన పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఈ సిస్టంలో నమోదయ్యే భరోసా కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం, ఎపిలో ఉన్న 12 .జియస్‌టి సేవా కేంద్రాల్లో పన్ను చెల్లింపుదారుల వేలిముద్రలు లేదా ఐరిస్ స్కానర్‌నుపయోగించి బయోమెట్రిక్ ప్రామాణికతను పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే, పన్ను ఎల్లింపుదారులకు మరింత సులభంగా అందుబాటులో ఉండేలా, జియస్టఇయస్ ఆండ్రాయిడ్ డివైజ్(మొబైల్ ఫోన్లు లేదా టాబ్)లకు అనుకూలంగా ప్రత్యేకించి ఒక మొబైల్ యాప్ అభివృద్ధి చేసామని తెలిపారు. ఈ కొత్త యాప్ జీయస్కఎ కేంద్రాల్లోని బయోమెట్రిక్ ప్రామాణికత అధికారులు(బీఎఓ) ఇకపై ఎలాంటి హార్డ్‌వేర్ డివైజ్‌ల అవసరం లేకుండా పరిశీలన ప్రక్రియను పూర్తిచేస్తారని, ఈ కొత్త మొబైల్ యాప్ బీఎఓలకు లాగిన్ అవ్వడానికి అనుమతిస్తుందన్నారు. తద్వారా ఆధార్ వివరాలను నమోదు చేయడంతో పాటు, ముఖ ప్రామాణికత, పరిశీలన కోసం ఫోటో తీసుకోవడం లాంటి ప్రక్రియ ఒకేసారి నిర్వహిస్తారని తెలిపారు. రెండు దశల్లోనే వెరిఫికేషన్: గతంలో బయోమెట్రిక్ పరిశీలన ప్రక్రియ మూడు దశలుగా నిర్వహించేవారని, ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టిన వెరిఫికేషన్ విధానంలో కేవలం రెండు దశల్లోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# గాలిలోకి విసిరిన రాయి ఎక్కడ!
## నిత్యం వేధించే ప్రశ్నతో నూతన సంవత్సరంలోకి

### (2024 రౌండప్)

**- 2024లో ప్రపంచమంతా అనూహ్య పరిణామాలు, రాష్ట్రీయంగా, జాతీయంగా భారీ మార్పులు**
**- గతంలోంచి వర్తమానంలోకి ఆశగా అడుగులు**

**విజయవాడ.డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** గాలిలోకి వేగంగా విసిరిన ఓ రాయి ఎక్కడ పడిందో ఏమైందో,వెతుకులాడితే దొరకుతుందా ?దొరకదా! ఇది నిత్యం వేదించే ప్రశ్న,మనకు మనం రేపటికి విస్తరించేందుకు చేసే ప్రతి ప్రయత్నంలో ఓ లక్ష్యం అందంగా కన్పించినా,.గమ్యం మాత్రం దృశ్యాదృశ్యం కన్పిస్తోంది.ఇది జీవన గమనంలో సాదృశ్యమైన సత్యం,మనం రోజు చూసే అంశాల్లో మార్పును మనస్సు కోరుకుంటుంది.కాలం పరుగులు తీయండం సహజమనుకున్నా,ఓ కోలమానం పెట్టుకుని వర్తమానం నుంచి భవిష్యత్తులోకి వెళ్తాం.నేరవేరుతుందో లేదో తెలియని ఆకాంక్ష,ఆయినా నిర్భరంగా అడుగులు వేస్తాం.ఇక్కడే మనం ఓ విషయం గమనించాలి.“పాతనేను,కొత్త నేను నడుమ అస్సలు నేను’ అనే విషయాన్ని మరిచిపోతాం.మన అస్థిత్వాన్ని విస్మరించి, ఉహజనీత మవుతాం,జీవన సాగరంలో బతుకు నావను అలలను తోసుకుంటూ ముందుకు నడిపేస్తాం.అదిగో ఆ పరిస్థితుల్లోనే వస్తుంది“ నూతన సంవత్సర ఆగమన” తలంపు.ఒక 2024లో జరిగిన వన్నింటిని తలుచుకుంటే ఎక్కడో ఎదో కలుక్కుమంటుంది.రాష్ట్రీయం,జాతీయంగా,అంతర్జాతీయంగా ఎన్నో మార్పులు,అంతర్జాతీయంగా అనేక దేశాల్లో నెత్తుటి నరమేధాలు,పసితనం ఊసు మరువని వారిని సైతం తూటాల బలిచేసిన ఉదాంతాలు.జాతీయంగా అధికారం మళ్ళీ పాత కాపులే దక్కితే,ఉనికి కోసం ఉక్కిరి బిక్కిరి పోరు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ప్రతిపక్షనాయకుడిగా ఎదిగారు.ఎన్‌డిఎ కూటమి అప్రతిహత విజయాలకు ఇండియా అడ్డకట్ట వేస్తున్నా, బొక్కబోర్లా పడుతుంది.రాష్ట్రీయంగా, జాతీయ,అంతర్జాతీయం ప్రకృతి విపత్తులు. అనారోగ్య సమస్యలు లక్షల్లో ప్రజల ప్రాణాలను బెట్టుకున్నాయి. అంతర్జాతీయంగా ఆలోచిస్తే 2024లో ప్రపంచంలోని చాలా దేశాల రాజకీయ ముఖచిత్రాలు మారిపోయాయి. కొంతమంది నాయకులు మళ్లీ అధికారం చేజిక్కించుకుంటే.. మరికొన్ని దేశాల్లో ఉన్న నాయకులను ప్రజలు గద్దె దించేశారు. రెండుసార్లు గెలిచిన తర్వాత ప్రభుత్వ వ్యతిరేకతను పక్కకు నెట్టి నరేంద్ర మోదీ మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంతోకాలంగా బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా దేశం వదలి పలాయనం చేయాల్సి వచ్చింది. అదే టైంలో సర్వేలన్నీ తప్పని రుజువు చేస్తూ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ ఢంకా మోగిస్తే.. ప్రజాస్వామ్యానికి ఎంతో విలువనిచ్చే దక్షిణ కొరియాలో ఎవరూ ఊహించని విధంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇలా ఈ ఏడాది జరిగిన ఎన్నో రాజకీయ పరిణామాల గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ 47వ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రిపబ్లికన్ పార్టీ తరపున ఎన్నికల్లో నిలబడిన ఆయన ఏకంగా 312 ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లు సాధించగా.. ట్రంప్ ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమల హ్యారిస్ దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ నేతృత్వంలోనే బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ప్రత్యర్థి ఇండియా కూటమి నుంచి బలమైన పోటీ ఎదుర్కొన్నప్పటికీ.. బీజేపీ అద్భుతమైన విజయం సాధించింది. దీంతో ప్రపంచంలో బడా దేశాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా భారత్‌కు లాభం చేకూర్చే నిర్ణయాలే తీసుకోగలుగుతోంది. ప్రజాస్వామ్యానికి ఎంతో విలువనిచ్చే దక్షిణ కొరియాలో ఆ దేశాధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అనూహ్యంగా ‘ఎమర్జెన్సీ మార్షల్ లా విధించారు. విపక్షం పార్లమెంటును కంట్రోల్ చేస్తోందని ఆరోపించిన ఆయన ఈ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ ఎమర్జెన్సీ విధించిన కొన్ని గంటల్లోనే తొలగించారు. ఇది జరిగిన వెంటనే యూన్ సుక్ యోల్‌పై అభిశంసన తీర్మానం పెట్టిన పార్లమెంట్.. ఆయన్ను గద్దె దించేసింది. జర్మనీ పార్లమెంటులో ఆ దేశ ఛాన్సలర్ ఓలాఫ్ షోలాజ్ విశ్వాస పరీక్షలో ఓటమి పాలయ్యారు. మొత్తం 733 సీట్లున్న పార్లమెంటులో షోలాజ్‌కు మద్దతుగా కేవలం 207 ఓట్లు మాత్రమే లభించాయి. వ్యతిరేకంగా 394 ఓట్లు రాగా, 116 మంది ఓటు వెయ్యలేదు. జర్మనీ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవితం చేసే విషయంలో ఆ దేశ ఆర్థిక మంత్రితో షోలాజ్‌కు కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రిని షోలాజ్ తన కేబినెట్ నుంచి తొలగించారు. దీంతో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం కూలిపోయింది. ఈ క్రమంలో జరిగిన విశ్వాస పరీక్షలో షోలాజ్ ఫెయిలయ్యారు. యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్) ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఈ విజయం ఆ దేశ రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపు తెచ్చిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ లీడర్ రిషి సునక్‌ను ఓడించిన కీర్ స్టార్మర్ ఆ దేశ ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారు. దీంతో 14 ఏళ్ల తర్వాత తొలిసారి కన్జర్వేటివ్ పార్టీ ఆ దేశంలో ప్రతిపక్షం సీట్లో కూర్చోవలసి వచ్చింది. పదిహేనేళ్లపాటు బంగ్లాదేశ్‌ను ముందుండి నడిపించిన షేక్ హసీనాకు ఈ ఏడాది గట్టి షాక్ తగిలింది. స్వాతంత్ర్య సమరవీరుల వారసులకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో మొదలైన నిరసనలు.. పోరాటంగా మారి షేక్ హసీనా గద్దెను కదిలించాయి. చివరకు ఆమె ఆ దేశం నుంచి పారిపోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఆమె తప్పుకోవడంతో పదిహేనేళ్ల తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మరోసారి రాజకీయ రణక్షేత్రంలో డ్రైవర్ సీటెక్కింది. 2020 గల్వాన్ గొడవ తర్వాత భారత్‌చైనా సరిహద్దు సమస్య పెద్దదవుతూనే వచ్చింది. అయితే ఈ సమస్యకు కూడా 2024లో పరిష్కారం దొరికింది. రెండు దేశాల లీడర్ల సమావేశం తర్వాత.. ఈ ఏడాది డిసెంబరులో చైనాభారత్ ఆరు పాయింట్ల ఒప్పందం చేసుకున్నాయి. భారత భద్రతా సలహాదారు అజిత దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది మరోసారి రష్యా ఎన్నికలు గెలిచిన వ్లాదిమిర్ పుతిన్.. ఆ దేశంపై తన పట్టు ఇంకా బలంగానే ఉందని నిరూపించుకున్నాడు. ఈ ఆరేళ్ల టర్మ్ కూడా పూర్తి చేస్తే.. రష్యా అధ్యక్షుడిగా అత్యధిక సమయం సేవలందించిన నేతగా జోసెఫ్ స్టాలిన్‌ను కూడా పుతిన్ అధిగమిస్తాడు. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లలో పుతిన్‌కు 87 శాతం లబించాయి.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ (ఫ్లల) ఈ ఏడాది జూన్ నెలలో ఉత్తర కొరియాలో పర్యటించారు. పుతిన్ కోసం నార్త్ కొరియా లీడర్ కిమ్ జాంగ్ ఉన్ రెడ్ కార్పెట్ పరిచారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు మద్దతు లభిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో నార్త్ కొరియాలో పుతిన్ పర్యటించడం కీలకంగా మారింది.

## దుర్గమ్మ ఆలయానికి ఇంచార్జి ఇఓగా రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 31, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇన్‌చార్జ్ ఇఓగా రామచంద్ర మోహన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాష్ట్ర దేవదాయ శాఖలో అదనపు కమీషనర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఇప్పటివరకు ఇఓగా పనిచేసిన కెఎస్ రామారావు పదవీ విరమణ చేసి రామచంద్రమోహన్ కు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మవారి దర్శనం చేసుకుని వేదపండితులతో వేదాశీర్వచనాలు తీసుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించారు. దుర్గమ్మవారిని మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఇఓ కె శ్యామలరావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దర్శన ఏర్పాట్లు చేసి న అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం 2వరోజు లెక్కించగా రు2కోట్ల పది లక్షల 58వేల 165లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 120 గ్రాములు, వెండి 10 కెజిల 535 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు 98, సౌదీ 535 రియాల్స్, యూరోలు 20, యుఎఇ 60 దిర్హమ్స్, కెనడా 5 డాలర్లు, సింగపూర్ 44 డాలర్లు, మలేషియా 10 రింగేట్లు కూడా కానుకలుగా భక్తులు సమర్పించారు. సోమవారం హుండీలెక్కింపుల్లో వచ్చిన కానుకలతో కలిపి రెండురోజుల లెక్కింపుల్లో మొత్తం రు.4కోట్ల 81లక్షల, 24వేల 327ల నగదు, విదేశీ కరెన్సీ 634 డాలర్లు, ఆస్ట్రేలియా పది డాలర్లు, కువైట్ 1/2 దీనార్లు, ఉగాండ 1000 పీర్లింగ్స్, యూరోలు 30, 5 ఇంగ్లాండ్‌పౌండ్లు, 1కతార్ రియాల్, యుఎఇ 65 దిర్హమ్స్, స్కాట్‌లాండ్ 20 పౌండ్లు, కెనెడా 55 డాలర్లు, సింగపూర్ 59డాలర్లు, లభించాయి. కార్యక్రమాన్ని ఇఓ, డిప్యూటి ఇఓలు పర్యవేక్షించగా ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్, సేవాదారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. గొల్లపుడిలోని కంచికామకోటిపీఠం కు చెందిన నాట్యాచార్యులు వి పద్మావతి నేతృత్వంలో గణేశ పంచరత్నంరి ఇందరికి అభయమ్ము నిచ్చుచేయి, భో శంభో, జగడపు చనవుల జాజర, తందనాన, వేంకట రమణనె బారో, తెలిసితే మోక్షము, ఋుహి ముకుందేతి, చూడరమ్మ సతులార, వేడుకుందామా తదితర కీర్తనలను రాగయుక్తంగా ఆలపించి అలరించారు. ఇక రెండవ కార్యక్రమంగా విశాఖకు చెందిన నాట్యాచార్యులు సాహితీ రుక్మిందర్ నేతృత్వంలో వినాయకకౌతం, రామాయణశబ్దం, మూషిక వాహనం, అష్టలక్ష్మి స్తోత్రం, జతిస్వరం, సత్యదేవుని కీర్తన, బ్రహ్మాంజలి, ఒకపరి ఒకపరి, శ్రీ రాఘవం అప్రమేయం అంటూ సాగిన కీర్తనలకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు.



టిటిడి ఇఓ శ్యామలరావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

## డిఆర్ఎం పోస్టులు మరో ఇద్దరిని వరించిన వైనం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 31,ప్రభాతవార్త** గుంటూరు డిఆర్ఎంగా నియమితులైన ఆనంద్ మధుకర్,రాయిపూర్ డిఆర్ఎంగా నియమితులైన కోగంటి సాంబశివరావులకు డిఆర్ఎం పోస్టుల పట్ల ఇష్టం ఉందో లేదో తెలియదు కానీ వారి నియామకాలను రైల్వే బోర్డు మాత్రం రద్దు చేసి వారిద్దరి స్థానంలో మరో ఇద్దరు కొత్త వారికి అవకాశం కల్పించింది. రైల్వేలో ఉద్యోగం వస్తే చాలురా బాబూ అని ఆరాటపడే యువత తమ లక్ష్యాన్ని సాధించేందుకు లక్షలకు లక్షలు వెచ్చించి సుదూర ప్రాంతాలకు వెళ్లి సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకుని రైల్వేలోని గ్రూప్-డి,గ్రూప్-సి ఉద్యోగాలను అతికష్టం మీద సాధిస్తున్న నేటి యువతను మనం కండ్ల ముందు చూస్తున్నాం. అలాంటిది క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి (రైల్వేబోర్డు) మధ్య ప్రధాన సంధానకర్తగా సమన్వయ కర్తగా వ్యవహరించే రైల్వేలోనే అత్యంత కీలకమైన డివిజనల్ రైల్వే మేనేజర్(డిఆర్ఎం)పోస్ట్ ఏ నూటికో కోటికో ఒక్కరికి దక్కుతుంది. పుట్టిన తేదీ ప్రాతిపదికన లభించే ఆ అవకాశం నిబంధనలు ప్రకారం ఒక్కరోజు అటుఇటు అయిన డిఆర్ఎం పోస్ట్ చేజారిపోతుంది. అర్హులైన ఇద్దరు అధికారులకు అంతటి కీలకమైన పోస్ట్ వరించిన ఆ ఇద్దరు అధికారులకు డిఆర్ఎం పోస్ట్ పట్ల ఆసక్తి(ఇష్టం) లేకపోవడంతో సదరు అధికారులు ఆసక్తి లేదని తెలపడంతో వారి స్థానంలో మరో ఇద్దరు అధికారులకు డిఆర్ఎం పోస్టులు తలుపుతట్టాయి. దేశవ్యాప్తంగా 23డివిజన్లకు కొత్త డిఆర్ఎంలను నియమిస్తూ రైల్వే బోర్డు డిసెంబరు 26న ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తొలి రోజే 95శాతానికి పైగా పూర్తి

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని అత్యంత పక్కాగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మంగళవారం 12 గంటల సమయాని కల్లా 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యింది. సచివాలయ ఉద్యోగులు గంటల వ్యవధిలోనే పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఏదైనా నెలలో 1వ తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్ల పంపిణీ చేపడుతోంది. కొత్త సంవత్సరం నేపథ్యంలో జనవరి 1వ తేదీన ఇవాల్సిన పింఛన్లను కూడా ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీనే అందిస్తోంది. జనవరి నెలకు సంబంధించి 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఒక్క పూటలోనే అత్యధిక శాతం మందికి పింఛను అందించేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ నెలతో కలిపి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రూ. 20 వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసింది. కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగా ఈనెల 5,402 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేశారు. అంతేకాదు 3 నెలలుగా పింఛన్ తీసుకోని 50 వేల మందికి కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఈ నెలలో ఒకేసారి అందిస్తున్నారు. దీనికి తోడు ఇంటి వద్దనే పింఛన్లు అందించాలనే నిర్ణయాన్ని పక్కాగా అమలు చేస్తోంది. సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు అంజేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల మాత్ర ఇంటి వద్దనే అందడం లేదనే ఫిర్యాదులు అప్పుడప్పుడు వస్తున్నాయి. దీన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు అధికారులు సాకేంతికత ద్వారా దీనిపై పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 63,34,732 మంది పింఛను లబ్దిదారుల ఇళ్లను జియో ట్యాగ్ చేశారు. దీని ద్వారా పింఛన్ల పంపిణీ వారి ఇళ్ల వద్ద జరుగుతుందా లేదా అనేది రియల్ టైమ్ లో పరిశీలిస్తున్నారు. జియో కో ఆర్డినేట్స్ అనాలసిస్ ద్వారా ఏ జిల్లాలో, ఏ ప్రాంతం, ఏ గ్రామంలో ఎంత వరకు ఇళ్ల వద్ద పంపిణీ జరుగుతుంది అనేది కూడా తెలుసుకుంటున్నారు. ఇంటినుంచి 300 మీటర్ల లోపు ఎంత మందికి పింఛన్లు ఇచ్చారు....300 మీటర్ల కంటే దూరంలో ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు అనేది కూడా రియల్ టైమ్ లో తెలుస్తోంది. దీన్ని విశ్లేషించి అధికారులు సేవలు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. డిసెంబర్ 31 తేదీ జరుగుతున్న పింఛన్ల పంపిణీలో మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం 91 శాతం పెన్షన్లు పంపిణీ చేయగా, అందులో 93 శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల లోపే పింఛన్లు అందించారు. అంటే అత్యధిక శాతం మందికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేశారు.

మిగిలిన కొద్ది శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల దూరంలో పింఛన్ల పంపిణీ జరిగినట్లు నివేదిక వెళ్లడిస్తోంది. అల్లూరి సీతారామరాజు వంటి కొన్ని ఏజెన్సీ జిల్లాల్లో సిగ్నల్స్ సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మొత్తంగా చూసుకుంటే... ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు అవుతుందని అధికారులు చెబుతున్నారు. లబ్దిదారుల సంతృప్తే ముఖ్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెప్పడంతో అధికార యంత్రాంగం ఆ దిశగా కృషి చేసింది. ప్రజల సంతృప్తి తెలుసుకునేందుకు సిఎం సూచనల మేరకు సాకేంతికతను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు దాష్ బోర్డు ద్వారా సిఎం పింఛన్ల పంపిణీతో పాటు....ఇళ్ల వద్దే పంపిణీ జరిగే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తున్నారు. సిగ్నల్ సమస్య ఉన్న చోట మినహా... మిగిలిన అన్ని చోట్లా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అందజేయాలనే ఆలోచనను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికి లభించిన సమాచారాన్ని అనుసరించి రోజులు 95శాతం పైగా సామాజిక పెన్షన్లు పంపిణీ మంగళవారం సాయంత్రానికి జరిగింది.

## హ్యాపీ న్యూ ఇయర్ 2025 సంబరాలు షురూ!

**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో** 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పట్టణ కేంద్రాలే కాకుండా, పల్లెల్లో కూడా మంగళవారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల కేంద్రాల్లో అయితే ఎటు చూసినా సందడి నెలకొంది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ప్రధాన వీధులు జనంతో కిటకిటలాడాయి. బొకేల షాపుల వద్ద పండ్ల దుకాణాల వద్ద వస్త్ర దుకాణాల వద్ద మంగళవారం ఎక్కడ చూసినా జనం గుంపులు, గుంపులుగా కనిపించారు. కొత్త సంవత్సరంలో కొత్త దుస్తులు తొడగాలన్న ఆశతో కొన్ని ప్రాంతాల్లో వివిధ వస్త్ర అంగళ్లల్లోకి వెళ్లి కొనుగోలు చేశారు. పేద వర్గాలకు చెందిన వారు రోడ్డు సైడ్ ఉన్న వస్త్ర దుకాణాల్లో కొనుగోలు చేసేందుకు యత్నించారు. పాత సంవత్సరంకు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజల్లో పండుగ వాతావరణం నెలకొంది. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇటీవలే మరణించడంతో దేశ వ్యాప్తంగా సంతాప దినాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నివాసాల వద్ద న్యూ ఇయర్ వేడుకలు బుధవారం రోజు కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంది. సంతాప దినాల్లో కేకులు కట్ చేయరాదని కూడా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని ప్రధాన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతల ఇళ్లు బుధవారం రోజు కిటకిటలాడే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలను, రెండు ఎంపి స్థానాలను తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి చేజిక్కించుకుని సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులపై ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎక్కువ భాగం ఉంది. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితలపై ఎక్కువ బాధ్యత ఉంది. వారిపై జిల్లా ప్రజలు ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రగతిబాటలో నడిచేందుకు కొత్త సంవత్సరం 2025లో ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు ఎమ్మెల్యేలు, ఎంపిలు, గట్టి చర్యలు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల కొత్త సంవత్సరంలో చర్యలు తీసుకుని జిల్లా ప్రగతికి బాటలు వేస్తామని ఆశిద్దాం. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా ప్రతినిధుల అలసత్వ వైఖరిని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు ప్రతిపక్ష పార్టీలైన వైసీపీ, సిపిఐ, సిపిఎం పార్టీలు తదితర ప్రజా, కార్మిక సంఘాలు కొత్త సంవత్సరంలో తనదైన శైలిలో ముందుకెళ్లే అవకాశం ఉంది.

ప్రతిపక్షమైన వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్ నేతృత్వంలో ఆ పార్టీ నేతలు ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించాల్సిన అవసరం ఉంది.



నూతన సంవత్సరం సందర్భంగా అంగళ్ల వద్ద కిటకిటలాడుతున్న జనం

1-1P0g7exHMNWJQE.qxd:1-1P0g7exHMNWJQE.qxd 01/01/01 10:06 AM Page 1



# నేటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసం

## విజయవంతం చేయాలని అధికారులకు

### మంత్రి పొన్నం ఆదేశం



**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నేటి(బుధవారం) నుంచి ఈ నెల 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జేటిసిలు, డీటీసిలు, ఆర్టీవోలు, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా వర్క్‌షాప్‌లు, సెమినార్లు నిర్వహించి డ్రైవర్లకు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి.. కంటి చెకప్ క్యాంప్ లు నిర్వహించాలన్నారు. రోడ్డు భద్రతా మాసంలో పోలీస్‌లు, విద్యాశాఖ ఇతర విభాగాలు భాగస్వామ్యం కావాలని.. రవాణా శాఖ యూనిఫాం ఉద్యోగులు కొత్త లోగో ను ధరించాలన్నారు. ట్రాఫిక్ అవేర్నెస్‌పై రవాణా శాఖ అధికారులు ప్రతి నెలల్లో నాలుగు స్కూల్స్ సందర్శించి అవగాహన కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్టీసీలో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.

**ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

ప్రజా పాలన ప్రభుత్వం 2024 సంవత్సరం పూర్తి చేసుకొని 2025 సంవత్సరం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రజలకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రవాణా శాఖ మంత్రిగా మీ అందరూ సురక్షిత ప్రయాణం చేయాలని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రాణాపాయం లేకుండా ఇతరులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని .. మద్యం తాగి వాహనాలు నడపరాదని... మీ జీవితాల్లో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో పంచుకునే విధంగా ఉండాలని.. అందరికీ శుభం జరగాలని కోరుకుంటూ..2025 సంవత్సరం మీ అందరికీ మంచే జరగాలని.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎంపి మల్లు రవి కృతజ్ఞతలు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతి నిధుల సిఫారసు లేఖల అనుమతి సమస్యను పరిష్కరించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపి మల్లు రవి కృతజ్ఞతలు తెలిపారు. ఏపి సిఎం చంద్రబాబునాయుడుకి లేఖ రాసి సమస్యను పరిష్క రించి నందుకు తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీల తరపున సిఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. సిఎం చొరవతో శ్రీవారి దర్శనాల సమ స్యతోపాటు తెలుగురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు బలపడతాయని అభిప్రా యం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న కృషిని అభినందించారు.



సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ సుబుకోట, కన్వీనర్ సాగర్ లగిశెట్టి తదితరులు

## 3వ తేదీ నుంచి 5 తేదీ వరకు

# 'తెలుగు ఎన్నారై గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్'

### హాజరుకానున్న తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఏపిటిఏ)ఆధ్వర్యంలో ఈనెల 3నుంచి 5వరకు హైటెక్స్‌లో తెలుగు ఎన్నారైల గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ జరగనుంది. దీనికి ఏపీ సిఎం,చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం, రేవంత్‌రెడ్డి, సినీనటుడు చిరంజీవి లు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ డాక్టర్ సుబు కోట, కన్వీనర్ సాగర్ లగిశెట్టిలు వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈసదస్సుకు నార్త్ అమెరికా,యూరప్, ఇండియా, మిడిల్ ఈస్ట్ , ఈసియా వంటి దేశాల నుంచి వెయ్యింది భారతీయ సంతతికి చెందిన పారిశ్రామిక వేత్తలు ఆపల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో కలవండి -సహకరించండి- సృష్టించండి అప నినాదంతో నిర్వహిస్తున్నామని మొత్తం 42సెషన్లలో వందమంది స్పీకర్లు, ప్యానలిస్టుల ప్రసంగం ఉంటుందన్నారు. మూడురోజులపాటు జరిగే ఈకార్యక్రమంలో మొదటిరోజు జనవరి 3న ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని 4న జరిగే సదస్సుకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, 5న జరిగే ముగింపు వేడుకలకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథులుగా హాజరువుతారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కాన్ఫరెన్స్ సెక్రటరీ తేజ్‌పాక్యాల, ట్రెజరర్ మధు పుల్లి, రమేష్ తూము, వినయ్ వెలివల తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు రద్దు

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ మన్మోహన్‌సింగ్ స్మృత్యర్థం వారం రోజులు సంతాప దినాలుగా పాటిస్తున్నందున నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నానని అసెంబ్లీ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన మన్మోహన్ సింగ్ గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత తెలంగాణ బిడ్డలదని పేర్కొన్నారు. జనవరి 3వ తేదీ వరకు సంతాప దినాలు ఉన్నందున న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు దూరంగా ఉంటున్నానని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు రద్దు చేసుకున్నామని తెలిపారు. జనవరి 1, 2025న వికారాబాద్ నియోజకవర్గ, జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి నివాసానికి రావద్దని, తాను కూడా అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు.



కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి సీతక్క

# ప్రభుత్వపరంగా అండగా ఉంటాం

### తల్లి లేనిలోటు పూడ్చలేం: మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 31, ప్రభాతవార్త:** సికిందరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ వేగంగా కోలుకునేందుకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని స్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం కిమ్స్ ఆసుపత్రికి చేరుకున్న మంత్రి సీతక్క శ్రీతేజ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అతనికి అందుతున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. ఒకవైపు తల్లిని కోల్పోయిన శ్రీతేజ్ ప్రాణాలతో పోరాడుతున్నాడని, ఇది ఎంతో బాధాకరం అన్నారు. బాలుడికి తల్లి లేనిలోటు పూడ్చలేనిదని అన్నారు. వారి కుటుం బానికి ప్రభు త్వం అన్ని వేళలా అండగా ఉంటుందని అన్నారు. కిమ్స్ వైద్యులు శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నారని నూతన సంవత్సరం వేళ బాలుడు త్వరగా కోలు కోవాలని భగవం తుని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.

**డ్రగ్స్‌ను ధ్వంసం చేద్దాం : మంత్రి సీతక్క**

డ్రగ్స్‌ను ధ్వంసం చేద్దాం ఆరోగ్య తెలంగాణను నిర్మించుకుందామని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, యువతీ యువకులకు ఉద్యోగులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత వ్యసనాలను విడిచిపెట్టి నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని, అప్పుడే జీవితంలో వెలుగులు పూస్తాయన్నారు.

# ట్రేడింగ్‌లో మోసపోయి యువకుడి ఆత్మహత్య

**వీణవంక, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి రిషివర్ధన్ (23) అనే యువకుడు ఆన్ లైన్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్లో మోసపోయి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ తోట తిరుపతి కథనం మేరకు .. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి ఉమ, సృజన్ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు రిషివర్ధన్ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. రిషివర్ధన్ ఆన్ లైన్ ట్రేడింగ్ స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టగా దానిలో లాస్ వచ్చిందని కంపెనీ వారు ఇంకా డబ్బులు పెట్టాలని ఒత్తిడి చేయడంతో మోసపోయానని గ్రహించాడు. దీంతో ఆ యువకుడు తల్లిదండ్రులకు తెలిస్తే కోపం చేస్తారని సూసైడ్ నోట్‌రాసి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడిన బిజెపి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. గడిచిన 2024 తెలంగాణ బిజెపికి మధురస్మృతులను మిగిల్చిందన్నారు. ఈ యేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో బిజెపి 8 పార్లమెంట్ సీట్లు గెలిచింది. ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజెపికి మీరు అందించిన మద్దతు వల్ల మోడీ 3.0 ప్రభుత్వంలో తెలంగాణ మెరుగైన భాగస్వామ్యం పొందిందన్నారు. రాష్ట్రంలో పోలయినటువంటి మొత్తం ఓట్లలో 77,43,947 ఓట్లను సొంతం చేసుకున్న బిజెపి, 36 శాతం ఓట్లతో తెలంగాణవ్యాప్తంగా గణనీయమైన ప్రభావం చూపిందన్నారు. బిజెపిని తెలంగాణ ప్రజలు ఒక ప్రత్యామ్నాయ శక్తిగా చూస్తున్నారు. బిజెపికి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నరేంద్రమోడీ సుపరిపాలన, అభివృద్ధి లక్ష్యాలకు తోడు రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ, బాధితులకు భరోసానిస్తూ, బిజెపి ప్రజల ఆదరాభిమానాలను సొంతం చేసుకుంది. బిజెపి పట్ల మీరు చూపిస్తున్న ఈ ఆదరాభిమానాలు 2025లోనూ కొనసాగుతాయని ఆశిస్తున్నాను. 2025 లో ప్రజలందరికీ మంచి చేకూరాలని, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.



# కిలో రూ.5కు పడిపోయిన టమాటా

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులను టమాట నిండా ముంచింది. తుఫాన్ వల్ల పడిన వర్షాలతో తెలంగాణలో టమాట పంట దిగుబడి తగ్గినా, అందుకు అనుగుణంగా రేటు పెరగపోగా, ఉన్న ధరలు కూడా పడిపోయాయి. రాష్ట్రంలోని టమాలు సాగు చేసే ప్రాంతాల్లో ప్రధానంగా వరంగల్ జిల్లాలోనూ టమాట ధర పతనమైంది. నెల క్రితం ఇక్కడ కిలో 150 రూపాయలు పలికిన ధర ఇప్పుడు 5 రూపాయలకు పడిపోయింది. దీంతో రైతులు టమాటలను రోడ్లపై పారబోస్తున్నారు. ఆరుగాలం శ్రమించి లక్షలాది రూపాయల మేర ఖర్చు చేస్తే, కనీసం కూలి కూడా గిట్టుబాటు కావడంలేదని పలువురు రైతులు వాపోతున్నారు. రవాణా ఛార్జీలు కూడా రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టమాటా ధరల హెచ్చు తగ్గులతో రైతన్నలలో ఆందోళన నెలకుంది. ఇక హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు దిగుమతి అయ్యే మదనపల్లి, కర్నూలు తదితర ప్రాంతాల్లో సైతం టమాట ధరలు పతనమయ్యాయి. తిరుపతి జిల్లా మదన పల్లి మార్కెట్‌లో టమాట ధర పతనమైంది. మదనపల్లికి బెస్ట్ క్వాలిటీ టమాట రావడం లేదంటూ వ్యాపారులు రావడం లేదు. దీంతో కిలో టమాట ధర పది రూపాయలకు పడిపోయింది.

మదనపల్లి తర్వాత టమోటా అత్యధికంగా పండించేది కర్నూలు జిల్లాలోనే. ఈ జిల్లాలో కిలో టమాట ధర ఐదు రూపాయల నుంచి 10 రూపాయలు పలుకుతుంది. ఈ ధర వల్ల రైతుల రవాణా చార్జీలకు కూడా సరిపోదు. చేసిన కష్టము పెట్టిన పెట్టుబడి వృథాగా పోయిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# కొత్త సంవత్సరంలో ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలి

### మంత్రి సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరంలో ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

లక్ష్య సాధనకు ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తూ, అస్తిత్వం ప్రసాదించిన ఈ జీవితాన్ని ఆనందంగా స్వీకరించడమే అర్థవంతమైన జీవితమని మంత్రి అన్నారు. యువత తమ అభిరుచులు, ఇష్టాయిష్టాలు, సామర్థ్యం మేరకు లక్ష్యాలను నిర్ధారించుకుని, ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని మంత్రి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఎజెండాగా సంక్షేమంలో స్వర్ణయుగం ఆవిష్కరించేందుకు గొప్ప సంకల్పబలంతో కార్యాచరణను అమలుచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# 2024లో ఆపరేషన్ నన్హే ఫరిస్తే కింద 1,385 మంది పిల్లలను రక్షించిన ఆర్‌పిఎఫ్


**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 31, ప్రభాత వార్త:** రైల్వే ఆస్తులను కాపాడడం, ప్రయాణికులకు భద్రత, రక్షణ అందించడంలో 2024లో రైల్వే రక్షణ దళం చేసిన కృషి ఎంతో గొప్పదని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు దక్షిణ మధ్యరైల్వే వారు సాధించిన వివిధ అంశాల గురించి మంగళవారం వెల్లడించారు. మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమీషనర్ అరోమా సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో రైల్వేప్రాంతంలో నేర కార్యకలాపాలు సాగిస్తున్న, రైల్వే ఆస్తులు, ప్రయాణీకుల వస్తువులను దొంగిలించే నేరస్థులకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేయడమనే ప్రధాన లక్ష్యంతో పని చేస్తోందన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ రైల్ సురక్ష ద్వారా, ఆర్‌పి (యుపి) చట్టంలోని నిబంధనల ప్రకారం ఆర్.పి.ఎఫ్367 కేసుల్లో 674 మంది నేరస్థులను అరెస్టు చేసి రూ. 83,31,184 విలువైన రైల్వే ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆపరేషన్ యాత్రి సురక్ష కింద ఆర్.పి.ఎఫ్ 460 మంది నేరస్థులను అరెస్టు చేసి జి.ఆర్.పి సమన్వయంతో చోరీకి గురైన రూ. 317 కోట్ల విలువైన సొత్తును స్వాదీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఘటనలో వారిపై 500 కేసులు నమోదు చేశారు. దొంగతనానికి గురైన రూ.3.17 కోట్ల విలువైన సొత్తును స్వాధీనపర్చుకోవడం, సంబంధించిన వారిపై 500 కేసులు నమోదు చేశామన్నారు. 'ఆపరేషన్ నన్హే ఫరిస్తే' కింద, వివిధ కారణాలతో ఇంటి నుండి తప్పిపోయిన, పారిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లి తండ్రులకు అప్పగించడం అనే ఉన్నతమైన కార్యక్రమం ద్వారా 1385 మంది పిల్లలు (240 మంది బాలికలతో సహా) ఆర్.పి. ఎఫ్ ద్వారా రక్షించడం జరిగిందన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఆపరేషన్ ఆహ్ట్ ద్వారా ఆర్.పి.ఎఫ్ 264 మంది మానవ అక్రమరవాణా దారుల బారి నుండి 476 మంది బాలురలను మరియు 15 మంది బాలికలను రక్షించిందన్నారు. అదేవిదంగా రైల్వేల ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆర్.పి.ఎఫ్ ఆపరేషన్ నార్కోస్ కింద 111 కేసుల్లో మొత్తం 127 మంది గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి రూ. 5,02,33,060, విలువ చేసే 2,311.31 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** 2024 సంవత్సరం నా రాజకీయ జీవితంలో కీలకమైనది, మరవలేదని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ యేడాది నాయకులు, తోటి రాజకీయ మిత్రులు, స్నేహితులు, మీడియా ప్రోత్సహం నాకు జీవితాంతం గుర్తుంటుందని, యేడాదిలో ఎన్నో విజయాలు, ఎన్నో అనుభవాలు సాధించామన్నారు. 2024 నా జీవితంలో చాలా ముఖ్యమైన సంవత్సరం, ఒక రాజకీయ నాయకుడిగా చట్టసభలో అడుగుపెట్టినా, ఒక కాంగ్రెస్ కార్యకర్తగా గొప్ప పిసిసి పదవిలో రాష్ట్ర అధ్యక్షులుగా అడుగు వేసినా అన్నారు. ఇది నా జీవితంలో అత్యంత గొప్ప సంఘటన అన్నారు. నాకు అన్ని విధాలుగా సహకారాన్ని అందించిన ఏఐసిసి, టిపిసిసి పెద్దలకు, నాకు రాజకీయ తోడ్పాటు అందించిన రాష్ట్ర నాయకుల సహకారాన్ని ఎన్నటికి మరువలేనని అన్నారు. కొత్త సంవత్సరంలో విజయాలు సాధించాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని అన్నారు.

# 'ప్రజావాణి'లో బాధితుడికి వీల్‌చైర్ అందజేత



ప్రజావాణిలో బాధితుడికి వీల్‌చైర్ అందిస్తున్న చిన్నారెడ్డి, దివ్య తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 31, ప్రభాతవార్త:** పక్షవాతంతో కాలు చేయి పనిచేయడం లేదంటూ తనకు సహాయం చేయాలంటూ ప్రజా వాణిలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య వీల్‌ఛైర్ అందించి అండగా నిలిచారు. దీంతో ఆ వ్యక్తి ఎంతో సంతోషానికి గురయ్యారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా వాణిలో వీల్‌ఛైర్‌ను అందిం చారు. హైదరాబాద్ కాటేదాన్ టీఎంజీ కాలనీకి చెందిన ఎన్ శేఖర్ ప్రైవేటు కంపెనీలో వాచ్‌మన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో అతనికి అనారోగ్య సమస్యలు రావడంతో పక్షవాతంతో కుడికాలు, కుడిచేయి పనిచేయకుండా పోయాయి. అయితే తన సమస్యను వివరించుకునేందుకు మొదటి సారిగా మంగళవారం ప్రజావాణికి వచ్చారు. శేఖర్ నడవలేని స్థితిని గమనించిన చిన్నారెడ్డి ప్రజావాణి ద్వారా అతనికి వీల్‌ఛైర్‌ను అందించారు. దీంతో శేఖర్ ఎంతో ఆనందానికి గురయ్యారు. తన సమస్యను గమనించి తనకు వెంటనే వీల్‌ఛైర్ అందించిన చిన్నారెడ్డి, దివ్యలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి, జగన్, సాయి, సహదేవ్, శేష తదితరులు పాల్గొన్నారు.

**'ప్రజావాణి'కి అందిన దరఖాస్తులు 354**

మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో 354దరఖాస్తులు అందాయి.ప్రజావాణి ఇంచార్జి డా.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలు ప్రజల నుంచి అర్జీలను స్వీక రించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మంగళవారం ప్రజావాణిలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి 141 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 71 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 42 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 100 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.

# మరో 5 మార్కెట్ యార్డులకు కొత్త కమిటీలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 5 వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతనంగా పాలకవర్గాలను నియమించినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. వీటితో కలిపి ఇప్పటి వరకూ 145 వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్తగా పాలకవర్గాలను నియమించినట్లు అయిందని వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. రాష్టంలోని ఆదిలాబాద్ జిల్లా ఇందర్‌వల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, మంచిర్యాల జిల్లా జన్నారం వ్యవసాయ మార్కెట్ యార్డు, సూర్యాపేట్ జిల్లా కోదాడ వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్దపల్లి జిల్లా రామగుండం వ్యవసాయ మార్కెట్ యార్డు, జిల్లా కేంద్రంలోని కామారెడ్డి వ్యవసాయ మార్కెట్‌యార్డులకు కొత్త ఛైర్మన్, వైస్ ఛైర్మన్లతో పాటు, డైరక్టర్లను నియమించినట్లు తెలిపారు.

# ఐఎఆర్‌ఐ డైరెక్టర్ శ్రీనివాసరావు నియామకం సరైనదే

### వ్యవసాయ పరిశోధన మండలి స్పష్టీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఎఆర్ఐ), హైదరాబాద్ డైరెక్టర్‌గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాస రావు నియామకం సరైనదేనని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) స్పష్టం చేసింది. శ్రీనివాసరావు నియామకంపై వచ్చిన ఆరోప ణలు పూర్తిగా నిరాధారమని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఒక ప్రకటనలో గతంలో ఐఎఆర్ఐ డైరెక్టర్ పదవి భర్తీ విషయంలో అనుసరించిన నిబంధనల ప్రకారమే శ్రీనివాసరావును నియమించడం జరిగిందని తెలిపింది. అధికారిక విధుల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న సమయంలో సదరు అధికారిని రిలీవ్ చేయడానికి నిబంధనలు అనుమతిస్తున్నాయని పేర్కొంది. శ్రీనివాస రావు జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ అకాడమీ (నార్మ్) డైరెక్టర్ పదవి నుండి అధికారికంగా రిలీవ్ అయిన తర్వాతే భారత్ వ్యవసాయ పరి శోధన సంస్థ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారని వెల్లడించింది. పరిశోధన మండలి పాలకసభ్యుడు ఒకరు ఈ నియామకంపై ప్రధానికి ఫిర్యాదు చేశారని వివరించింది. ఇందులో ఎంతమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది.

# చేపల విక్రయానికి సంచార వాహనాలు సిద్ధం

### కేంద్ర మత్స్య యోజన పథకానికి అనుసంధానం

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మహిళల కోసం ప్రభుత్వం సంచార చేపల విక్రయ వాహనాలను సిద్ధం చేస్తోంది. చేపల విక్రయంతో పాటు, నోరూరించే చేపల వంటకాల తయారీకి అవసరమైన మెళుకువలను కూడా అందిస్తోంది. సంచాల చేపల విక్రయ వాహనంలో ఉదయం చేపలను విక్రయించేలా ఏర్పాట్లు చేస్తోంది. తదుపరి అదే వాహనంలో సాయంత్రం చేపల వంటకాలను తయారు చేసి విక్రయించే విధంగా వాహనాలను ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు.కొత్త సంవత్సరంలో 3న ఈ 32 వాహనాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రారంభిం చేం దుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా జిల్లాకు ఒకటి చొప్పున మొత్తం 32 వాహనాలను మహిళల కోసం ప్రత్యేకంగా తయారు చేస్తున్నా రు. ఒక్కో వాహనం 10 లక్షల రూపాయలు వ్యయం అవుతుండగా, వీటిని కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకంతో అనుసం ధానం చేయనున్నారు. దీని వల్ల 60 శాతం సబ్సిడీతో రూ 4 లక్షలకే మత్స్య విక్రయ వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. కాగా సంచార చేపల విక్రయం కోసం అధికారులు మహిళలకు శిక్షణ కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించారు.



# కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చి ప్రజలు మోసపోయారు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి మోసపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలు గంపెడాశలతో రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇది ప్రభుత్వమేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. 75వ రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు ఎంత అధికారం ఉంటుందో గ్రామపంచాయతీకి కూడా అంతే అధికారం ఉంటదని రాజీవ్ గాంధీ చెప్పారు. కానీ, కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణలో రాజీవ్ గాంధీ మాటకు విలువలేకుండా పోయిందన్నారు. రాజీవ్‌గాంధీ బతికుంటే రేవంత్ రెడ్డి పాలనను చూసి కన్నీరుమున్నీరు అయ్యేవారని, రాష్ట్రాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు. సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిల పదవికాలం ముగిసినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం లేదన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతుందని, కార్యదర్శులు వాళ్ల సొంత డబ్బులతో గ్రామాల్లో చిన్నచిన్న పనులు చేయిస్తున్నారన్నారు. గ్రామాల్లో ఎక్కడా చూసినా కూడా చెట్లు ఎండిపోతున్నాయి. మురికి కాలువల నుండి మురుగు వాసన, దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని, ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో చూస్తే ఏవిధంగా ఉందో కనబడుతలేదా? అంటూ ప్రశ్నించారు.

1-1pg10.qxd:1-1pg10.qxd 01/01/01 9:20 AM Page 1





# ఖేల్ రత్నకు నా పేరు పరిశీలించండి

## -భారత్ అగ్రశ్రేణి ఆర్చర్ జ్యోతి సురేఖ

**ఢిల్లీ:** దేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు తన పేరును పరిశీలించాలని భారత్ అగ్రశ్రేణి ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర క్రీడల మంత్రి మాన్‌సుఖ్ మండవీయకు సురేఖ లేఖ రాసింది. ఆర్చరీ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ స్వర్ణ పతకాలతో అత్యంత అరుదైన రికార్డును సురేఖ సొంతం చేసుకుంది. ప్రపంచ ఆర్చరీ చరిత్రలో ఈ ఘనత సాధించిన మూడో క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది.గత 14 ఏళ్లుగాఆర్చరీలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ తాను 62 పతకాలు సాధించినట్లు ఆ లేఖలో పేర్కొంది. ఆసియా క్రీడల్లో 5 బంగారు పతకాలు గెలిచానని, అలాగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 8 పతకాలే కాకుండా, ప్రపంచ క్రీడడలు, ప్రపంచ కప్‌లలో మరెన్నో పతకాలు సాధించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది 2024 కాంపౌండ్ విభాగంలో రెండో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిపింది. ఖేల్ రత్న పురస్కారం కోసం కొన్నేళ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నానని, నిబంధనల ప్రకారం అత్యధిక పాయింట్లు కలిగి ఉన్నప్పటకీ తుది జాబితాలో తన పేరు ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. గత నాలుగేళ్ల కు సంబంధించి 2020 నుండి 2024లో చేసిన ప్రదర్శనలకు గాను తనకు 132 పాయింట్లు ఉన్నాయని వివరించింది. ఈ పాయింట్ల ప్రకారం ఖేల్ రత్న జాబితాలో కచ్చితంగా అగ్రస్థానంలో ఉంటానని భావిస్తున్నట్లు పేర్కొంది. ఆర్చరీలో మరెవరికీ ఖేల్ రత్న పురస్కారం లభించ లేదన, ఈ అవార్డు లభిస్తే భారత్ ఆర్చరీకి మంచి ప్రోత్సాహం దక్కినట్లవుతుందని జ్యోతి సురేఖ కేంద్ర మంత్రికి పంపిన లేఖలో తెలిపింది.



# ఖేల్ రత్న లిస్టులో మనూభాకర్..

**ఢిల్లీ:** మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు నామినీల జాబితాలో డబుల్ ఒలింపిక్ పతక విజేత, షూటర్ మను భాకర్‌పేరు లేకపోవడం వివాదాస్పదమైన నేపథ్యంలో కేంద్రం తన కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించడం ద్వారా ఆమె పేరును దేశ అత్యున్నత క్రీడా గౌరవానికి నామినేట్ చేయాలని నిర్ణయించింది. ఖేల్‌రత్న నామినేషన్ల పేర్లను కేంద్రం ఇప్పటివరకూ బయటపెట్టకపోయినా మీడియాలో జరుగుతున్న చర్చ మాత్రం క్రీడాశాఖకు తలనొప్పిగా మారింది. దేశ క్రీడారంగంలో అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఈ ఏడాది నామినీల నుంచి కేంద్రం పేర్లు ఆహ్వానించింది. అయితే ఇందులో ఈ ఏడాది పారిస్ ఒలింపిక్స్ లో రెండు మెడల్స్ తో సత్తా చాటుకున్న షూటర్ మనూ భాకర్‌ను ఖేల్‌రత్న అవార్డుకు పరిగణనలోకి తీసుకోకపోవడంతో తీవ్రవిమర్శలు వెల్లువెత్తాయి. తన కుమార్తె ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు దరఖాస్తు చేసుకుందని ఆమె తండ్రి ఓవైపు చెప్పుంటే, కేంద్రం మాత్రం తన వద్దకు నామినేషన్ రాలేదని చెప్పడం మొత్తం వివాదానికి కారణమైంది. ఖేల్ రత్న కోసం సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితా నుండి మనూను తొలగించడంతో మొదలైన వివాదం కేంద్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. కేంద్రం తీరుపై అన్ని వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ముఖ్యంగా ఒలింపిక్స్‌లో 2మెడల్స్ కొట్టాక కూడా తన కుమార్తెను ఇలా ట్రీట్ చేస్తారా అంటూ మనూభాకర్ తండ్రి వేసిన ప్రశ్న కేంద్రాన్ని ఇరుకునపెట్టింది. దీంతో సుమోటోగా మనూభాకర్ పేరును ఖేల్ రత్న అవార్డుల జాబితాలోకి తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. ఇక పారిస్ ఒలింపిక్స్ 2024లో మహిళల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి పతకాలు సాధించిన మనూభాకర్ చరిత్ర సృష్టించింది. ఒలింపిక్ క్రీడలలో అత్యుత్తమ భారతీయ అథ్లెట్లలో ఒకరిగా మనూ రికార్డుల్లోకి ఎక్కింది. హర్యానాలోని ఝజ్జర్ జిల్లాకు చెందిన 22 ఏళ్ల మనూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ఒకే ఒలింపిక్ ఈవెంట్ లో ఇలా రెండు మెడల్స్ సాధించిన ఏకైక క్రీడాకారిణిగా నిలిచింది.

# 2025లో.. టీమిండియా బిజీబిజీ

## ఆసిస్‌తో 3 నుండి తొలి మ్యాచ్

## ఇంగ్లండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలతో సిరీస్

**ఢిల్లీ:** నూతన సంవత్సరం 2025లో టీమిండియా బిజీ బిజీ కానుంది. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమితో 2024 సంవత్సరాన్ని ముగించిన భారత్ జట్టు, సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే ఐదో టెస్టుతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించనుంది. కొత్త ఏడాదిలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ షెడ్యూల్ ప్రకారం టీమిండియా కొత్త ఏడాదిలో టీ20 కోల్‌కతా, 25న రెండో టీ20 చెన్నై, 28న మూడో టీ20 రాజ్‌కోట్, 31న నాలుగో టీ20 పూణే, ఫిబ్రవరి 2న ఐదో టీ20 ముంబైలో ఇంగ్లడ్‌తో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 6న తొలి వన్డే నాగపూర్‌లో, 9న రెండో వన్డే కటక్‌లో, 12న మూడో వన్డే అహ్మదాబాద్‌లో నిర్వహిస్తాయి. ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ అనంతరం భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ (వన్డేలు) ఆడుతుంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 20న దుబాయ్‌లో ఇండియా-బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది.. గ్రూప్ దశలో ఫలితాల ఆధారంగా ఛాంపియన్స్ ట్రోఫీలో తదుపరి మ్యాచ్‌లైన సెమీస్, ఫైనల్ ఉంటాయి. కాగా




ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే కీలక మ్యాచ్‌లతో పాటుగా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్; దక్షిణాఫ్రికాలతో కూడా సిరీస్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్‌లకు సంబంధిన షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో వచ్చే ఏడాది జనవరి 3 నుండి ప్రారంభమవుతున్న కొత్త ఏడాది టెస్టు 7వ తేదీ వరకూ సాగనుంది.. అనంతరం భారత్ జనవరి 22వ తేదీ నుండి ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడుతుంది.. ఐదు టీ20లు, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ భారత్‌లో పర్యటించనుంది. జనవరి 22న తొలి మార్చి 14 నుండి మే 25 వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 జరుగుతుంది. తదుపరి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం భారత్ ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. ఈ సిరీస్ జూన్ 20న మొదలవుతుంది. ఈ షెడ్యూల్ జూన్ 20 నుండి 24 వరకూ తొలి టెస్టు లీడ్స్‌లో, జూలై 2 నుండి 6 వరకూ రెండో టెస్టు బర్మింగ్హామ్‌లో,10 నుండి 14 వరకూ మూడో టెస్టు లండన్‌లోని లార్డ్స్, 23 నుండి 27 వరకూ నాలుగో టెస్టు మాంచెస్టర్‌లో, 31 నుండి అగస్టు 4 వరకూ ఐదో టెస్టు లండన్, కెన్నింగ్‌స్టన్ ఓవల్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి.



# లోపాలే టీమిండియా వైఫల్యం

## గైడింగ్ లేమి, చెత్త ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్

**ఢిల్లీ:** సరైన గైడెన్స్‌లేకపోవడం, పేలవ బ్యాటింగ్‌తో పాటు చెత్తనిర్ణయాలు, రిషభ్‌పంత్ నిర్లక్ష్యం షాట్ టీమిండియా ఓటమిని శాసించింది. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా పేలవ ప్రదర్శనతో ఈ విషయం స్పష్టమైంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతోపాటు కేఎల్ రాహుల్ వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఆసీస్ 474 పరుగుల భారీ స్కోర్ చేసిన ఈ పిచ్‌పై భారత బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు. ఆసీస్ టాప్4 బ్యాటర్లు 50 ప్లస్ రన్స్ చేస్తే.. భారత టాప్4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ మినహా ఎవరూ రాణించలేదు. జైస్వాల్, కోహ్లీ ఆచితూచి ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ అనసవరం పరుగు కోసం ప్రయత్నించి జైస్వాల్ రనౌటవ్వడం టీమిండియా కొంపముంచింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. లోయరార్డర్‌లో నితీష్ కుమార్ అద్భుత శతకంతో పాటు, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీతో టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కి మ్యాచ్ రేసులోకి వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ యశస్వి జైస్వాల్ మినహా మరే బ్యాటర్ రాణించలేదు. టాప్4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్‌కు అండగా మరో బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో నిరక్ష్యపు షాట్ ఆడిన రిషభ్ పంత్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే తప్పిదం చేశాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి ఓపికగా బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్ మ్యాచ్‌ను డ్రా దిశగా నడిపించాడు. ఈ ఇద్దరి బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్ భారత్ గట్టెక్కినట్లేనని అంతా అనుకున్నారు. 104 బంతులు ఆడిన రిషభ్ పంత్ 103 బంతులు చాలా ఓపికగా బ్యాటింగ్ చేశాడు. ఊరించేలా బంతులేసి సహనం కోల్పోలేదు. అయితే ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో అనవసరపు షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. ఈ తప్పిదం టీమిండియా ఓటమిని శాసించింది. మరో 15-20 ఓవర్ల వరకు రిషభ్ పంత్ ఓపికగా బ్యాటింగ్ చేసుంటే ఓటమి తప్పించుకునేది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో భారత పేసర్ల అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి 150 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్ చేతుల్లోకి వచ్చిన మూడు క్యాచ్‌లను నేలపాలు చేశాడు. ఈ అవకాశాలతో చెలరేగిన మార్నస్ లబుషేన్, ప్యాట్ కమిన్స్ భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఆసీస్ తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. అప్పుడు భారత్ ముందు తక్కువ లక్ష్యం ఉండి గెలవడానికి ఆస్కారం ఉండేది.ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా విఫలమయ్యాడు. ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పుల్లో తడబడ్డాడు. ముఖ్యంగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌ను సాధించలేకపోయాడు. దాంతో నాథన్ లయన్ బోలాండ్ ఆఖరి వికెట్‌కు 61 పరుగులు జోడించారు.

# జింబాబ్వే, అఫ్ఘాన్ తొలి టెస్టు డ్రా

## 197 ఓవర్లలో 699 పరుగుల భారీ స్కోరు

**ఢిల్లీ:** జింబాబ్వే-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య తొలి టెస్టు డ్రా గా ముగిసింది. మ్యాచ్ చివరి రోజు ఓవర్ నైట్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 515 పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆఫ్ఘన్ 197 ఓవర్లలో 699 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇక టెస్టు క్రికెట్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. 2021లో అబుదాబిలో జింబాబ్వేతోనే జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ 4 వికెట్లుకు 545 పరుగులు చేసింది.



కాగా జింబాబ్వేతో తొలి టెస్టు ఆఖరి రోజు ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది 474 బంతుల్లో 246 పరుగులు, 21 ఫోర్లుతో డబుల్ సెంచరీ పూర్తి చేసుకోగా, అఫ్సర్ జజాయ్ 169 బంతుల్లో 113 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి శతకం సాధించాడు. అంతకు ముందు మూడో రోజు రహ్మత్ షా 424 బంతుల్లో 234 పరుగులు, 23 ఫోర్లు, 3 సిక్స్‌లతో డబుల్ సెంచరీ చేశాడు. ఓవరాల్‌గా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో రెండు డబుల్ సెంచరీలు, ఒక సెంచరీ నమోదు కావడం విశేషం. 113 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 34 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 142 పరుగులు చేసింది. మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో రెండు జట్ల కెప్టెన్లు డ్రా కు అంగీకరించారు. రిజల్ట్ రాకపోయినా పరుగుల వరద పారించడం గమనార్హం. కాగా మూడు టీ20, మూడు వన్డే, రెండు టెస్టులు ఆడేందుకు ఆఫ్ఘనిస్థాన్ జింబాబ్వే పర్యటనకు వెళ్లింది. టీ20 సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న ఆఫ్ఘన్, వన్డే సిరీస్‌లోనూ 2-1తో నెగ్గింది. ఇక తొలి టెస్టు డ్రా చేసుకుంది.

# వాణిజ్యం

# ఈ యేడాది పసిడి ఇన్వెస్టర్లకు అనుకూలమే!

**ముంబై, డిసెంబరు 31:** వాస్తవానికి 2024లో పసిడిపై పెట్టు బడులు పెట్టిన వ్యక్తులు నిజంగా గోల్డెన్ డేస్ చూశారు. ఈక్విటీ మార్కెట్లకు ఏమాత్రం తగ్గకుండా గోల్డ్ రాబడులను అందించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అస్థిర ఆర్థిక పరిస్థితులతో పాటు పెరిగిన భౌగోళిక రాజకీయ పరిస్థితులతో సేఫ్ హెవెన్ గోల్డ్ రేట్లు భారీగా పెరగటంతో పెట్టుబడిదారులు మంచి రాబడులను అందుకున్న సంగతి తెలి సిందే. 2010 తర్వాత పసిడి మంచి రాబడులను అందించిన ఏడాదిగా 2024 నిలిచింది. వాస్తవానికి రిటైల్ కొనుగోలుదారులు భారీగా ఆందోళనకు గురైనప్పటికీ పసిడి ధరల పెరుగుదల ఇన్వె స్టర్లను మాత్రం సంతోషంలో ముంచిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటన ప్రకారం రానున్న 2025లో గోల్డ్ రేట్లు మరింతగా పెరగనున్నాయని తెలుస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా పెద్ద బ్యాంకులు రానున్న ఏడాది గోల్డ్ రేటు ఔన్సుకు 3,000 డాలర్లకు పెరగవచ్చని అంచనా వేస్తున్నాయి. విలువైన మెటల్ పసిడి ధరలు 2024లో 27 పెరిగి ట్రాయ్ ఔన్స్ కి 2,617.20 డాలర్లకి చేరాయి. ఇది ఎస్అండ్‌పి 500 అందిం చిన 25శాతం కంటే మెరు గైన రాబడులను అందిం చింది. ఈ సంవత్స రంలో క్రూడ్ ఆయిల్ ధరలు కూడా పెరుగుతా యని అంచనాలున్నాయి. సెంట్రల్ బ్యాంక్ రేటు తగ్గింపులు, సురక్షి త మెటల్ లో పెరుగుతున్న పెట్టుబడు లు బంగారం, వెండి ధరలకు మద్దతునిచ్చాయి. అయితే యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపడుతూ అమెరికా అనుకూల విధానాలు ఇతర లోహా లపై ఒత్తిడి తెచ్చాయి. ఈ పరిస్థితులు రానున్న సంవత్సరంలో పసిడి ధరలను ప్రభావితం చేస్తాయని నిపుణులు



చెబుతున్నారు. అమెరికా బ్యాంకింగ్ దిగ్గజాలు 2025లో పసిడి ధర ఔన్సుకు గరిష్ఠంగా 3200 డాలర్లకు చేరవచ్చని అంచనా వేసిన నేపథ్యం లో చాలా మంది గోల్డ్ ఇన్వెస్టర్లు పరిస్థితులను నిశితంగా పరిశీలి స్తున్నారు. అందువల్ల పెట్టుబడిదారులు గోల్డ్ రేట్లు తగ్గిన ప్రతి డిప్‌లోనూ కొనుగోలుకు అవకాశంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. పసిడిపై పెట్టుబడి పెట్టాలనుకుంటున్న వారు గోల్డ్ రేట్లు తగ్గినప్పుడల్లా కొత్త పెట్టుబడులను కొనసా గించవచ్చని వారు సూచిస్తున్నారు.

# ఉద్యోగ నియామకాలకు బడా సంస్థల క్యూ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి అధిక మంది యువత ఏఐ, డేటా అనలిటిక్స్ వంటి కొత్త సాంకేతికతలపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఇక ఈ విభాగాల్లో నియామకాలపై కంపెనీలు సైతం దృష్టిసారించడంతో ఇండియా ఈ యేడాది కాలంలో వర్క్‌ఫోర్స్‌ను మరింత విస్తరించే అవకాశం కనిపిస్తుంది. ఈ కంపెనీల్లో చాలా వరకు నియామకాలు పుంజుకోనున్నాయి. కంపెనీలు కూడా ఇప్పటికే ఉన్న శ్రామిక శక్తి నైపుణ్యాల పెంపుపై దృష్టిసారిస్తున్నాయి. అన్ని రంగాల నియామక విశ్లేషణ ప్రకారం, 2024తో పోలిస్తే 2025లో ఉద్యోగ నియామకాల్లో కనీసం 10 పెరుగుదలను సూచిస్తుంది. సెమీకండక్టర్, స్టార్టప్‌లు, సైబర్ సెక్యూరిటీ, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు పెరుగుతాయని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదిత్య మిశ్రా తెలిపారు. డిఎస్ గ్రూప్ కొత్త ఉత్పత్తుల లాంచ్, విస్తరణ ప్రణాళికలకు మద్దతు ఇవ్వడానికి వచ్చే యేడాది తన ఉద్యోగుల సంఖ్యను పెంచుకోవాలని యోచిస్తోంది. అలాగే కోల్‌గేట్ పామోలివ్ కూడా తన శ్రామిక శక్తిని పెంచుకోనుంది. ఇక ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా, ఇ-కామర్స్ సంస్థ మీషో క్యాంపస్ రిక్రూట్ మెంట్‌మెంట్ ద్వారా నియామకాలు చేపట్టనుంది. గ్లోబల్ ఆర్గనైజేషన్



భారత్‌లో తమ వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు కోల్గేట్‌పామోలివ్ (ఇండియా) లిమిటెడ్ ఇవిపి హెచ్ఆర్ బాలాజీ శ్రీనివాసన్ అన్నారు. వేగవంతమైన వృద్ధిని సాధించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విభిన్నమైన యువ నిపుణులను ఆకర్షించడం ద్వారా మీషో వచ్చే ఏడాది ఇదే వేగాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ సింగ్ తెలిపారు. ఉపాధి అవకాశాలపై ఆయన మాట్లా డుతూ, క్యాంపస్ నియామక ప్రయత్నాలు గణనీ యంగా పెరిగాయన్నారు. గతేడాది కంటే దాదా పు మూడురెట్లు అధికంగా కొత్త నియామకాలు తీసు కోవడమనేది భవిష్యత్తు సన్నద్ధమైన టాలెంట్ పైప్‌లైన్‌ను నిర్మించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని అన్నారు.

# యూట్యూబర్ల ఆదాయంపైనా టాక్స్!


**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** యూట్యూబ్ ఇకపై కేవలం వీడియో షేరింగ్ ప్లాట్ ఫామ్ కాదు. బదులుగా అది గొప్ప ఆదాయ వనరుగా మారింది. ఈ ప్లాట్‌ఫామ్‌లో వ్యక్తులు వివిధ రకాల కంటెంట్‌ను పోస్ట్ చేస్తారు. వారు దాని ద్వారా చాలా డబ్బు సంపాదిస్తారు. చాలా మంది యూట్యూబర్‌లు చాలా డబ్బు సంపాదిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆ ఆదాయానికి పన్ను విధించదని కాదు. ఆదాయ వనరు పెరిగినప్పటికీ, అది ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం పన్ను విధిస్తారు. ఈ నియమం ఏమిటో చూద్దాం..యూట్యూబ్ ద్వారా వచ్చే ఆదాయాలు వాణిజ్య ఆదాయ కేటగిరీ కిందకు వస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా మొత్తం ఆదాయం కోటి రూపాయలకంటే తక్కువ ఉంటే, డిజిటల్ సృష్టికర్తలు ఆడిట్‌లేకుండా ఐటి రిటర్న్‌లను ఫైల్ చేయవచ్చు. ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే, రూల్ 6ఎ ప్రకారం ఆడిట్ అవసరం. యూట్యూబ్‌లో వీరి సంపాదన కోటి కంటే ఎక్కువ. వాటిని రూల్ 44ఎబి కింద ఆడిట్ చేయడం తప్పనిసరి. ఈ పనిని ఆడిటర్, చార్టర్డ్ అకౌంటెంట్‌చేయాల్సి ఉంటుంది. మొత్తం ఆదాయం నుండి అన్ని మొత్తాలను తీసివేసిన తర్వాత మిగిలి ఉన్న మొత్తాన్ని నికర పన్ను పరిధిలోకి



వచ్చే ఆదాయం అంటారు. ఒకరి పన్ను బాధ్యత రూ. 10,000 కంటే ఎక్కువ ఉంటే, అతను ముందుగా పన్ను చెల్లించాలి. ఈ అడ్వాన్స్ ట్యాక్స్ ఏడాదికి నాలుగు సార్లు వసూలు చేస్తారు. జూన్ 15 వరకు 15 శాతం, సెప్టెంబర్ 15 వరకు 45 శాతం, డిసెంబర్ 15 వరకు 75 శాతం, మార్చి 15 వరకు 100 శాతం. భారతదేశంలో యూట్యూబ్ నుండి వచ్చే ఆదాయం 18 శాతం చొప్పున జిఎస్‌టికి లోబడి ఉంటుంది. యూట్యూబర్స్ జిఎస్‌టి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

# గత యేడాది అధిక లాభాలు పంచిన ఐపిఒలు ఇవే..

**ముంబై, డిసెంబరు 31:** గత యేడాది దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపిఒల హవా కొనసాగిన విష యం విదితమే. 2024లో మెయిన్ బోర్డు నుంచి మొత్తం 91 ఐపిఒకు రాగా, సుమారు 1.59 లక్షల కోట్లు నిధుల్ని సమీకరించాయి. కాగా పబ్లిక్ ఇష్యూకి వచ్చిన కంపెనీల్లో హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, స్విగ్గీ, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ వంటి టాప్ కంపెనీలున్నాయి. కానీ చిన్న కంపెనీ ఐపిఒలే ఈ యేడాది అత్యధిక లాభాలను ఆర్జించడం విశేసం. కాగా 2024లో అత్యంత విజయవంతమైన ఐపిఒగా జ్యోతి సిఎన్‌సీ ఆటోమేషన్ నిలిచింది. సుమారు 72 కోట్ల నిధుల్ని సమీకరించాలనే లక్ష్యంతో జనవరిలో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ ఐపిఒకు సబ్‌స్క్రైబ్ చేసుకున్న ఇన్వెస్టర్లు దాదాపు 309 శాతం లాభపడ్డారు. ఈ




జాబితాలో 224 శాతంతో కెఆర్ఎన్ హీట్ ఎక్చేంజర్, 192 శాతంతో ప్రీమియర్ ఎనర్జీస్ తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఇక అత్యధిక నష్టాలను చవిచూసిన ఐపిఒగా పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ నిలిచింది. మార్చిలో మార్కెట్లోకి వచ్చినప్పటి నుంచి ఈ కంపెనీ షేర్లు 44శాతం క్షీణించాయి. ఆ తర్వాతి స్థానాల్లో కేపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, వెస్టన్ క్యారియర్స్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

**ముంబై, డిసెంబరు 31:** పొదుపు అనేది ప్రజల జీవితాల్లో నిత్యావసరంగా మారింది. పొదుపు లేకుంటే భవిష్యత్తులో ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం కష్టంగా మారడంతో పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దీని కారణంగా అనేక బ్యాంకులు పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తున్నాయి. ఆ విధంగా పోస్టాఫీసుల ద్వారా కూడా ప్రభుత్వం పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఈ పరిస్థితిలో 2024లో పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న

# పోస్టాఫీసులో బెస్ట్ సేవింగ్స్ స్కీమ్స్..


పొదుపు పథకాలకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో వివరంగా చూద్దాం. పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ ప్రణాళిక: పోస్టాఫీసులద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పోస్టాఫీసు నెలవారీ ఆదాయ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని ఇస్తుంది. ఇది బెస్ట్ అవాంతరాలు లేని పొదుపు పథకంగా పరిగణించబడుతుంది. పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కిసాన్ వికాస్ పత్ర పథకం సంవత్సరానికి 7.5 శాతం వరకు అందిస్తుంది. ఇది భారతీయులకు అత్యు త్తమ పథకంగా ఉంది. పోస్టాఫీసుల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడ పిల్లల కోసం ప్రత్యేక పథ కంగా ఉంది. పది సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఈ పథకం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 8.2 శాతం వడ్డీని అందిస్తుంది. భారత దేశంలోని చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తుంటే, ప్రభుత్వం కూడా పోస్టాఫీసుల ద్వారా ఈ పథ కాన్ని అమలు చేస్తోంది. ఒకటి నుండి



ఐదు సంవ త్సరాల కాల వ్యవధితో ఈ పథకం కోసం ప్రభు త్వం సంవత్సరానికి 6.90 శాతం నుండి 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.

# రెడ్‌టేప్ ఒక్క షేరు కొంటే 3 షేర్లు ఫ్రీ!

**ముంబై, డిసెంబరు 31:** స్మాల్ క్యాప్ స్టాక్ రెడ్‌టేప్ ఇటీవల కీలక ప్రకటన చేసింది. ఇన్వెస్టర్లకు బంపరాఫర్ ఇచ్చింది. బోనస్‌షేర్లతో పాటు డివిడెండ్ కూడా ప్రకటించింది. ఈక్విటీ షేర్ హోల్డర్లకు 3:1 రేషియోలో బోనస్ షేర్లను ఇచ్చింది. ఈ లెక్కన ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతి షేరుకు అదనంగా 3షేర్లు వస్తాయని చెప్పొచ్చు. అంటే ఇన్వెస్టర్ దగ్గర 100 షేర్లు ఉంటే అదనంగా 300 షేర్లు ఫ్రీగా వస్తాయన్న మాట. ఈ లెక్కన రూ.2 ముఖ విలువతో మొత్తం 41,46,05,700 ఈక్విటీషేర్లను బోనస్‌గా ఇవ్వనున్నట్లు ఈ మేరకు కంపెనీ, స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఈ మేరకు బోర్డు సభ్యులు ప్రతిపాదించినట్లు వెల్లడించింది. అయితే ఇంకా బోనస్ షేర్లకు సంబంధించి రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రికార్డ్ డేట్ అంటే ఆ తేదీ లోపు కంపెనీ షేర్లను కలిగి ఉన్నట్లయితే వారు బోనస్ షేర్లు పొందేందుకు అర్హత పొందుతారని చెప్పొచ్చు. బోనస్ షేర్లతో పాటు రెడ్‌టేప్ మరో ప్రకటన చేసింది. అర్హులైన ఇన్వెస్టర్లకు రూ. 2 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీనికిమాత్రం రికార్డు తేదీని ప్రకటించింది. ఇంటీరియమ్ డివిడెండ్ పొందేందుకు జనవరి 3ను రికార్డుతేదీగా స్పష్టంచేసింది. ఆలోపు షేర్లు ఉన్న వారికి ప్రతి ఈక్విటీషేరుపై రూ.2 అందుతుంది. ఈ కంపెనీ




విషయానికి వస్తే, ఇదిషూ, క్లాతింగ్ మాన్యు ఫ్యాక్చరర్. 1996లో దీనిని స్థాపించారు. హెడ్‌క్వార్టర్స్ ఇండియాలోనే ఉంది. ట్రెండ్ లైన్ డేటా ప్రకారం, ఈ కంపెనీ బోనస్‌షేర్లను ప్రకటించడం ఇదే తొలిసారి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps